

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

30-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 270, పేజీలు : 10+4 వెల : 6.50


కేరళలో పేలుళ్లు.. ఒకరి మృతి, హై అలర్ట్ 5లో

31న 'మేరా యువభారత్': మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



ఆదివారం రాత్రి విజయనగరం జిల్లా కంటకాపల్లి సమీపంలో జరిగిన రైలు ప్రమాదం దృశ్యం

# రైలును ఢీకొన్న రైలు

## ప్రమాదంలో 8 మంది మృతి!

### విజయనగరం జిల్లా కంటికాపల్లి వద్ద దుర్ఘటన

### 40 మందికిపైగా తీవ్ర గాయాలు

### మృతుల సంఖ్య పెరిగే అవకాశం

### విద్యుత్ వైర్లు తెగిపోవడంతో అంధకారం

### సహాయక చర్యలు చేపట్టిన అధికారులు

**విశాఖసిటీ, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కోరమండల్ రైలు ఘటన మరవకముందే మళ్లీ విజయనగరం జిల్లాలో మరో రైలు ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి అలమండకు కంటికాపల్లి మధ్యలో రెండు రైళ్లు ఢీ కొన్నాయి. (08504) విశాఖపట్నం- రాయగడ ప్యాసింజర్ సిగ్నల్ కోసం ఆగింది. అదే ట్రాక్‌లో వెనుక నుండి మారో పాసింజర్ రైలు (08532) పలాస నుండి విశాఖపట్నం వస్తూ రాయగడ పాసింజర్‌కు ఢీకొట్టింది. దీంతో చివరి మూడు రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ప్రయాణికులు భయాందోళనకు గురైయ్యారు ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా 40 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంకా ఎంతమందికి గాయాలు అయ్యాయి, ఎంత మంది మృతి చెందారో అనేది తెలియాల్సి ఉంది. చీకటి కారణంగా సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో ఆప్రాంతమంతా చీకటి అలుముకుంది. ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నామని వాల్తేరు డీఆర్ఎం తెలిపారు. ఘటనా స్థలానికి రైల్వే సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక ≫2



## చంద్రబాబు హయాం నిర్మాణాల్లో

# భారీగా అవినీతి

### చేసిన నేరాలకే జైలుపాలయ్యారు..

### వ్యవస్థలో పారదర్శకత తెచ్చేలా వైఎస్సార్సీ 53 నెలల పాలన: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఒక నిర్దిష్టమైన విధానంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అమరావతిలో చంద్రబాబు హయంలో జరిగిన, నిర్మాణాల్లో భారీ అవినీతి జరిగిందన్నారు. సిఎం జగన్ తరచు కార్యకర్తలను కార్యోన్ముఖులుగా చేసేదిశలో క్షేత్రస్థాయి నుంచి వారితో మార్గదర్శనం చేస్తున్నారు. వారికి పార్టీ స్టాండ్ ప్రజా సంక్షేమమేననే విషయాన్ని వివరిస్తున్నారు,వ్యవస్థలపై తమకు అత్యంత గౌరవం ఉందన్నారు. అటువంటి లక్షణం చంద్రబాబుకు ఉందనే విమర్శలున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు అక్రమాలకు పాల్పడినందునే జైలు పాలయ్యారన్నారు. ఆయనను ఓ గొప్ప నిజాయితీ పరుడని చిత్రీకరించేందుకు టిడిపి,జనసేన వారి అనుకూల పక్షాలు చేస్తున్న ప్రయత్నాలు ఆశ్చర్యం కలిగిస్తున్నట్లు సిఎం జగన్ వ్యాఖ్యానించారు. వ్యవస్థలను మేనేజ్‌చేస్తున్నారంటూ వ్యాఖ్యానించడం చిత్రంగా ఉందనానరు. ప్రజల సంక్షేమం తమ ప్రభుత్వం ఉందన్నారు. రాజకీయమే కీలకమని తమ ప్రభుత్వం భావించలేదన్నారు. రాజకీయాల కతీతంగా అందరికి సంక్షేమంఅందాలని ప్రభుత్వం ఆశించిందన్నారు. సుమారు 32లక్షలమందికి ఉచితంగా నివేశన స్థలాలు,వారికి రెండు దశలో ఇళ్ల నిర్మాణం చేసామన్నారు. ఈ సంవత్సరాంతానికి సుమారు ఆరు లక్షల మందికి ఇళ్ల నిర్మించి ఇస్తున్నామన్నారు ఇతర ఇళ్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయన్నారు.

ఏ నెల్లో ఏ సంక్షేమ కార్యక్రమం నిర్వహిస్తామో అవి ముందుగానే వెల్ఫేర్ క్యాలెండరు ద్వారా వెల్లడిస్తామన్నారు, రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో ఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు. విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు. ఈ పథకంకింద 18.77లక్షలమంది విద్యార్థులకు రూ.3,366 కోట్లు పంపిణీ చేసామన్నారు.

కడపలో డాక్టర్ వైఎస్సాఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు లక్ష్యంలో భాగంగా అయిదు కళాశాలలు ≫2

## ఓటర్ల ముసాయిదా జాబితాపై దృష్టి

### ఎన్నికల పూర్వరంగ కసరత్తులో వైఎస్సార్సీ

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల పూర్వరంగ కసరత్తులో అధికార కాంగ్రెస్ వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది.పొంతలేని ఫిర్యాదులతో,సాంకేతిక పొరపాట్లకు బాధ్యులను చేస్తూ ముసాయిదా జాబితాలో ఓట్లు తొలిగించాలన్న విపక్షాలకు దీటుగా వైఎస్సార్సీ ప్రతిఘటన ఇవ్వనున్నది. ఆ దిశలో వైకాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ కార్యకర్తల, నాయకుల చర్యలకు ప్రతి స్పందించి, ఓట్లు తొలిగింపును అడ్డుకునేందుకు సాంకేతికపరమై ఆధారాలతో చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం 4కోట్ల 2 లక్షల 21 వేల 450 మంది ఓటర్లు ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయన విడుదల చేశారు. ఇందుకు స్పందించి ముసాయిదా ఓటర్ల జాబితా అంశాలను ప్రస్తావించారు. అభ్యంతరాలు, మార్పులు,చేర్పుల కోసంఓటర్ల జాబితాపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తుందని,ఓటర్ల జాబితా అంశాలపై ప్రత్యేకంగా నియోజక వర్గానికి ఒక ఇంఛార్జిని నియామకం చేసేందుకు యోచిస్తోందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు. అయితే ఈ నెల 31న వైఎస్సార్సీ ప్రత్యేకంగా వర్క్‌షాపును నిర్వహిస్తోంది. 175 నియోజక వర్గాల నుండి పార్టీ ఇన్‌ఛార్జిలు హాజరుకానున్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో వర్క్‌షాపుజరుగనుంది. ≫2

## చంద్రబాబు బయటకు రాగానే

# వైఎస్సార్సీకి సమాధి కడతాం

### 50 రోజులు దాటినా, 50 పైసల అవినీతినైనా నిరూపించలేక పోయారు

### 'నిజం గెలవాలి- కళ్లు తెరిపిద్దాం'లో అచ్చెన్నాయుడు



ఆదివారం రాత్రి టిడిపి జాతీయ కార్యాలయంలో కళ్లకు గంతలు కట్టుకుని కళ్లుతెరిపిద్దాం- నిజం గెలవాలి' అంటూ నినాదాలుచేస్తున్న అచ్చెన్నాయుడు, పార్టీ శ్రేణులు

**అమరావతి, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నిజం గెలవాలి- కళ్లు తెరిపిద్దాం అంటూ టిడిపి నాయకులు ఆదివారం రాత్రి టిడిపి జాతీయ కార్యాలయంలో నినాదాలు చేశారు.. టిడిపి పిలుపు మేరకు జగనాసురుడి కళ్లు తెరిపిద్దాం- నిజం గెలవాలి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పార్టీశ్రేణులు ప్రదర్శన చేసి నినాదాలుచేశారు. టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అచ్చెనాయుడు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థపై టిడిపికి నమ్మకం ఉందని, కడిగిన ముత్యంలా చంద్రబాబుకు న్యాయం జరిగి త్వరలోనే జైలు నుంచి బయటకు వస్తారని అన్నారు. ఏరోజున అయితే చంద్రబాబు బయటకు వస్తారో ఆరోజే వైఎస్సార్సీకి, ఈ ప్రభుత్వానికి సమాధి కట్టటం ఖాయమని అన్నారు.

తమ నాయకుడు చంద్రబాబు నాయుడుపై ప్రభుత్వం అక్రమంగా తప్పుడు కేసు పెట్టి రాజమండ్రి జైలులో పెట్టిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దేశ చరిత్రను ఒకసారి గమనిస్తే, రాజకీయాల్లో ఎంతోమంది నాయకులు అవినీతి కేసుల్లో అరెస్టయ్యారని, ఏ నాయకుడు అయినా సరే అవినీతి కేసులో అరెస్టయితే ఆయన చేసిన అవినీతి అంతా బయపటడుతుందన్నారు. కానీ తొలిసారిగా చంద్రబాబుపై అక్రమంగా కేసుపెట్టి అరెస్టు చేస్తే, ఈ 51 రోజుల నుంచి ఆయన చేసినటువంటి అభివృద్ధి బయటపడిందన్నారు. ఆయన చేసిన సంక్షేమం బయటపడిందన్నారు. చంద్రబాబుపై ఉన్నటువంటిప్రేమ తెలుగు ≫2

## బిసి సంక్షేమానికి

# సర్కార్ చర్యలు

### సమగ్ర వివరాలను వెల్లడించిన సమాచార శాఖ

**విజయవాడ,అక్టోబరు29,ప్రభావార్తప్రతినిధి:** బిసి సంక్షేమానికి సిఎం జగన్ విప్లవాత్మక చర్యలు తీసుకున్నారు. పరిపాలనల సామాజిక సమతుల్యత కీలకంగా సిఎం బీసీలు.ఆ వృత్తి నిపుణుల సంక్షేమం చర్యలు తీసుకుంటూ.వారి కనీస ఆదాయ పరిమితి పెంచారు.వృత్తి నిపుణుతలున్నా బిసి వర్గాలు అయిదేళ్ల లక్ష్యంగా వార్షిక ఆదాయాన్ని అందిస్తున్నారు. మార్పు కన్పిస్తే అది మన జగనన్న ప్రభుత్వం అనే స్థిరాభిప్రాయం కల్పిస్తున్నారు."అన్న ఉండగా "మన సంక్షేమానికి డోకా లేదనే నమ్మకం కలిగించారు. ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ విడుదల చేసిన వివరాలను అనుసరించి 53 నెలల సిఎం జగన్ పాలనలో బిసి సంక్షేమానికి 1,62,357.86కోట్లు ఖర్చు చేసారు. సిఎం జగన్ ఆయా సందర్భాల్లో మన స్వేచ్ఛను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.. దేవాలయాల బోర్డుల్లో, నామినేటేడ్ పోస్టుల్లో,నామినేటేడ్ కాంట్రాక్టుల్లో అని కులాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారుకాబట్టి వారికి ఇంగ్లీషు మీడియం చదువులు అందకుండా, ప్రభుత్వోద్యోగాలు తగ్గి ఔట్‌సోర్సింగ్ మీద ఆధారపడిన కాలంలో ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు రిజర్వేషన్ వర్తింపచేయకుండా, అందులోను ఈ ఉద్యోగాలు పదవులన్నింటిలోను మహిళలకు సగం వాటా ఇవ్వకుండా, అభివృద్ధి ఫలాలను అందరికి అభివృద్ధి ఫలాలను అందరికి పంచే విధంగా అధికార వికేంద్రీకరణ చేయకుండా,సామ్యవాదం ఏలా సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ ప్రశ్నించారు. సామ్యవాదం, సమానత్వం, సమన్యాయం వంటివి కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేసి, రాజ్యాంగంలోని మొదటి పేజీకే అర్థం లేకుండా,మనం ఏ సమాజాన్ని నిర్మిస్తున్నట్లు అంటూ ముఖ్యమంత్రి ఉద్వేగంతో మాట్లాడారు. అందుకే మనం అభివృద్ధిని కార్యచరణలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాజ్యాంగంలోని మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటి,ఫ్రెటర్నిటీ అనే పదాలకు నిర్వచనంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.62శాతం ఉన్న రైతాంగానికి,50శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు అండగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్థిక విప్లవాలు రాకపోయినా మంచిమార్పులు ≫2

## చంద్రబాబు విడుదలకోసం

# హైదరాబాద్‌లో మహాప్రదర్శన

### నినాదాలతో మార్మోగిన గచ్చిబౌలి స్టేడియం



ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న ఐటి ఉద్యోగులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 29 ప్రభాతవార్త:** జై సిబిఎన్ అంటూ ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియం మారుమ్రోగింది. చంద్రబాబునాయుడుకు మద్దతుగా, హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ సిబిఎన్ గ్రాటిట్యూడ్ పేరిట గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు నాయుడు అభిమానులు, ఐటి ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐ యామ్ విత్ సిబిఎన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాక్‌బ్యాండ్ మ్యూజిక్ సంగీత విభావరి ఆలరించింది. అంతకు ముందు ఐయామ్ విత్ సిబిఎన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తు గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియం ట్రాక్ మీద మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. హైటెక్‌సిటీ సైబర్ టవర్స్ నిర్మాణంచేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఐటిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు.

కార్యక్రమానికి పార్లమెంటు సభ్యుడు రఘురామ కృష్ణంరాజు, మాజీ ఎంపి, నటుడు మురళీ మోహన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, మాజీ ఇంటలిజెన్స్ ఐజీ వెంకటేశ్వర రావు, సినీ నిర్మాత బండ్ల గణేష్, టిడిపి నాయకులు మహాసేన రాజేష్, నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర, కుమార్తె తేజస్విని, బాలకృష్ణ కుటుంబ సభ్యులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులు విజన్ 2020తో హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టినందుకు కృతజ్ఞత తెలు ≫2



## 900 మట్టికలశాలతో

# ఢిల్లీకి ప్రత్యేక రైలు

### 'అమృతవనం'కోసం ప్రతి ఇంటినుంచి మట్టి సేకరణ

### జెండాఊపి రైలును ప్రారంభించిన పురందేశ్వరి

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో అగ్రదేశాల సరసన భారత్‌ను ఉంచిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకి దక్కుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యాఖ్యానించారు. భారతీయ జనతపార్టీ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిర్మాణాత్మక పోరాటాన్ని కొనసాగిస్తోందన్నారు. ఢిల్లీలో నిర్మాణం చేపట్టబోయే అమృతవనంలో భాగస్వామ్యం అయ్యేలా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి మట్టిని సేకరించారు. ఇందుకు సంబంధించిన 900 మట్టి కలశాలను ఇవాళ ప్రత్యేక రైలులో విజయవాడ నుంచి ఢిల్లీకి పంపారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక రైలును పురందేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగ అమృతవనంలో ప్రజలు భాగస్వామ్యం అవుతుండటం సంతోషంగా ఉందన్నారు. బడుగు,బలహీన వర్గాల సంక్షేమంతో పాటు విద్యా, ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో నరేంద్ర మోడీ కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి బలీయంగానే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో పొత్తుల విషయంలో తమ జాతీయ నాయకత్వం నిర్ణయాన్ని అనుసరిస్తోందన్నారు.

చంద్రబాబునే కాదు, ఏ నాయకుడినైనా ఆధారాలు, నోటీసులు లేకుండా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఇదే అంశాన్ని తాము చంద్రబాబు విషయంలో ప్రశ్నించామన్నారు. తమ పార్టీ విధానాలపై వైకాంగ్రెస్‌పార్టీ నేతల విమర్శలు వారి విజ్ఞతకు సంబంధించినవన్నారు, ఆ పార్టీ తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. అంతకు ముందు రైల్వే స్టేషన్ వరకు అమృతవనం మట్టి కలశాలను శోభాయాత్రగా తీసుకుని వచ్చారు.



ఆత్మీయ కలయికలో మాట్లాడుతున్న నేతలు

## టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాయం

### రెండు పార్టీల 'ఆత్మీయ కలయిక'లో నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అందించేందుకే టిడిపి జనసేన కలయిక జరిగిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్‌లు అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టిడిపి జనసేన పార్టీల ఆత్మీయకలయిక కాకినాడలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నుండి శివ శంకర్, ముత్తా శశిధర్, బత్తుల బలరామకృష్ణ, టిడిపినుండి యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, నిమ్మకాయల చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ హాజరై మాట్లాడుతూ సంయమనం సమన్వయంతో కూడిన రెండు పార్టీలు జత కలిసి సైకో ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు భవిష్యత్‌ప్రణాళికపై దిశా ≫2

## తిరుమల నడకమార్గంలో మళ్లీ చిరుత, ఎలుగుబంటి!

### నిరంతరాయంగా భద్రతా సిబ్బంది గస్తీ



**తిరుమల, అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండకు భక్తులు ఎంతో విశ్వాసంతో,భక్తితో ఏడుకొండలవాడా గోవిందా.. గోవింద అనే నామంతో కాలినడకన వస్తున్న వారికి ఇప్పుడు ఒకే ఒక చిరుతపులి, ఎలుగుబంటి సంచారంతో ఆందోళన మొదలైంది. గత నెలరోజులుగా వీటి అలజడి లేని శేషాచలం అటవీప్రాంతంలో కాలినడక మార్గంలో మళ్లీ మూడురోజుల క్రిందట చిరుతపులి,ఎలుగుబంటి సంచారంతో టిటిడి, అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయి రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురం వద్ద నుండి ≫2



ఆదివారం రాత్రి కంటికాపల్లి సమీపంలో జరిగిన రైలు ప్రమాదం దృశ్యం

# రైలును ఢీకొన్న రైలు

≫ చర్యలు చేపట్టారు. అంబులెన్సులు ఏర్పాటు చేసి క్షతగాత్రులను విజయనగరం ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రమాద స్థలంలో విద్యుత్ లేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది. భారీగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీం, బలగాలు అక్కడకు బయలు దేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనాస్థలానికి విజయనగరంజిల్లా ఎస్పీ, వాల్తేరు డిఆర్ఎం , రైల్వే అధికార యంత్రాంగం చేరుకొని సహయక చర్యలు పపర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికుల సమాచారం కోసం 83003,83004,83005, 0891-2746330, 2744619 ఏర్పాటు చేశారు.

**రైలుప్రమాదంపై లోకేష్ దిగ్భ్రాంతి**

విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కంటకాపల్లి వద్ద జరిగిన విశాఖ-రాయగడ ప్యాసింజర్ రైలు ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. ఈ ప్రమాదంలో క్షతగాత్రులైన వారికి ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు.. సమీపంలో తెలుగుదేశం పార్టీ కేడర్ తక్షణమే ప్రమాద స్థలానికి వెళ్లి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.. రాయగడ ప్యాసింజర్ రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడిన, మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం పెద్దమనసుతో ఆదుకోవాల్సిందిగా కోరుతున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మహాప్రదర్శన

≫ పుతూ ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, వెంటనే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సైబరాబాద్ నిర్మాణంలో చంద్రబాబు నాయుడు పాత్రను వివరిస్తూ రాక్ బ్యాండ్‌లు ప్రదర్శించిన సంగీత విభావరీ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న నటుడు, మాజీ ఎంపి మురళీ మోహన్ మాట్లాడుతూ హైటెక్‌సిటీ నిర్మాణంతో ఎంతోమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడిదని అన్నారు. సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా చంద్రబాబుకు కృతజ్ఞత తెలపాల్సింది పోయి, ఆయనను ఎటువంటి ఆధారాలు లేకుండా జైలులో పెట్టడం హేయమన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడిని ఎటువంటి వసతులు లేకుండా జైలులో పెట్టడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తెలియజేస్తుందన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు ఎటువంటి మచ్చ లేకుండా బయటకు వస్తారని, చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐటి ఉద్యోగులు మరోసారి ఇటువంటి కార్యక్రమం నిర్వహించుకోవాలని అభిలాషించారు. ఐటి ఉద్యోగులు మాట్లాడుతూ నేడు తాము చేస్తున్న ఐటి ఉద్యోగాలు చంద్రబాబు నాయుడు కారణంగానే వచ్చాయని, హైదరాబాద్‌ను ఐటి నగరంగా తీర్చిదిద్దిన ఘనత చం ద్రబాబుదని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫార్మా రంగం అభివ ృద్ధికి ఎంతో కృషి చేశారని, సిబిఎన్ కృషికారణంగానే హైదరాబాద్ కోవిడ్‌వ్యాక్సిన్‌ను తయారు చేసే విధంగా అభివృద్ధి చెందిందన్నారు.

# భారీగా అవినీతి

≫ అందుబాటులోకి తెచా ్చమన్నారు. వచ్చే ఏడాది మరో మూడు వైద్యకళాశాలలు అందుబాటులోకి వస్తాయన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు. విజయనగరంలో జెఎన్టీయూ-గురజాడ. ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏర్పాటు చేసామన్నారు. కర్నూలులో కస్టర్ యూనివర్శిటీ, ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. వైద్యశాఖ ద్వారా 1.4కోట్ల హెల్త్‌కార్డులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేసామన్నారు, వారం రెండు రోజుల వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజీ క్లినిక్‌కు వస్తారన్నారు. పీహెచ్‌సీలో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటారన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. మహిళల పేరిట 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేస్తామన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలు,జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీ చేసామన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, మహిళలు భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించామన్నారు. ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు. చంద్రబాబు హయాంలో అమరావతి నిర్మాణాల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు. మొదటిసారిగా ఐటి సోదాలు షాపూర్ జీ పల్లోంజి ప్రతినిధి మనోజ్ అనే వ్యక్తి మీద జరిగాయి. నవంబరు 2019 జరిగాయి. అక్కడి నుంచి ఐటి శాఖకు సమాచారం దొరికిందన్నారు. ఆ తరువాతే చంద్రబాబు పీఏ శ్రీనివాస్‌పై ఐటీ దాడులు చేసిందన్నారు. పీఏ శ్రీనివాస్, చంద్రబాబు మనోజ్‌వాసుదేవ్‌తో డీల్‌పై చర్చించారన్నారు. బోగస్ కంపెనీలతో పిధులు మళ్లించారన్నారు. ఎల్‌అండ్‌టీ నుంచి డబ్బులు ఇప్పించేందుకు మనోజ్ ప్రయత్నించాడన్నారు. మనోజ్ దుబాయ్‌లో సిబిఎన్‌కు రూ.15.14కోట్లు చెల్లించినట్లు తెలుస్తుందన్నారు. ఓ పత్రికాధిపతి కొడుకు వియ్యంకుడు రఘు కుడా దీంట్లో భాగస్వామి అని సిఎం జగన్ తెలిపారు. తప్పు చేసిన వారు ప్రజల దృష్టి నుంచి తప్పించుకోలేరన్నారు..దళిత క్రైస్తవులను ఎస్సీలు.బోయ/వాల్మీకి కులాలను ఎస్టీలు గుర్తించే విషయంలో తీరా ్మనం చేసామన్నారు. దీనిపై నియమించిన కమీషన్ రాయలసీమ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5శాతం అమలు చేసామన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీని చూడకుండా పథకాలు అమలు చేసామన్నారు. అందరికి మంచి చేసామన్నారు. విలువలు, విశ్వసనీయతే పునాదులుగా పనిచేస్తున్నామన్నారు. కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు, సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

# వైఎస్సార్సీకి సమాధి కడతాం

≫ రాష్ట్రాలే కాకుండా దేశం, ప్రపంచంలో ఉన్నటువంటి ప్రతిఒక్క తెలుగు పౌరుల ప్రేమ, అభిమానాలు బయటపడ్డాయని అన్నారు. స్కిల్ కేసులో సంబంధంలేనటువంటి చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. 51రోజులలైనావైఎస్సార్సీ మంత్రులు బొత్స, పనికిమాలిన అమర్నాద్, పెది రెడ్డి కుక్కల కంటే దారుణంగా మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబు రూ370 కోట్లు అవినీతి చేశారు కాబట్టే జైలులో ఉన్నాయని అంటున్నారని అన్నారు. మీ ఎక్స్ చైర్మన్ అజయ్‌రెడ్డి ఈరాష్ట్రంలో స్కిల్ డెవలప్ కేంద్రాలున్నాయని స్వయానా ఆయన కూడ చెప్పారన్నారు. 370 కోట్ల అవినీతిచేశారని అంటున్నారు. 51 రోజులైనా యాభై పైసలైనా అవినీతి జరిగిందని ఎందుకు నిరూపించలేకపోయారని వారిని వైకాపా మంత్రులను ప్రశ్నిస్తున్నానని అన్నారు. వ్యవస్థలను మ్యానేజ్ చేసి సంబంధంలేని వ్యక్తిని జైలులో పెట్టాంచారని దుయ్యబట్టారు. దానికి అనేక ఉదాహరణలు ఈ రాష్ట్రంలో మన కళ్లముందు కన్పిస్తున్నాయన్నారు. లక్షకోట్ల అవినీతి చేసి 16మాసాలు జైలులో ఉండి, బెయిల్‌పై బయట ఉన్న సిఎం జగన్ అయిదేళ్లలో ఒక్కరోజు కూడ కోర్టు మెట్లు ఎక్కకుండా తప్పించుకుంటున్నారంటే ఇవాళ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారో లేదో అని ప్రజలకు ఒకసారి గమనించాలని కోరుతున్నానని అన్నారు.



ఆదివారం చత్తీస్‌ఘఢ్ ఎన్నికల ప్రచారంలో వరి కోస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# బిసి సంక్షేమానికి సర్కార్ చర్యలు

≫ వస్తాయని నమ్మా మన్నారు, ఆ దిశలోనే రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా వంటి పథకాలు అమలు చేయాలని కంకణం కట్టుకుని కార్యచరణలో పెట్టామన్నారు. ఇంటింటి అవసరాలు, ఆనందాలు నిండాలనే దిశలో పాలన సాగిస్తున్నామన్నారు. పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని సంక్షేమ పథకాలతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా తట్టుకుంటూ సంక్షేమ విషయంలో ముందుకు సాగుతున్నామన్నారు, కేవలం 26నెలల పాలనలోనే వివిధ పథకాలద్వారా దాదాపు రూ.90 వేల కోట్లు ప్రజలకు నేరుగా అందించామని సీఎం జగన్ వివరించారు. చదువే నిజమైన ఆస్తి, సంపద అని నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు, ప్రతి పౌరుడు దేశభక్తి పెంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం, చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది. ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న లక్ష్యంతో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు మరింతగా అభివృద్ధి చెందాలన్నారు. నామినేడ్ పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు కేటాయించామన్నారు. సమానత్వం అనే పదాన్ని పుస్తకాలకే పరిమితం చేయకూడ దన్నారు, రైతు భరోసాద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు. వైద్య రంగంలోకి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు, వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.అయిదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. నిత్యావసర వస్తువులు సెప్టెంబరు నుంచి పోర్టిఫైడ్ బియ్యం రాష్ట్రమంతటా డోర్‌డెలవరీ చేస్తామన్నారు. రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో రాజీపడం జరుగదన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పల్నాడు కరువు నివారణ పథకం, రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ సంవత్సరం ఆరు ప్రాధాన ప్రాజెక్టులు వంశధార ఫేజ్-2, వంశధార, నాగావళి అనుసంధానం చేస్తామన్నారు. వెలుగొండ ఫేజ్-1, అవుకు టన్నెల్-2, సంగంబ్యారేజీ, నెల్లూరు బ్యారేజ్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు. పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష మీడియం అమలు మంచిఫలితాలు ఇస్తోందన్నారు. అనుహ్యంగా గ్రామీణప్రాంత స్వరూపం మారుతుందన్నారు. ప్రజల అవసరత లకు అనుగుణంగా అన్ని సేవలు, సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రాంతాల వారిగా జరుగుతున్న సామాజిక .సాధికారత బస్సు యాత్రలకు మంచి స్పందప లభిస్తోందని తెలిపారు.

# ముసాయిదా జాబితాపై దృష్టి

≫ పార్టీ సెంట్రల్ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేయనున్నారు. నియోజకవర్గానికి ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించనున్నారు. ఇక, ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై ఫోకస్‌గా ఈ వ్యవస్థ పని చేయనుంది. డిసెంబర్ 9వ తేదీ వరకు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం కనిపిస్తుంది. ఇక ఏపీలో ప్రస్తుతం 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నట్లు సిఇఒ ముఖేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయన విడుదల చేశారు. దీని ప్రకారం పురుషులు 1,97,66,013 మంది ఉండగా మహిళలు 2,03,83,471 మంది ఉన్నారు. ఇక థర్డ్ జెండర్ 3,808 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు.

# టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాయం

≫ నిర్దేశం కావాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా అధికార పార్టీ జనసేన టిడిపిలను విభజించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా వాటిని సంయమనంతో ఎదుర్కోవాలని సూచించారు. 2024లో అధికారమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి ప్రతీ ఒక్కరూ పనిచేయాలని ఇందుకు రెండు పార్టీలు కలిసి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని వర్గాలను అణిచివేస్తూ జగన్ సైకో పాలన సాగిస్తున్నారని టిడిపి యువనేత యువగళం పాదయాత్రలో జన ప్రభంజనం సృష్టిస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ ముందుకు వెళ్తుంటే మరోవైపు జనసేన పార్టీ అధినేత వారాహి యాత్రతో అధికార పార్టీని ఎండగడుతూ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటూ ప్రభంజనంతో అధికార పార్టీపై వ్యతిరేకత వస్తుంటే చేసేదిలేక వ్యవస్థలను మార్పు చేసి చంద్రబాబును నిర్భంధం చేసి జైలులో పెట్టారని జనసేన టిడిపిలు వైఎస్సార్ పార్టీకి శాశ్వత సమాధి కట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన తీర్మానాలు ప్రకారం జిల్లాలో మరో మూడు తీర్మానాలు టిడిపి జనసేన కలిసి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలి, ఇసుక, మద్యం, దోపిడిలపై విస్తృత ప్రచారం చేయాలి, టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుని వెళా ్లలి అనే తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి పార్టీల నియోజకవర్గ ఇంచార్జిలు, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# మళ్లీ చిరుత, ఎలుగుబంటి!

≫ ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లకు ఇరువైపులా భద్రత సిబ్బంది అనుక్షణం భద్రతలో లీనమై ఉన్నారు. అంతేగాక దాదాపు 260వరకు సిసి కెమెరాలతో నిరంతరాయంగా ట్రాఫ్ చేస్తూ గమనిస్తున్నారు. మూడునాలుగురోజులుగా ఒకే చిరుత, ఎలుగుబంటి నడకమార్గంలో సంచరిస్తుండటాన్ని సిసి కెమెరాల్లో రికార్డయ్యింది. గతంలో భక్తులపై దాడిచేసిన నడకమార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలోనే ఈ రెండు సంచరిస్తున్నట్లు గుర్తించారు. గతంలో కర్నూలుకు చెందిన చిన్నారిపై దాడిచేసి హతమార్చడం, కర్నూలుకు చెందిన మరో నాలుగేళ్ల కౌశిక్‌పై దాడిచేసి గాయపరిచింది. ఈ ఘటనలను గుర్తుచేసుకుని గత రెండునెలలుగా టిటిడి భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నడకమార్గాల్లో భక్తులకు రక్షణగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేగాక భక్తులకు రక్షణగా చేతికర్రలు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ కర్రలు రక్షణగా ఉంటాయని భావిస్తున్నారు. కాగా గత నెలన్నరరోజులుగా తిరుమల నడకమార్గాల్లో చిరుత పులులు, ఎలుగుబంట్లు సంచారం లేకపోవడం, శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన సమయంలో కనిపించకపోవడంతో అటు టిటిడి ఇటు భక్తులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ కాలినడక మార్గంలో వేకువజామున, రాత్రి సమయాల్లో ఈ రెండు జంతువులు కదలికలున్నట్లు గుర్తించారు. తిరుమలకొండకు చేరుకునే నడకమార్గాలు శేషాచలం అటవీప్రాంతంలో కొండలకు ఆనుకుని వుండటంతో ఏనుగులు, చిరుత పులుల సంచారంతో భక్తులు హడలిపోతున్నారు. తరచూ భక్తులపై దాడిచేస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికే ఆరు చిరుతలను బంధించారు. వాటిలో రెండింటిని మళ్లీ అడవిలో వదలిపెట్టారు. ఇప్పుడు ఏకంగా మళ్లీ చిరుత సంచారం ఉండటంతో కాలి నడక మార్గంలో వీటి నుండి భక్తులను రక్షించడానికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తిరుపతినుంచి తిరుమలకు చేరుకునే అలిపిరి కాలినడక మార్గం సుమారు 8కిలోమీటర్లు ఉంది. ఈమార్గంలో గాలిగోపురంనుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఐదుకిలోమీటర్లు వరకు భక్తులకు కొంత క్లిష్టమైన ప్రాంతం. నడకమార్గాలకు సమీపంలో ఉన్న అడవిలో క్రూరమృగాల, వన్యప్రాణులు సంచారాన్ని గుర్తించేందుకు 300 ట్రాఫ్ కెమెరాలు పనిచేస్తున్నాయి. అడవిలో అలజడి రేగినా, వన్యప్రాణులు సంచరించినా క్షణాల్లో గుర్తించి అక్కడ భద్రత సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికీ గాలిగోపురంనుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు భక్తులను వందమంది వరకు గుంపులుగా అనుమతిస్తుండటం, నడకమార్గంలో అటవీప్రాంతంవైపు ఫోకస్‌లైట్లు ఏర్పాటు చేసి వన్యప్రాణులు ఇటు రాకుండా చూడటం వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ నడకమార్గంలో పుట్‌ఓవర్ బ్రిడ్జిలు, రక్షణకంచెలు నిర్మాణం శరణ్యమని చర్చ మొదలైంది.

## వారం - వర్జ్యం

తేది : 30-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ రా.10.23, భరణి ఉ.7.43,
వ.సా.4.21-5.34,
దు.మ.12.14-1.00, 2) మ.2.32-3.18
శుభసమయం ఉ.6.00-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. కాంట్రాక్టులు దక్కించుకొంటారు.

**వృషభం :** సోదరుల నుండి శుభఆహ్వానాలు అందుతాయి. వాహనయోగం. ఆహ్వానాలు.

**మిథునం :** ప్రయాణాలు రద్దు చేసుకొంటారు. శ్రమ ఫలిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వాహన కొనుగోలు. వాహన యోగం.

**సింహం :** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. నూతన వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**కన్య :** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

**తుల :** వ్యాపారాలు అభివృద్ధి బాటలో సాగుతాయి. భూముల అమ్మకాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆదాయం మరింతగా పెరుగుతుంది.

**ధనుస్సు :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వస్తు లాభం.

**మకరం :** వృత్తి ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

**కుంభం :** నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వాటిని ఉపయోగించుకుంటారు.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:29/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 459786
2nd Prize Rs.7000/- 93145
3rd Prize Rs.3500/-
20080 23712 39175 42129 59209
67072 73396 79830 83954 92004
4th Prize Rs.200/-
0845 2877 3079 4487 5404 5566 7596
7802 7968 8281
5th Prize Rs.100/-
1303 1380 4477 4568 5696 5826 7757
8069 9361 9658
6th Prize Rs.50/-
0012 1350 2753 4275 5497 7138 8604
0027 1414 2765 4321 5560 7488 8968
0154 1415 2832 4333 5707 7608 9319
0220 1533 2933 4380 6001 7639 9377
0241 1624 2945 4449 6088 7707 9409
0244 1667 2972 4559 6237 7866 9444
0345 1694 3233 4596 6413 7897 9459
0409 1741 3275 4690 6424 8053 9603
0563 1799 3320 4704 6450 8081 9933
0737 1945 3547 4708 6556 8158 9967
0757 2299 3889 4815 6838 8235
0759 2413 4108 5056 6920 8350
0786 2483 4142 5082 6944 8504
0799 2544 4195 5209 7021 8554
1168 2714 4239 5215 7032 8591

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 937421
2nd Prize Rs.7000/- 58882
3rd Prize Rs.3500/-
04273 12084 14644 27665 33252
46705 79601 93369 95628 96420
4th Prize Rs.200/-
2473 3080 4097 4821 6224 7647 8428
8559 9220 9515
5th Prize Rs.100/-
0895 2261 2450 3282 3520 3524 4289
8216 8727 9217
6th Prize Rs.50/-
0009 1644 3823 5203 6704 7836 9492
0066 1649 3937 5317 6713 7913 9542
0137 1987 3971 5604 6846 8005 9764
0682 2040 3973 5701 6895 8199 9794
0707 2101 4031 5710 6939 8238 9817
0801 2521 4058 6003 7123 8448 9838
0834 2993 4073 6062 7377 8534 9890
0923 3126 4109 6083 7438 8651 9898
1067 3475 4165 6135 7464 8672 9936
1157 3481 4166 6243 7510 8822 9995
1235 3544 4592 6255 7514 8897
1297 3607 4960 6288 7577 8922
1352 3608 4963 6440 7744 9168
1448 3641 4974 6596 7758 9184
1546 3784 5183 6663 7827 9399

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:29/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 676590
2nd Prize Rs.7000/- 79415
3rd Prize Rs.3500/-
04718 12738 29097 32125 33515
44780 54352 58206 75220 76655
4th Prize Rs.200/-
0587 1568 1786 2458 2850 4436 5233
6597 9430 9495
5th Prize Rs.100/-
1098 1833 4242 6571 6761 7164 7476
7960 8024 9409
6th Prize Rs.50/-
0024 2024 2860 4309 6444 7729 9002
0048 2081 2911 4345 6475 7745 9194
0435 2144 2919 4382 6497 7770 9313
0625 2162 2969 4417 6570 7813 9339
0649 2217 3201 4516 6706 8089 9388
0668 2314 3211 4835 6816 8317 9449
0879 2343 3223 5061 6899 8353 9589
0959 2345 3453 5435 6975 8422 9803
1207 2479 3732 5647 6999 8513 9870
1244 2542 3776 5654 7093 8641 9872
1510 2620 3802 5923 7103 8773
1706 2732 3812 6215 7276 8811
1760 2801 3869 6239 7487 8820
1966 2826 4095 6398 7595 8898
1972 2857 4112 6426 7639 9000

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 863775
2nd Prize Rs.7000/- 25228
3rd Prize Rs.3500/-
00945 11907 13877 26199 54928
58482 58572 61954 88384 92082
4th Prize Rs.200/-
1247 1921 4139 4226 4507 5045 5135
5430 5593 7420
5th Prize Rs.100/-
0499 0685 1155 2062 2679 3804 4738
4993 5887 8082
6th Prize Rs.50/-
0024 1805 2981 4632 6027 7531 9155
0178 1908 3208 4666 6063 7548 9156
0234 1920 3304 4674 6341 7601 9214
0295 1962 3425 4783 6379 7688 9336
0316 2099 3541 5017 6411 7727 9386
0363 2108 3592 5126 6586 7729 9542
0534 2187 3904 5290 6753 7871 9728
0711 2227 3943 5418 6809 8295 9801
0737 2266 4154 5443 6859 8312 9879
0799 2412 4269 5446 6915 8413 9958
0856 2523 4397 5482 6982 8584
1052 2671 4413 5737 7029 8670
1329 2793 4444 5929 7150 8837
1371 2881 4454 5950 7319 9069
1401 2968 4506 6002 7409 9070

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:29/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 111921
2nd Prize Rs.7000/- 19943
3rd Prize Rs.3500/-
10165 17194 21753 24139 47854
51096 62630 65308 70980 83756
4th Prize Rs.200/-
1216 1294 1347 2503 2575 2952 5110
6165 6226 8347
5th Prize Rs.100/-
0301 0325 0400 1167 3922 5251 5784
6389 6714 8526
6th Prize Rs.50/-
0187 1593 2949 4693 5796 6908 8649
0230 1641 3071 4750 5841 6934 8778
0422 1731 3093 4852 5876 7035 8798
0483 1951 3187 4985 5953 7073 8883
0752 2001 3327 5003 5956 7101 9106
0814 2069 3466 5115 6101 7156 9137
0903 2107 3484 5161 6120 7318 9553
1061 2211 3508 5259 6200 7836 9610
1155 2286 3699 5269 6276 7995 9666
1157 2331 3707 5351 6420 8162 9801
1274 2351 3863 5387 6693 8214
1440 2567 3944 5467 6735 8500
1508 2700 4350 5641 6744 8515
1548 2852 4450 5716 6827 8594
1570 2931 4587 5782 6832 8635

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 351253
2nd Prize Rs.7000/- 33578
3rd Prize Rs.3500/-
00293 07916 15300 26681 26799
68046 69051 85865 90455 92924
4th Prize Rs.200/-
0441 0667 1433 1960 2096 2583 4046
4530 5497 8636
5th Prize Rs.100/-
0382 1697 2618 5037 5271 6174 6887
8203 9159 9842
6th Prize Rs.50/-
0017 1943 2878 4352 5521 6697 8455
0036 2037 2884 4411 5653 6733 8559
0229 2118 2888 4700 5694 6747 8596
0331 2182 2891 4748 5734 6832 8691
0333 2202 2957 4756 5882 7073 8918
0514 2282 3097 4873 5968 7099 9135
0798 2352 3302 4891 5983 7176 9352
1022 2425 3594 5028 6002 7274 9648
1042 2502 3675 5047 6052 7289 9756
1240 2511 3920 5060 6151 7369 9872
1369 2534 4047 5126 6173 7697
1445 2701 4170 5144 6277 8148
1556 2731 4188 5216 6512 8260
1600 2745 4251 5274 6555 8333
1662 2763 4257 5444 6660 8359

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:29/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 166854
2nd Prize Rs.7000/- 00881
3rd Prize Rs.3500/-
00039 08212 10994 12648 21615
23042 23735 26813 30997 63552
4th Prize Rs.200/-
1302 2140 2810 4790 6025 6590 6846
6954 7447 9668
5th Prize Rs.100/-
3708 4416 4945 5381 6777 6970 8740
9109 9409 9762
6th Prize Rs.50/-
0169 2048 3655 4961 6098 8021 9430
0477 2145 3674 4972 6216 8031 9491
0567 2280 3785 5105 6301 8381 9543
0911 2328 3847 5188 6791 8446 9565
0941 2388 4036 5362 6798 8747 9609
1068 2594 4049 5373 6841 8849 9621
1329 2734 4066 5498 7156 8939 9709
1401 2786 4228 5518 7211 9004 9778
1480 2981 4265 5755 7376 9061 9847
1507 3109 4295 5903 7629 9175 9913
1649 3202 4532 5907 7632 9186
1681 3231 4598 6019 7660 9210
1693 3470 4622 6023 7774 9222
1953 3541 4769 6024 7851 9319
2027 3555 4941 6027 7945 9407

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 173398
2nd Prize Rs.7000/- 42428
3rd Prize Rs.3500/-
01688 11293 29166 31764 31867
37638 55747 59153 75261 89245
4th Prize Rs.200/-
0184 0195 0835 2110 4999 5251 7072
9168 9367 9580
5th Prize Rs.100/-
0826 1239 1302 3260 3679 4855 5900
7195 7985 9725
6th Prize Rs.50/-
0191 2576 3495 5089 6249 7956 8985
0608 2712 3533 5138 6358 8033 9022
0870 2824 3981 5163 6441 8057 9085
0973 2832 4201 5176 6545 8181 9131
1096 2938 4279 5226 6564 8350 9149
1360 3008 4365 5441 6966 8379 9172
1403 3046 4381 5667 7231 8430 9296
1430 3061 4406 5736 7336 8443 9636
1789 3071 4422 5767 7603 8483 9712
1801 3097 4446 5824 7652 8564 9722
1846 3108 4515 5919 7739 8566
1884 3150 4559 6025 7751 8607
2197 3273 4734 6094 7819 8616
2337 3330 4810 6189 7822 8796
2439 3369 4879 6235 7850 8936

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:29/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 154800
2nd Prize Rs.7000/- 69901
3rd Prize Rs.3500/-
13784 20449 21703 23052 41544
46468 66812 68461 81542 86054
4th Prize Rs.200/-
1689 3117 3734 3769 5536 6358 6488
6685 6856 9076
5th Prize Rs.100/-
0979 2573 3242 4881 5360 5388 8193
9201 9522 9603
6th Prize Rs.50/-
0011 1174 2777 4291 6040 7496 9151
0079 1191 2785 4495 6136 7539 9157
0089 1193 2846 4537 6153 7587 9333
0098 1354 2870 4633 6285 7596 9551
0219 1579 2887 4761 6394 7628 9557
0264 1580 2997 4956 6436 7694 9586
0301 1606 3252 5028 6439 7814 9746
0316 1688 3341 5108 6622 7966 9783
0327 1733 3353 5236 6677 7973 9914
0388 1775 3506 5332 6729 8290 9975
0439 1818 3601 5376 6766 8306
0505 2121 3653 5688 6790 8436
0612 2215 3717 5862 7044 8639
0681 2347 4198 5880 7390 8810
0998 2672 4289 5933 7454 8827

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 376773
2nd Prize Rs.7000/- 84800
3rd Prize Rs.3500/-
09989 21279 25575 28735 35959
38562 53209 65518 83156 94189
4th Prize Rs.200/-
1685 1906 3639 3854 6031 6778 7939
8009 8417 8533
5th Prize Rs.100/-
2993 2996 3266 3795 5599 5967 7841
7849 8490 8697
6th Prize Rs.50/-
0130 2294 3069 4118 5882 7562 8977
0612 2311 3127 4291 5897 7742 9021
0694 2373 3225 4409 5924 7872 9138
0755 2379 3235 4489 6113 7901 9145
0803 2464 3491 4578 6205 8014 9430
1192 2611 3536 4583 6360 8114 9463
1284 2612 3548 4920 6373 8124 9597
1511 2621 3589 4949 6647 8156 9729
1516 2735 3748 5098 6674 8204 9740
1567 2767 3834 5157 6797 8287 9830
1805 2801 3849 5193 6804 8328
1832 2869 3879 5422 6904 8432
1856 2909 3912 5476 7000 8465
1970 2918 3996 5661 7460 8711
2159 3060 4047 5687 7537 8784

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:29/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 728805
2nd Prize Rs.7000/- 52381
3rd Prize Rs.3500/-
17508 28152 28322 39543 41366
52963 63934 74596 85338 96950
4th Prize Rs.200/-
1587 1913 3481 3600 3689 4133 5498
7767 8739 8835
5th Prize Rs.100/-
1153 1192 2179 2240 5314 5845 7747
8590 9081 9869
6th Prize Rs.50/-
0120 1226 2879 4442 6522 8182 9022
0152 1259 2987 4713 6683 8202 9186
0420 1348 3261 4954 6689 8382 9197
0580 1539 3303 5102 6858 8436 9466
0649 1834 3382 5122 6990 8445 9570
0861 1861 3395 5130 7097 8596 9699
0884 1920 3450 5280 7104 8674 9727
0994 1959 3474 5441 7349 8701 9838
1029 1969 3819 5702 7439 8708 9923
1044 2136 3930 5984 7561 8758 9990
1052 2268 3977 6065 7619 8780
1075 2375 4072 6067 7743 8817
1130 2567 4155 6097 7796 8837
1151 2623 4250 6176 8058 8900
1223 2725 4259 6296 8125 9004

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 638506
2nd Prize Rs.7000/- 51135
3rd Prize Rs.3500/-
16401 27847 38711 49376 51691
62504 73228 73816 84151 95434
4th Prize Rs.200/-
0850 3724 4950 6240 6717 6759 7361
7844 7855 8888
5th Prize Rs.100/-
0202 1858 1906 2198 7536 7539 7624
9150 9636 9860
6th Prize Rs.50/-
0030 1785 3249 4757 6499 8045 9034
0040 1875 3284 4813 6505 8091 9095
0179 1887 3569 5217 6732 8160 9157
0227 1957 3697 5320 6771 8266 9209
0370 1962 3820 5378 6786 8277 9237
0470 2117 3869 5457 7026 8352 9472
0673 2219 3931 5534 7349 8364 9844
0764 2320 4159 5627 7376 8381 9877
0863 2421 4206 5637 7436 8383 9882
0881 2441 4241 5703 7511 8458 9953
0901 2654 4475 5785 7574 8497
0924 2730 4554 5931 7616 8611
0978 2773 4556 5946 7628 8728
1132 2920 4597 5970 7676 8777
1347 3011 4643 6248 7944 8829

# భీమిలిలో రూ. 900 కోట్లతో 'సంక్షేమం'

## సామాజిక సాధికార బస్సుయాత్రలో మాజీ మంత్రి ముత్తంశెట్టి



**విశాఖపట్నం, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న సామాజిక బస్సు యాత్ర ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయవంతంగా సాగుతోంది. ఈనెల 26 నుంచి ప్రారంభం కాగా, శనివారం భీమిలి నియోజకవర్గంలో జరిగినయాత్రకు వేలాది మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ యాత్రకు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. బస్సుయా త్ర జరుగుతున్న సేపు అభిమానులు, సిఎం జగన్‌కు జేజేలు పలికారు. మాజీమంత్రి. మాజీ శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బస్సు యాత్రను ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, అవంతి శ్రీనివాసరావు జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ బస్సు యాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని,భారీ ర్యాలీ నిర్వహించారు.తగరపు వలస బైపాస్ రోడ్డు వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ప్రజా ప్రతినిధులు సుమాంజలి ఘట్టించారు. మధురవాడ జోన్‌లో చంద్రం పాలెం ప్రభుత్వఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆ పాఠశాలలో మౌళిక సదుపా యాలు, విద్యా బోధనపై విద్యార్థుల నుంచి పలు విష యాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమం అనంతరం భీమిలి ఎమ్మెల్యే, మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇదీ సామాజిక సాధికారక బస్సుయాత్ర కాదు, సామాజిక సమానత్వంతో కూడిన న్యాయ విప్లవం అని, ఈ సామాజిక విప్లవంలో బడుగు వర్గాల వారిని అభివృద్ధి పథకంలో నడిపించే ఉద్దేశంతోనే పాలన జరుగుతోందని వివరించారు. ఈ నాలుగున్న రేళ్లలో సిఎం జగన్, బడుగు, పేదవర్గాలకు చేసినట్టు లబ్ధి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు. గత ప్రభుత్వాలు ఏవైతే ఉన్నాయో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేవలం ఓటు బ్యాంకు గానూ, పార్టీకి సేవలు చేసే కూలీలుగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఏనాడూ సముచిత స్థానం కల్పించలేదని, అన్ని వర్గాల వారితో పాటు బడుగు బలహీన వర్గాల వారికి నిజమైన సమానత్వ న్యాయం జగనన్న పాలనలో జరిగిందని వివరించారు. భీమిలిలో 900 కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కింద ఖర్చు చేశామన్నారు.

అంతేకాకుండా మంత్రివర్గం లోనూ, నామినేటెడ్ పదవుల్లో బడుగు వర్గాల వారికీ సముచిత స్థానంకల్పించి పెద్దపీట వేసిన గొప్ప మనసున్న నాయకుడు జగన్‌ని అన్నారు. ప్రజలంతా జగన్‌వైపే ఉన్నారని, ఆయన పాల నకు జైకొడుతున్నారని, రాబోయేది మళ్లీ వైఎ స్సార్సీ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో, మూడుజిల్లాల పార్టీ కోఆర్డినేటర్ వైవి. సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మంత్రి సీదిరి అప్పల రాజు, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, మంత్రి ఎం.నాగార్జున, తదితర్లు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## నవంబరు 12న దీపావళి ఆస్థానం

**తిరుమల,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై దేవదేవుడు వేంకటేశ్వర స్వామి ఆలయంలో నవంబరు 12వతేదీ ఆదివారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నవంబరు 12వతేదీ ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయం లోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సే నులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు

### 17న నాగుల చవితి

సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు (మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

**17న నాగులచవితి,పెద్దశేషవాహనం:** దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా 17వ తేదీ శుక్రవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవాహన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.

## 'పేలింక్ ఎస్ఎంఎస్' చెల్లింపులతో సామాన్యభక్తులకు సులభతర సేవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**దేశవిదేశాల్లోని సామాన్యభక్తులు కూడా తమ ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరుడ్ని మరింత దగ్గరగా దర్శించుకునే భాగ్యం కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానమ్ తీసుకువచ్చిన ఆఫ్‌లైన్ లక్కీడిప్ విధానంలో సేవాటిక్కెట్ పొందిన భక్తులు ఆన్‌లైన్‌లో "పేలింక్"ఎస్ఎంఎస్ ద్వారా నగదు చెల్లిస్తుండటంతో వెసలుబాటు లభించింది. ఆఫ్‌లైన్‌లోతిరుమలలో లక్కీడిప్‌లో ప్రతిరోజూ ఆయారోజులకు సంబంధించి కేటాయించే సేవాటిక్కెట్లను పొందిన భక్తులు అదేరోజు రాత్రి 8గంటల లోపు సిఆర్ఒ వద్ద కౌంటర్‌లోనే నగదు చెల్లించి టిక్కెట్ పొందాల్సి ఉంది. దీనివల్ల అదృష్టం కొద్దీ సేవా టిక్కెట్ పొందిన భక్తులు సకాలంలో టిక్కెట్ తీసుకోకపోతే రద్దయ్యేవి. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సామాన్యభక్తులకు మరింతసులభతరంగా లక్కీడిప్ సేవా టిక్కెట్లు పొందడానికి నూతన విధానం అమలుచేస్తూ ఆన్‌లైన్‌లోనే ఆ సేవాటిక్కెట్ ధరను చెల్లించి టిక్కెట్ ప్రింట్ తీసుకుని మరుసటిరోజు ఉదయం సంబంధిత సేవకు హాజరయ్యేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానం సామాన్యభక్తులకు మరింత సులభతర సేవగా మారింది. తిరుమలలోని సిఆర్ఒ కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో ప్రతిరోజూ సుప్రభాతం, కల్యాణోత్సవం, సహస్ర దీపాలంకారసేవ,డోలోత్సవం సేవలకు పరిమితంగా ఆయా రోజుల్లో లభ్యతను బట్టి టిక్కెట్లు విడుదల చేస్తారు. ఇక వారాంతపుసేవలైన మంగళవారం అష్టదళపాదపద్మారాధన, గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, మేల్‌ఛాట్ వస్త్రం సేవా టిక్కెట్లు కూడా 2,3వరకు అందుబాటులో ఉంటాయి. ఇలా ఈ టిక్కెట్లు పొందేందుకు భక్తులు ఉదయం 10గంటల నుంచే సిఆర్ఒ ప్రాంగణంలో కౌంటర్‌వద్ద బారులుతీరి నిలబడుతారు. సాయంత్రం సేవాటిక్కెట్లు మంజూరైన భక్తులు పేలింక్‌ద్వారా నగదు చెల్లించి సేవా టిక్కెట్ ఆన్‌లైన్‌లోనే అందుకునే సులభమార్గం సంతృప్తికలిగిస్తోంది.

## చంద్రబాబు అక్రమ కేసులో 'నిజం గెలవాలి'

### తిరుపతిలో టిడిపి నేతల వినూత్ననిరసన

**తిరుపతి,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:**టిడిపి అధినేత,మాజీ సిఎం చంద్రబాబు నాయుడుపై రాష్ట్రప్రభుత్వం కుట్ర,కక్షతో నమోదు చేసిన అక్రమ కేసులు దారుణమని, 51రోజులుగా జైల్లో పెట్టి ముఖ్యమంత్రి జగన్ ఆనందపడుతున్నాడని, ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని, నిజం గెలవాలని టిడిపి నేతలు కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. చంద్రబాబుకు అన్యాయం జరుగుతోందంటూ, కేంద్రంలోని కొందరు పెద్దల సహకారంతో వ్యవస్థలన్నీటినీ వైఎస్ జగన్ మేనేజ్‌చేసి ఇబ్బందిపెడుతున్నారని వాపోయారు. చంద్రబాబుకు న్యాయం జరగాలని, నిజం గెలవాలని నినదిస్తూ తిరుపతిలో టిడిపి నాయకులు నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, మధు, మహేశ్‌యాదవ్, కంకణాల రజినీకాంత్,కరాటే చంద్ర, శ్రీధర్ తదితరులు కళ్లకు గంతలు కట్టుకుని నిజం గెలవాలని గట్టిగా అరసి నినదించారు.

## ఉపాధిని సృష్టించే విధంగా పాలిటెక్నిక్ కోర్సులు

### రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి సృష్టించేలా పాలిటెక్నిక్ విద్య రూపాంతరం చెందాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. ఉపాధి కోసం విద్య అన్న నానుడిని తిరగరాసే దిశలో ఈ మార్పు జరగాలన్నారు.రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ,సాంకేతిక విద్య శిక్షణా మండలి సంయుక్త అధ్వర్యంలో విజయవాడలో "ప్రపంచ వ్యాప్త పోటీతత్వం దిశగా పాలిటెక్నిక్ విద్యా విధానంలో మార్పు" అనే అంశంపై ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్‌తో ప్రత్యేక సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్‌కుమార్ సాంకేతిక విద్యామండలి కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు.ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజానికి పాలిటెక్నిక్ విద్యార్థుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.

పాలిటెక్నిక్ అంటే ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం అనే ధోరణిని విడనాటి స్వతంత్ర పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన కెరీర్‌ను అద్భుతంగా మలచుకునేందుకు ఆన్‌లైన్ అప్ డేటెల్ కోర్సులు నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చివరి సంవత్సరం పాలిటెక్నిక్ నాటికి ఒక ఆర్టికల్ రాయగలిగిన స్థాయిలో తీర్చిదిద్దబడాలన్నారు. తప్పుదారి ప్రయాణంలో ఎంతదూరం వెళ్లినా విజయం సమకూరదన్న విషయాన్ని విద్యార్థులు మరువరాదన్నారు. యురోపియన్ దేశాల్లో జనాభా తగ్గుతోందని, ఇండియా వంటి దేశాలలో మానవ వనరుల కొరత లేదన్నారు. ఇది రానున్న కాలంలో మనకు మరింతగా అంతర్జాతీయ ఉపాధిని అందిస్తుందని, అయితే నైపుణ్యం కలిగి ఉంటేనే అవకాశాలు దక్కుతాయన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సాంకేతిక విద్యాశాఖ కమీషనర్,సాంకేతిక విద్యా శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రపంచ పారిశ్రామిక రంగంలో అత్యుత్తమ ఉద్యోగులుగా నిలిచేలా జాతీయ విద్యా విధానం-2020 రూపుదిద్దుకుంటుందన్నారు. ఎస్ఎస్‌క్యూఎఫ్ మార్గదర్శకాల కనుగుణంగా యాడ్ ఆన్ కోర్సులను రూపొందిస్తున్నామని,పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆ కోర్సులో ఇంటెన్సివ్ ట్రైనింగ్ పొందే అవకాశం కల్పిస్తామని తెలిపారు.

నేషనల్ క్రెడిట్ ఫ్రేం వర్క్ సూచించిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ డాక్టర్ ఏంఏవీ రామకృష్ణ 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థు.ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ అదనపు సంచాలకులు వి.పద్మారావు,ఎస్‌బీటీఈటీ కార్యదర్శి కెవి రమణబాబు,ఏయూ రీజియన్ ఆర్జెడీ సత్యన్నారాయణమూర్తి,ఎస్వీయూ రీజియన్ ఆర్జెడీ నిర్మల్‌కుమార్ ప్రియ,కేంద్ర కార్యాలయ ఉన్నతాధికారులు విజయభాస్కర్, జానకిరాం, కళ్యాణ్,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతసైన్యంపై నెతన్యాహు వివాదాస్పద వ్యాఖ్యలు, ఆపై క్షమాపణలు

**టెల్‌అవీవ్, అక్టోబరు 29:** హమాస్‌పై ఇజ్రాయెల్ ప్రతిదాడులతో విరుచుకుపడుతోంది. ఇప్పటికే హమాస్ కీలక కమాండర్లను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ దళాలు ప్రకటించాయి. మరోవైపు తాము రెండో దశ యుద్ధంలోకి అడుగుపెట్టినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన భద్రతా బలగాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అక్టోబర్ 7న హమాస్ దాడిని గుర్తించడంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ విఫలమైందని, భద్రతాధికారులు దాడి గురించి ఎలాంటి ముందస్తు హెచ్చరికలు జారీ చేయలేదని నెతన్యాహు ట్వీట్ చేశారు. దీనిపై కేబినెట్ సహచరులు, రాజకీయ వర్గాల నుంచి విమర్శలు రావడంతో ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. భద్రతా బలగాలకు క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్న ఆయన, వారికితన పూర్తిమద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భద్రతా బలగాలపై నింద మోపుతూ ప్రధాని బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. హమాస్, హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌రక్షణ దళాలు పోరాడుతున్నాయి. వాళ్లకు మద్దతుగా ఉండాల్సిసమయంలో, సైనిక బలగాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు అని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నేత యైర్ లాపిడ్ అన్నారు. మరోవైపు గాజాలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అల్‌షిఫాకు అతి సమీపంలో ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేసింది.

## డ్రైవర్‌ను కొట్టిన ముద్దాయిలు అరెస్టు

### మిగిలిన ముద్దాయిల కోసం గాలిస్తున్న పోలీసులు

### మోసపూరిత మాటలు, బెదిరింపులే ముద్దాయిల నైజం

### ఇద్దరు ముద్దాయిలపై గతంలోనే సస్పెక్ట్ షీట్ నమోదు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

**నెల్లూరు క్రైమ్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై తీవ్రంగా దాడి చేసిన ఏడుగురు ముద్దాయిలను కావలి పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల 26వ తేదీన కృష్ణాజిల్లా విజయవాడ డిపోకు చెందిన ఏపీ 16జెడ్ 0702 అనే నెంబరు గల బస్సును విజయవాడకు కృష్ణా జిల్లాకు చెందిన బొందిలి రామ్‌సింగ్(52) అనే వ్యక్తి డ్రైవర్‌గా బెంగుళూరు నుండి విజయవాడ వెళ్తున్న సమయంలో కావలి పట్టణంలో మార్కెట్ దగ్గర ఆగి ఉన్న కార్లు చూసి హారన్‌మోగించడంతో ఉన్నటువంటి ముద్దాయిలు నలుగురు దిగివచ్చి డ్రైవర్ రామ్‌సింగ్‌తో గొడవ పెట్టుకుని రోడ్డు మీద వాహనం నిలబడితే హార్న్ కొడతావా అంటూ డ్రైవర్ రామ్‌సింగ్‌ను చేతితో కొట్టడంతో అక్కడే ఉన్నటువంటి ప్రయాణికులు మరికొందరు స్థానికులు సర్దుబాటు చేయగా అక్కడ నుంచి ముద్దాయిలు నలుగురు తమ కారును తీసుకొని వెళ్లిపోయారు.

అనంతరం డ్రైవర్ రామ్‌సింగ్ కావలి డిపో నుండి బయలుదేరి నేషనల్ హైవే వైపు వెళ్తుండగా మద్దూరుపాడు సర్వీసు రోడ్డులో రెండు కారులో వచ్చి ముద్దాయిలు బస్సును ఆపి రామ్‌సింగ్‌ను అడ్డగించి గుండెలపైన, కడుపులో, మెడమీద అతికిరాతకంగా కాలితో తన్నడంతో పాటు అతను మరో డ్రైవర్ శ్రీనివాసరావును కూడా కొట్టడం జరిగిందని తెలిపారు. దృశ్యాలను తమ సెల్‌ఫోన్‌లో తీస్తున్న ప్రయాణికుల సెల్‌ఫోన్‌లను కూడా నేలకేసి కొట్టారని తెలిపారు.

అనంతరం డ్రైవర్ రామ్‌సింగ్, శ్రీనివాసరావులు రూరల్ పోలీసు స్టేషన్‌లో తమ మీద జరిగిన దాడికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘటన జరిగిన 48 గంటల్లోగా దాడికి పాల్పడిన నేరస్తులు ఏడుగురిని అరెస్టు చేసి మిగతా వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనలో తీవ్రంగా దాడి చేసిన ముద్దాయిలను బడి విల్సన్(42), ఇతను నాలుగు కేసుల్లో నిందితుడిగా అనేక పోలీసు స్టేషన్‌లో ముద్దాయిగా నమోదైనట్లు, పుట్టా శివకుమార్‌రెడ్డి అలియాస్ మహేందర్‌రెడ్డి(24)ఇతను 8 కేసుల్లో ముద్దాయిగా ఉంటూ కావలి పోలీసు స్టేషన్ నందు సస్పెక్ట్ షీట్ కూడా నమోదు అయిందని, షేక్ ఖాజావలి అలియాస్ మల్లి(53), కుప్పాల వంశీ(18), షేక్ కరీ అలియాస్ చోటు(29), షేక్ ఇలియాజ్(35), షేక్ బాజీ(31) వీరందరిని వీడియోల ఆధారంగా గాలిస్తున్నప్పుడు నెంబరు లేని కారును తుమ్మలపెంట రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు కావలి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా జరిగిన నేరం వెల్లడైందని ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు.

పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు కోసం కూడా పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు డీఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్, బిట్రగుంట ఎస్సై శేఖర్‌బాబు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. నిందితులను పట్టుకున్నందుకు వారిని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## న్యాయం గెలుస్తుంది.. చంద్రబాబు బయటకు వస్తారు

### మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




కళ్లకు నలుపురంగు రిబ్బన్లు కట్టుకుని న్యాయం గెలవాలి కార్యక్రమంలో నిరసన ప్రదర్శనలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నేతలు

**జగ్గయ్యపేట, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జరుగున్న దారుణాలను దేశవ్యాప్తంగా ఉన్న అన్నిపార్టీల వారు, ప్రజలు గమనిస్తున్నారని, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియంతృత్వ పోకడలతో అన్యాయంగా, అక్రమంగా చంద్రబాబుపై కేసు నమోదుచేసి జైలుకు పంపిన విషయంలో న్యాయం గెలుస్తుందని, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు. న్యాయం గెలవాలి కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఆదివారం చీకటిపడిన తర్వాత కళ్లకు నలుపురంగు రిబ్బన్లు ధరించి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనచేశారు. పాత మున్సిపల్ కార్యాలయ భవన సమీపంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద పార్టీ జండాలు చేతపట్టి నాయకులు, కార్యకర్తలు పెద్దపెట్టున నిరసన నినాదాలుచేశారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లాపార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రఘురామ్, రాజగోపాల్ కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ప్రసంగించారు. చంద్రబాబు తప్పు చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆరోపిస్తే దేశం మొత్తం దాన్ని వ్యతిరేకించిన సంఘటనలు మనకు కన్పిస్తున్నాయన్నారు. జగన్మోహనరెడ్డి 16 నెలలపాటు జైలు శిక్ష అనుభవించి, అలాగే టిడిపివారినికూడా జైలుకు పంపాలన్న దురద్ధేశంతో చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించారని, చంద్రబాబును జైల్లోవేస్తే టిడిపి కన్పించకుండా పోతుందని ఆలోచించిన జగన్మోహనరెడ్డికి ఇప్పుడు చుక్కలు కన్పిస్తున్నాయని అన్నారు. టిడిపికివ వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేకపోతున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరుద్దాం, నిరుద్యోగ యువతకు ఉపాధులు కల్పిద్దాం, పరిశ్రమలను ఆహ్వానిద్దాం అనే ధోరణి లేకుండా ప్రతిపక్షంలో ఉండగా అమరావతి అద్భుత రాజధాని అవుతుందన్న జగన్ అధికారంలోకి వచ్చాక అమరావతిని రాజధాని కాకుండా చేస్తూ మూడుముక్కలుగా రాజధానిని నిర్మిస్తామని ప్రగల్భాలు పలుకుతూ ఒక్క ఇటుక ముక్క కూడా కదల్చలేదని ఎద్దేవాచేశారు. మండలంలోని చిల్లకల్లు, బండిపాలెం గ్రామాల్లో కూడా తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు న్యాయం గెలవాలి కార్యక్రమాలను నిర్వహించారు.

## టీచర్లపై కక్షసాధింపు జగన్ అరాచకానికి పరాకాష్ట

### మద్యం షాపుల ముందు కాపలా ఉంచి మద్యం అమ్మించిన వైఎస్సార్సీ సర్కార్

### ఉపాధ్యాయులపై పరిమితికి మించి యాప్‌ల భారం

### దొడ్డిదారి బదలీలు, జీఒ 117, అధిక పని ఒత్తిడితో టీచర్ల తీవ్ర ఇబ్బందులు

### టిడిపి సీనియర్ నేత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజం



**అమరావతి, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల్లో జగన్‌రెడ్డి టీచర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారిపై కక్షసాధింపు చర్యలకుపాల్పడటం దుర్మార్గమని, టిడిపి సీనియర్‌నేత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. టీచర్లను మద్యం షాపుల ముందు కాపలా ఉంచి, మద్యం అమ్మించారని దుయ్యబట్టారు.. టీచర్లచే బాత్‌రూమ్‌లు కడిగించారని, బదిలీల విషయంలో న్యాయం చేయమని అడిగినందుకు ఉపాధ్యాయులపై లాఠీ ఝుళిపించారన్నారు.. పిఆర్‌సిపై ఆందోళన చేస్తుంటే పోలీసులతో కొట్టించారన్నారు. సిపిఎస్ రద్దు హామీని అమలు చేయమంటే భౌతికంగా దాడులు చేశారని విమర్శించారు.. మూడేళ్లుగా అమలు చేయని బయోమెట్రిక్ విధానాన్ని ఉపాధ్యాయులపై కక్షపూరితంగా అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కరోనా సమయంలో దాదాపు 1500 మంది ఉపాధ్యాయులు చనిపోతే వాళ్లకుటుంబాలను ఆదుకోలేదన్నారు. టీచర్లకు అదనంగా ముఖహాజరు, అనంతరం విద్యార్థుల హాజరు, బాత్‌రూమ్ ఫొటోలు,మధ్యాహ్న భోజనం ఫొటోలు, నాడు-నేడు ఫొటోలు, గుడ్లు, చిక్కీల ఫొటోలు అంటూ టీచర్లపై పరిమితికి మించి యాప్‌ల భారం మోపారన్నారు.

సిపిఎస్ ఉద్యమం చేశారని, అనేక మందిపై బైండోవర్ కేసులు, వంటివి పెట్టారన్నారు.. టీచర్లు, ఉద్యోగులు సిపిఎస్ మీద ఉద్యమం చేశారని బయోమెట్రిక్ విధానం తీసేసి ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ పెట్టారన్నారు. ఫేస్ రికగ్నేషన్‌కు నెట్‌వర్క్ కావాలని, అందుకు వారి ఫోన్లలోనే డేటాను వాడి అప్‌లోడ్ చేయాలనటం దుర్మార్గ మని అన్నారు.

ఆశా వర్కర్లకి, అంగన్‌వాడీ వాళ్లకుతక్కువ జీతం కాబట్టి టాబ్‌లను ఇచ్చామంటున్నారని, టీచర్లకు ఎక్కువ జీతం కాబట్టి వారి ఫోన్లలోనే అటెండెన్స్‌ను ఇవ్వండని ప్రభుత్వం వింత వాదనను తీసుకురావటం సిగ్గుచేటన్నారు. బైజూస్ ట్యాబ్‌ల్లో విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారో అప్‌లోడ్ చేయలేదని ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పక్షానికి వ్యతిరేకంగా ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వటం సిగ్గుచేటన్నారు.. ఒకరోజు ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయుల విధులు నిర్వహిస్తే వారిబాధలేంటో ఆయనకు తెలుస్తాయన్నారు.. పాఠ్యపుస్తకాల పంపిణీ, నాడు-నేడులో పనుల్లో ప్రభుత్వ లోపాలను టీచర్లపైనెట్టి ఏదో ఒకసాకును బూచీగా చూపించి సస్పెన్షన్లు చేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రవీణ్ ప్రకాష్ పర్యవేక్షిస్తూ, కుంటి సాకులతో డిఇఒ, నలుగురు పర్యవేక్షణాధికారులను సస్పెండ్ చేశారన్నారు.. దొడ్డిదారి బదిలీలు, జీఒ 117, అధిక పని ఒత్తిడితో టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ఉపాధాయుల్ని ఉక్కుపాదంతో అణచివేస్తున్న ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## నేడు, ఎల్లుండి విజయవాడలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీ సీఎం ఈ నెల30న విజయవాడలో పర్యటించనున్నారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ నరేంద్ర ప్రమాణ కార్యక్రమంలో పాల్గొంటారు.సీఎం జగన్ సాయంత్రం 4.47గంటలకు తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి బయలుదేరి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు.

అనంతరం న్యాయమూర్తి జస్టిస్ నరేంద్ర ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు.జస్టిస్ నరేందర్ కర్ణాటక హైకోర్టు బదిలీపై హైకోర్టు న్యాయమూర్తిగా వస్తున్నారు. ఇక సీఎం జగన్ నవంబర్1 విజయవాడలో పర్యటిస్తారు. విజయవాడ ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌కు ఉదయం 10.48 గంటలకు చేరుకుంటారు.అక్కడ ఆయన ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌తో కలసి వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఏపీ ప్రభుత్వం 23 మందికి వైఎస్సార్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంటు,4గురికి ఎచీవ్‌మెంట్ అవార్డులను ప్రతి ఏటా ఇస్తోంది.

ఈ ఏడాది అవార్డు గ్రహీతలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ పురస్కారాలను అందజేస్తారు.వైఎస్సార్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంటు అవార్డుదారుకు రూ.10లక్షల నగదు, వైఎస్సార్ జ్ఞాపిక అందజేస్తారు. ఎచీవ్‌మెంటు అవార్డుదారుకు రూ.5లక్షల నగదు,వైఎస్సార్ జ్ఞాపిక అందజేస్తారు.ఈ కార్యక్రమం అనంతర అక్కడి నుంచి మధ్యాహ్నం తరువాత ఆయన బయలుదేరి తాడేపల్లి లోని తన నివాసగృహానికి సీఎం జగన్ చేరుకుంటారు.

వార్త

మంచి అంశాలు సంక్షిప్తంగా ఉంటే వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది.


-గ్రేషియన్

# వీరిది పోరాటం.. వారిది ఆరాటం!

కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లుగా సాకుతున్నట్లు కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి ఉంది. శిక్షణ తరగతులంటారు, ధర్నాలంటారు,రాస్తారోకోలంటారు, ఛలో కార్యక్రమాలంటారు, నేతల సమావేశాలకు జనాన్ని తీసుకురావాలంటారు ఇలా ఒక్కటేమిటి ఏదోఒక కార్యక్రమంతో పనిభారం పెడుతూనే ఉంటారు.పైకి ఏమి నకిలీపోయినా జీతభత్యం లేని ఈసేవలు ఎన్నాళ్లనుకునే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. అందుకే అన్ని పార్టీల్లోనూ కార్యకర్తలు దిగువ స్థాయికి తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో ఒక పదవి రాకపోతుందా?అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు నాయకులు కరువై కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్ద పదవులకు ఎదిగారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోనూ మరెందరో కార్యకర్తలు నాయకులుగా ఉద్భవించారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందినవారు ఎందరో కీలకమైన మంత్రిపదవులను చేపట్టి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ఎంతో పేరు తెచ్చుకున్నారు. అంతెందుకు తెలంగాణ పోరులో అలుపెరగని పోరాటం చేసి ఎందరో సామాన్య కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత శాసనసభ్యులుగా, మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ రాను రాను పరిస్థితులు మారిపోతున్నాయి. ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానాలతో పదవులకు ఎంపిక చేసే కాలం చెల్లిపోయింది.ఆర్థికస్తోమత ఉందా? ఖర్చుపెట్టగల శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడి తోకగా, బాకాగా వ్యవహరిస్తున్నారని చూస్తున్నారే తప్ప ప్రజలకు అంకితభావంతో పార్టీ ప్రతిష్టకు కృషి చేసేవారిని పట్టించుకునే రోజులుపోయాయి. రాజకీయం ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడిపెట్టడం, ఆ పెట్టుబడిని రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా విషవలయంగా ఏర్పడింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ వలయంలో నెగ్గుకురాగలుగుతున్నారు. కార్యకర్తలు ఆవైపు కన్నెత్తి చూసే ధైర్యంకూడా చేయలేకపోతున్నారు. దీనికి తోడు ఇప్పుడు మరొక సంప్రదాయం వికృత రూపం దాలుస్తున్నది. వారసులను దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక కుటుంబంలోనే ఇద్దరికి సీట్లు ఇచ్చే సంప్రదాయానికి మంగళం పాడాలని కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్‌లో జరిగిన సమావేశంలో తీర్మానించింది.కానీ ఆ తీర్మానాన్ని కొంతమేరకు పాటించినా పూర్తిగా ఆచరించలేకపోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో జరగబోతున్న ఎన్నికల్లో ఒకే కుటుంబానికి చెందిన వారికి సీట్లు ఇవ్వని పరిస్థితుల నుంచి తప్పించుకోలేకపోయారు. అంతేకాదు ఇతర పార్టీల్లో ఉన్నవారిని రెడ్‌కార్పెట్‌తో ఆహ్వానించి ఇద్దరికి టిక్కెట్లు ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీయే కాదు.


దాదాపు అన్ని పార్టీలు ఇదే సంప్రదాయంలోనే కొనసాగుతున్నాయి.గెలుపే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. వారసుల రాజకీయం పెరగడంతో కార్యకర్తల్లో నిరాశ నిస్పృహలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో వారసుల ప్రవేశాన్ని చూస్తే ఇక సామాన్య కార్యకర్తలకు శాశ్వతంగా అవకాశాలు ఉండవేమోనన్నట్లుగా కన్పిస్తున్నాయి.దీనికితోడు సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. ఇది కార్యకర్తలకే కాదు కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా సవాల్‌గా పరిణమిస్తున్నది. కడుపు చింపుకుంటే కాళ్లమీద పడ్డట్లుగా ఉంది పరిస్థితి. మింగలేక, కక్కలేక మానసికంగా నలిగిపోతున్నారు. సినిమా గ్లామరుముందు తమ రాజకీయ అనుభవం,సేవ, ప్రజాసంబంధాలన్నీ దిగదుడుపుగా తయారవుతున్నాయనే ఆందోళన చాలామంది నేతల్లో కన్పిస్తున్నది. మారిన కాలానుగుణంగా రాజకీయాల అర్థం కూడా మారిపోయింది. రాజకీయ పదవుల పరమార్థం,లక్ష్యం,రూటు మారింది. ఎంత సంపాదించారనే చూస్తున్నారు తప్ప ఎలా సంపాదించారనే విషయం పట్టించుకునే పరిస్థితులు కన్పించడంలేదు. లక్ష్మిపుత్రులు పార్టీలోకి వస్తుంటే రెడ్‌కార్పెట్‌తో ఆహ్వానం పలికి కోరిన టిక్కెట్టు ఇచ్చి అందలమెక్కించే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాల్లో సినిమా గ్లామర్ ఈ రోజు కొత్తగా ప్రారంభమైందని చెప్పడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారపార్టీగా ఉన్న వ్యతిరేకతను తన సినిమా గ్లామర్‌తో కలిపి ప్రజాభిమానాన్ని సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు. అంతకుముందు చాలా మంది సినిమా ప్రముఖులు రాజకీయాల్లోకి ప్రవేశించినా ఒంగోలు పార్లమెంటు స్థానానికి 1967లో కొంగరజగ్గయ్య పోటీ చేసి ఎంపికయ్యారు. అయితే సినిమా గ్లామర్ ఉపయోగించుకొని రాజకీయ రంగంలోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలిని ఆయన పద్యరూపంలో తెనుగీకరించారు. సాహితీ రంగంలో ఆయనకున్న ప్రావీణ్యతను విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటికాంగ్రెస్ నాయకులు కొత్తరఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యంతో టిక్కెట్ కేటాయించారు.ఆయన రాజకీయ ప్రవేశంపట్ల ఆనాడు ఎలాంటి హంగామా, ఆర్భాటాలు లేవు. అలాగే పదవీ అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తమ వారసుడిగా తన కుటుంబ సభ్యులను ఎవ్వరిని ఆ ప్రాంత ప్రజలపై రుద్దేందుకు జగ్గయ్య ప్రయత్నించలేదు. అంతేకాదు తన ఎన్నికల్లో ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌ను రమ్మని కోరలేదు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ఎవరిని ఎలా,ఎక్కడ ఉపయోగించుకోవాలనేదే లక్ష్యంగా పార్టీలు అడుగులు వేయడమే దురదృష్టకరం. ఏదిఏమైనా ఎంత కాలమీ కంచిగరుడసేవ అంటూ కార్యకర్తలు నిరాశా నిస్పృహల్లోనే మునిగితేలుతున్నారు.

ఒక్క శత్రువు కూడా లేని వాడికి ఒక్క మిత్రుడు కూడా ఉండడు.



ఆల్ఫ్రెడ్ టెనిసన్

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

# పాలక విధానాలతో దిగజారుతున్న వైద్యవిద్య ప్రతిష్ఠ

*ఎంబిబిఎస్ కోర్సు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత గతంలో 50 శాతం మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులుగా పరిగణించే వారు. కానీ ఇటీవల ఎంబిబిఎస్ ఉత్తీర్ణతను 40 శాతానికి తగ్గించారు. ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య పరీక్షలకు సాధారణ పరీక్షలలో వలె ఉత్తీర్ణత శాతం తగ్గించడం ఏమీ అవసరమో కమిషన్‌కే తెలియాలి.ఇలా జాతీయ వైద్యకమిషన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వైద్యవిద్యను సరళీకరిస్తూ, ప్రైవేటైజేషన్ కార్పొరేటీకరణ గావించేందుకు పలుఅసంబద్ధ అసమంజస నిర్ణయాలు తీసుకోవడం కొన్నింటిని సవరించుకోవడం, కొన్నింటిని అమలు చేయాలనుకోవడం సామాన్యులను వైద్యవిద్యకు దూరం చేసే ప్రయత్నం. ఇలాంటి తరుణంలో వైద్యవిద్య సామాన్యులకు అందని ద్రాక్షలా, సంపన్నులకు అంగడి సరుకులాగా మారిపోయింది.*



తండ సదానందం

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.ఆరోగ్యవంతులుగా ఉన్నా వారితోనే ఆరోగ్యవంతమైన సమాజం, తద్వారా దేశాభివృద్ధి పెంపొందించబడుతుంది. అనారోగ్యవంతమైన సమాజంతో దేశాభివృద్ధి మందగిస్తుంది. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అత్యుత్తమ వైద్యవిద్య విధానం పటిష్టంగా, పక్కాప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడినదిగా ఉండాలి. మనదేశంలో వైద్యవిద్య విధానాన్ని చక్కదిద్దేందుకు విధి విధానాలను నియంత్రించేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను 1933లో స్థాపించారు. నీతి ఆయోగ్ సిఫారసుల మేరకు సెప్టెంబర్ 2020లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి జాతీయ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిషన్ ఏర్పాటు నుండి గత విధానాలను సాఫీగా నడుస్తున్న పద్ధతిని తలకిందులు చేసేవిధంగా అనేక అసంబద్ధ విధి విధానాలు ప్రకటించడం, అభాసుపాలవుతూ వెనక్కి తీసుకోవడం తరచుగా జరుగుతుంది. ఈ అసంబద్ధ విధానాలను భరించలేక వైద్య విద్యార్థులు కోర్టుమెట్లు ఎక్కుతున్నారు. దీంతో ప్రతి ప్రక్రియలో జాప్యంపెరిగింది. కొన్నిసార్లు విలువైన విద్యాసంవత్సరాలు కోల్పోవడం జరుగుతుంది. మనదేశంలో 29 రాష్ట్రాలు 8 కేంద్రపాలిత ప్రాంతాలు కలవు.వైద్యవిద్య ప్రవేశాల కోసం గతంలో ఏ రాష్ట్రంవారు, ఆ రాష్ట్ర పరిధిలోనే వారు అనుసరిస్తున్న విద్యా విధానం ప్రకారం సొంతంగా ప్రవేశపరీక్షలు నిర్వహించి, ఆ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రపరిధిలోని రిజర్వేషన్ల ప్రకారం ప్రవేశం కల్పించే వారు. ప్రవేశపరీక్ష స్థానిక భాషలో విద్యార్థులు చదివిన మాధ్యం ప్రకారం ఉండేది. ఈ విధానంలో గ్రామీణ ప్రాంతాల వారుకూడా పోటీపడే అవకాశం ఉండేది.ప్రస్తుతం దేశమంతా ఒకేస్థాయి పరీక్ష నిర్వహించుటకు నీట్ యూజి,నీట్ పిజి పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. నీట్ యూజి పరీక్షలలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు,ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన వారు రాణించలేకపోతున్నారు. నీట్ కేవలం పట్టణ ప్రాంతాలవారికి అనుకూలంగా ఉందనే విమర్శలు కూడా తలెత్తుతున్నాయి. దీంతోతమిళనాడు రాష్ట్రం నీట్ పరీక్ష నుండి తమను మినహాయించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. ఆది నుంచి కూడా నీట్ ప్రవేశ పరీక్షను వ్యతిరేకిస్తూ వస్తుంది. ఈ యేడాది నీట్ దరఖాస్తులపరంగా తమిళనాడు మూడో స్థానంలో నిలిచినా ఉత్తీర్ణులైన వారిలో ముఖ్యంగా ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్నవారిలో 30 శాతం మాత్రమే ఉన్నారని, 99 శాతం మంది కోచింగ్ సెంటర్లలో ఫీజులు చెల్లించి శిక్షణ తీసుకున్న వారికే సంవత్సరాల తరబడి కూర్చొని చదివిన వారే ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉందని పరిశీలనలు చెబుతున్నాయి. కనుక నీట్ గ్రామీణ విద్యార్థులను వైద్యవిద్యకు దూరం చేసే విధంగా ప్రతిబంధకంగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నీట్ అర్హత సాధించలేక ఎందరో విద్యార్థులు దేశవ్యాప్తంగా బలవన్మరణాలకు పాల్పడడం అత్యంత విషాదకరం. ఒక తమిళనాడు రాష్ట్రంలోనే నీట్ అర్హత సాధించలేదని ఆందోళనతో తీవ్రఒత్తిడితో 16 మంది ప్రాణాలు తీసుకున్నారని ఆ రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.అందువల్ల తమిళనాడు రాష్ట్రాన్ని నీట్ నుండి మినహాయించాలని తీవ్ర ఉద్యమంకొనసాగుతుంది. డిఎంకె ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీట్ ఎగ్జాంపై మద్రాస్‌హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఏకేరాజన్ ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటీ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నీట్‌ప్రవేశ పరీక్ష వైద్యవిద్యలో ప్రవేశించేందుకు ఒక గుదిబండగా మారిందని తేల్చివేసింది. నీట్ పాఠ్యాంశాలకు రాష్ట్రబోర్డు ప్రణాళికలకు చాలా వ్యత్యాసం ఉందని, ఇలా వేర్వేరు విధానాల్లో చదవడం కష్టతరమని నీట్ ప్రవేశపరీక్ష సామాజిక న్యాయానికి విరుద్ధంగా నిర్వహిస్తున్నారని,భారతదేశానికి పనికిరాదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నీట్ ప్రవేశపరీక్షను వ్యతిరేకిస్తున్న తరుణంలో నీట్ 2024 పరీక్షకు ఒత్తిడి తగ్గించేందుకని సిలబస్ కుదింపు చేయడం కోస



మెరుపు. నీట్‌పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి కౌన్సిలింగ్ దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉంటుంది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో ప్రభుత్వ కళాశాలలోని సీట్లలో 15 శాతం సీట్లను ఆల్ ఇండియా కోటాలో భర్తీ చేస్తారు. ఈ భర్తీ చేసే విధానం అయోమయంగా, పారదర్శకంగా ఉండడం లేదు. రిజర్వేషన్ల నిబంధనలు సరిగ్గా పాటించడం లేదు.సీట్ల భర్తీకోసం దేశవ్యాప్తంగా వెబ్‌ఆప్షన్స్ పెట్టుకోవడం పెద్ద ప్రహసనం. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. ఏమైనా సందేహాలు ఉంటే వాటిని తీర్చుకునే మార్గం ఏమీ లేదు. కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు వెబ్‌సైట్లుసరిగా పనిచేయకపోయినా విలువైనసమయం, డబ్బు,సీటు అన్ని కోల్పోవల్సి వస్తుంది. గత సంవత్సరం ఒబిసిలకు 27శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని, ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని పలుమార్లు ప్రధానమంత్రి చెప్పినను పాటించినట్లు కనబడడంలేదు. ఢిల్లీ కేంద్రంగా ఈ కౌన్సిలింగ్ నిర్వహించడంతో ప్రతిభ కలిగిన వారు మంచి ర్యాంక్‌వచ్చినవారు రిజర్వేషన్ ఫలాలను పొందాలనుకున్నవారు సాధ్యపడక ఆల్ ఇండియా కోటాలో మంచి కాలేజీలో సీటు పొందలేకపోతున్నారు. గతంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కాలేజీల అనుమతి శాస్త్రీయంగా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే ఆ కాలేజీకి అనుమతినిచ్చి అడ్మిషన్ల ప్రక్రియలో చోటుకల్పించేది. కానీ ప్రస్తుతం జాతీయ వైద్యకమిటీ కాలేజీలకు అనుమతి ఇచ్చే నియ నిబంధనలలో పలు సడలింపునిచ్చింది. గత విధానం ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియకు ముందే తనిఖీచేపట్టి తగిన ప్రమాణాలు నియమనిబంధనలు అనుసరించి అన్ని వసతులు కలిగిన కాలేజీలకే అడ్మిషన్లు చేసుకునే అవకాశంకల్పించేది. కానీ గత విద్యాసంత్సరం నుండి కాలేజీల నుండి అడ్మిషన్ల ప్రక్రియకు ముందుగా హామీపత్రాలు తీసుకొని అనుమతిస్తారు. అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఆ హామీ పత్రాల మేరకు కాలేజీలో వసతులు ఉన్నాయో లేవో తగినంత మంది ప్రొఫెసర్లు ఉన్నారో లేదో అని పరిశీలించి సరిగ్గా లేనట్లయితే అనుమతి నిరాకరించడం జరుగుతుంది.వాటిలో చేరిన వారిని వేరే కళాశాలలో సర్దుబాటు చేయవలసిందిగాజాతీయ వైద్య కమిషన్ ఆదేశాలు ఇస్తుంది. ఇది చాలా ఇబ్బందికరమైన అంశం. కాలేజీ యాజమాన్యాలు కోర్టుకెక్కుతున్నాయి. మిగతా కళాశాలలో సర్దుబాటు చేయడానికి ఆరోగ్య విశ్వవిద్యాలయాలు తత్సారం చేస్తున్నాయి.కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులు చెల్లించిన ఫీజులను చెల్లించడానికి నిరాకరిస్తున్నాయి. పిజి వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా వైద్యవిద్య ప్రతిష్టను దిగజార్చేదిగా ఉండడం ఆశ్చర్యకరం. అన్ని విభాగాల్లోనూ సీట్లు భర్తీ కావడం లేదని 100 శాతం సీట్ల భర్తీ లక్ష్యంగా నీట్ పిజి 2023 కౌన్సిలింగ్ అర్హత సున్నా కటాఫ్‌గా చేయడం జరిగింది. దీంతో 800 మార్కులకు నిర్వహించిన పరీక్షలో ఎటువంటిమార్పులు సంపాదించకపోయినా సీట్ల కోసం కౌన్సిలింగ్‌లో పోటీ పడగలిగే అవకాశం అభ్యర్థికి దక్కింది. దేశంలో కొత్త కాలేజీల ఏర్పాటుకు జనాభాతో లింకు పెట్టడం విడ్డూరం. జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 100 సీట్లతో మాత్రమే నూతన మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని నిర్ణయం. దేశవ్యాప్తంగా ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో తీవ్ర కలకలం చెలరేగింది. తెలంగాణలో 3.5 కోట్ల జనాభాకు 3500 సీట్లుమాత్రమే ఉండాలి. కానీ ప్రస్తుతం మనరాష్ట్రంలో 56 ప్రభుత్వ ప్రైవేట్ కాలేజీలలో మొత్తం 8515 ఎంబిబిఎస్‌సీట్లు ఉన్నాయి.అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా 74 కాలేజీలు,కర్ణాటకలో70, ఉత్తరప్రదేశ్‌లో 68,మహారాష్ట్రలో 67 కాలేజీలున్నాయి. కనుక ఇక ముందు ఈ రాష్ట్రాలలో కాలేజీలు నెలకొల్పడానికి అనుమతి లభించదు.ఎన్ఎంసి తాజా నిబంధనల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలుగచేస్తుంది.అదనపు మెడిసిన్ సీట్ల అవసరం ఉన్నప్పుడు దానిని తీర్చేందుకు స్తోమత కలిగిన రాష్ట్రాలు ముందుకు వస్తున్నప్పుడు తాజా నిబంధనతో ప్రతిబంధకాలు సృష్టించడం ఎందుకు? ఎంబిబిఎస్ కోర్సు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత గతంలో 50 శాతం మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులుగా పరిగణించే వారు. కానీ ఇటీవల ఎంబిబిఎస్ ఉత్తీర్ణతను 40 శాతానికి తగ్గించారు. ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య పరీక్షలకు సాధారణ పరీక్షలలో వలె ఉత్తీర్ణత శాతం తగ్గించడం ఏమీ అవసరమో కమిషన్‌కే తెలియాలి.ఇలా జాతీయ వైద్యకమిషన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వైద్యవిద్యను సరళీకరిస్తూ, ప్రైవేటైజేషన్ కార్పొరేటీకరణ గావించేందుకు పలుఅసంబద్ధ అసమంజస నిర్ణయాలు తీసుకోవడం కొన్నింటిని సవరించుకోవడం, కొన్నింటిని అమలు చేయాలనుకోవడం సామాన్యులను వైద్యవిద్యకు దూరం చేసే ప్రయత్నం. ఇలాంటి తరుణంలో వైద్యవిద్య సామాన్యులకు అందని ద్రాక్షలా, సంపన్నులకు అంగడి సరుకులాగా మారిపోయింది. ●

# ప్రజావాక్కు



## విద్యార్థుల పేర్ల తొలగింపు వివాదం

బీహార్ రాష్ట్రంలో పాఠశాలకు హాజరుకాని లక్షలాది మంది విద్యార్థుల పేర్లను పాఠశాల నుంచి తొలగించాలని తీసుకున్న నిర్ణయంపై వివాదం కొనసాగుతుంది. బీహార్‌లో ఉన్న 75వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్ని నెలలుగా హాజరు శాతంతగ్గుతుంది. దీంతో పాఠశాలలను తనిఖీచేసిన విద్యాశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి వరుసగా 15రోజులపాటు పాఠశాలకు హాజరు కాలేకపోయినా, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేసుకున్నా, సంక్షేమ పథకాల లబ్ధికోసం చేరి పాఠశాలకు రాకపోయిన విద్యార్థుల పేర్లను గుర్తించి తొలగించాలని సూచించారు. సర్వే చేసిన అధికారులు దాదాపు 20.6లక్షలమంది పేర్లను తొలగించారు. వీరిలో వచ్చేయేడాది బోర్డు పరీక్షలు రాయాల్సిఉన్న 2.66 లక్షల మందికూడా ఉన్నారు. ఈచర్యను విద్యార్థులు, తల్లి దండ్రులు తప్పుపడుతున్నారు. ఈ విషయంపై పునరాలోచన జరగాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి,కలువాయి, నెల్లూరుజిల్లా

## రోడ్ల నిర్మాణం వెంటనే జరగాలి

చాలా చోట్ల బిటి రోడ్లనిర్మాణం కోసం కంకర వేసి పెట్టారు. కంకర అలాగే ఉండటంవల్ల ఆరోడ్లపై తిరిగే వాహనాలు దెబ్బతింటున్నాయి. బిటి రోడ్ల నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి అవి పూర్తిఅయ్యే విధంగాచూడాలి. ప్రజలకు ఎదురవుతున్న అవస్థతలను ప్రభుత్వ యంత్రాంగం గమనించి సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేసి మట్టి రోడ్లు, బిటి రోడ్లుగా అయ్యేవిధంగా చూడాలి.అలాగే చాలాప్రాంతాలలో బిటి రోడ్లు దెబ్బతిన్నాయి.ఈ రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేస్తే ప్రజలు పడుతున్న అవస్థలుతొలగిపోతాయి. నిత్యంప్రజలు ప్రయాణంచేసేరోడ్లను బాగుచేయాల్సిన బాధ్యతప్రభుత్వంపై ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ఫార్మసీ రంగంలో లొసుగులు

ఎంతోకాలంగా ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి.గతకొన్నేళ్లుగా 1094 నాటి డ్రగ్స్‌అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-ఎన్.రాములు, తిరుపతి

## మూడేళ్లు అయినా మారని ధరణి

సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో అన్ని రాజకీయ పార్టీలు దాన్ని రద్దు చేస్తామని ప్రకటిస్తుంటే, దాన్ని సృష్టించి ఆర్థిక వనరుగా వాడుకుంటున్న అధికార బిఆర్ఎస్ మాత్రం దాని టాపిక్ తీయకుండానే ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడం, ప్రచారంచేయడం ఆశ్చర్యంకలిగిస్తోంది.ధరణి ప్రారంభించి మూడేళ్లు అయినా ఇప్పటివరకు ఇంకా 30 సమస్యలతో వెబ్ సైట్ కొట్టుమిట్టాడుతోంది.ధరణిసమస్యలతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ధరణిని ప్రభుత్వం ఆధునీకరించి దానిలోని మాడ్యూల్ తప్పుల్ని సరిదిద్దాలి. లేదంటే పూర్తిగారద్దుచేసి పాతపద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## అప్పు చేసి పప్పు కూడు

తెలంగాణలోఉచితాలు మరీఎక్కువగా ఉన్నాయి. దళితబంధు, రైతుబంధు, ఆ బంధు, ఈబంధు అంటూ రకరకాల బంధుల పేరుతో కెసిఆర్ అందరికి డబ్బులు ఇచ్చేస్తున్నారు. ఇదికాక సంక్షేమపథకాల కోసం చాలా డబ్బు ఖర్చు చేస్తున్నారు. తాము ఉచితాలకు వ్యతిరేకం అని చెబుతూనే బిజెపి కూడా ప్రజలకు తాయిలాలు అందించే ప్రయత్నాలు చేస్తోంది. కెసిఆర్ లానే ఆ పార్టీ కూడా ప్రజలకు డబ్బులను ఇస్తోంది. రైతులకు, మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులువేస్తోంది.సంక్షేమ పథకాలు అందిస్తోంది.ఓట్లకోసమో, అధికారంకోసమో ప్రజలపై ప్రేమ ఉన్నట్టు నటిస్తోంది.ఎన్నికల ముందు ఇబ్బడిముబ్బడిగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. కెసిఆర్ అందరికి అన్ని చిటికెలో అందచేస్తున్నారు. అయితే తమ సొంత డబ్బుతో కాదు. అప్పు చేసి లెక్కలేనన్ని ఉచిత సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం ఇన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఏంటి?

-మిథునం, హైదరాబాద్

## నాయకుల తీరు మారాలి!

నాయకులు అనేవారు సామాన్య, పేద ప్రజానీకానికి పెన్నిధిగా నిలవాలి గాని వారి పాలిట శాపంగా మారకూడదు. ఈ రోజు మీరు అనుభవించే పదవులు శాశ్వతం కాదు. వాటిని అడ్డం పెట్టుకొని, మీ సొంత సొత్తుగా భావించి సామాన్య, పేద ప్రజానీకంపై ఎవరైనా నాయకులు అరాచకాలు చేస్తే అయిన దానికి కానిదానికి వేధింపులకు గురిచేస్తే మాత్రం మీరు ప్రజల దృష్టిలోఒక దౌర్జన్యకారులుగా, అప్రజాస్వామిక శక్తులుగా, అభివృద్ధి నిరోధకులుగా మిగిలిపోతారు అనేది ఎవరు కాదనలేని అక్షర సత్యం. కాబట్టి అలాంటి దయనీయమైన పరిస్థితి రాకుండా ప్రజల ఆధారాభిమానాలు ఎల్లవేళలా లభించాలి.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరుద్యోగులకు భరోసా కల్పించేదెవరు?

ఫిరోజ్ ఖాన్

భయంతోనో, ఒత్తిడితోనో, ఆందోళనతోనో చేసుకునే ఆత్మహత్యలన్నీ సామాజిక హత్యలే అంటాడు ఫ్రెడరిక్ ఎంగెల్స్.దేశంలో, రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలు చూస్తుంటే ఇవి నిజమేననిపిస్తున్నది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదు. సరైన సొల్యూషన్స్ చూపించాల్సిన విపక్షాలు, దీన్ని రాజకీయ అంశంగా వాడుకుంటున్నాయి.దీంతో యువతలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. అయితే ఈ సూసైడ్స్‌ను ఆపడానికి, నిరుద్యోగుల్లో భరోసా కల్పించడానికి చేపట్టాల్సిన చర్యలపై మాత్రం సరైన చర్చలు జరగడం లేదు. దేశంలో ప్రతియేడు నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి.దీనిపై పార్లమెంట్ స్థాయి సంఘం సైతం ఆందోళన వ్యక్తంచేసింది. రైతుల ఆత్మహత్యలను జాతీయ సంక్షోభంగా అభివర్ణిస్తున్నప్పటికీ విద్యార్థుల మరణాలు మాత్రం ఎవ్వరిదృష్టినీ ఆకర్షించడం లేదని పేర్కొంది. కాగా 1995 తర్వాత నిరుద్యోగుల ఆత్మహత్యలు రెట్టింపయ్యాయి.నేషనల్ రికార్డుబ్యూరో విడుదలచేసిన డేటా ప్రకారం 2019లో దేశవ్యాప్తంగా 1,39,123 మంది ఆత్మహ్యలు చేసుకోగా, వీటిలో 14,019 మంది నిరుద్యోగులే ఉన్నారు. 2018లో 1,34,516 మంది ఆత్మహత్య చేసుకోగా, వీటిలో 12,936 (9.6శాతం) నిరుద్యోగులు ఉన్నారు. 2017లో 1,29,788 మంది ఆత్మహత్య చేసుకున్న వారిలో నిరుద్యోగుల శాతం 8.2 కాగా, 2014లో 7.5 శాతముంది కాగా,2021లో రైతుల ఆత్మహత్యల సంఖ్య 10,881ఉంటే ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల సంఖ్య 13089 ఉందని పార్లమెంట్ స్థాయి సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.రాష్ట్రంలో 80,039 పోస్టులు ఖాళీలున్నాయని సిఎం ప్రకటించారు. 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించారు.మొత్తంగా ఈ రెండు కలుపుకుని 91,142 పోస్టులు భర్తీ అవుతాయని చెప్పారు. ఆ తర్వాత వరుసగా గ్రూప్స్, టీఆర్టీ, ఎస్ఐ,కానిస్టేబుల్‌సహా వివిధ పోస్టులకు నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ మొదలైంది. పరీక్ష నిర్వహించిన తర్వాత పేపర్‌లీకేజీ కారణంగా గ్రూప్ -1 రద్దయింది. ఆ తర్వాత మరోసారి పరీక్ష నిర్వహించగా, బయోమెట్రిక్ తీసుకోలేదన్న వివాదంతో మరోసారి పరీక్షను రద్దుచేయాలని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-2 పరీక్ష ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడింది. నవంబర్‌లో జరగాల్సిన డిఎస్సీని కూడా వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో అన్ని రకాల పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న సుమారు 30 లక్షల మంది నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నది.ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి ఆ తర్వాత పట్టించుకోవడం మానేస్తున్నాయి. గత ఎలక్షన్ టైమ్‌లో నిరుద్యోగ యువతకు రూ.3,016 భృతి ఇస్తామని బిఆర్ఎస్ హామీ ఇచ్చింది.2019-20 బడ్జెట్‌లోరూ.1,810 కోట్లుకేటాయించినా ఆ తర్వాత ఆ హామీని నెరవేర్చలేకపోయింది. దీంతో యువతను ఓటు బ్యాంకుగా చూస్తున్న వివిధ పార్టీలు, ఈ ఎన్నికల సమయంలోనూ అనేక హామీలు ఇస్తున్నా, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అనే మీమాంసలో యువత ఉన్నది. పార్లమెంట్ స్థాయి సంఘం సూచించిన విధంగా పోటీ పరీక్షల్లో విఫలమైనవారికి ప్రభుత్వాలు ప్రత్యేకకౌన్సెలింగ్ సెంటర్లు అందుబాటులో ఉంచితేమంచిది.అలాగే మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేకఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరమున్నది. మరోవైపు ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలు,ధోరణులను కనిపెట్టడానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.ఏ సమస్యకైనా ఆత్మహత్య అనేది పరిష్కారం కాదని యువతలో నమ్మకం నింపగలిగేది సమాజం మాత్రమే.●

# త్రిముఖ పోటీలో ఎవరికి ఎవరు బి టీం?

డాక్టర్ తిరునాహరి శేషు

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో రాజకీయ పార్టీల విమర్శలలో బి టీం అనే విమర్శ ప్రధానంగా విస్తృతంగా వినపడుతుంది. ఈసారి ఎన్నికలలో బి టీం అనే ప్రధాన విమర్శనాస్త్రం ఏ పార్టీకి నష్టం చేయబోతుంది, ఏ పార్టీ లాభపడుతుందనే చర్చ కూడా రాజకీయ వర్గాలలో జరుగుతుంది. గత రెండు శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ద్విముఖ పోరుజరగడం వలన పెద్దగా ఇలాంటి ఆరోపణలు రాలేదు. కానీ మూడోసారి జరగబోతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో త్రిముఖపోరు జరగబోతున్న నేపథ్యంలో గతంలో వినపడిన కోవర్టులు అనే విమర్శస్థానంలో బి టీం అనే విమర్శ గేమ్‌చేంజర్‌గా మారబోతుందా అనే విశ్లేషణలుకూడా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధాన పోటీదారులైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలు ఇప్పటికే ప్రారంభమైన ప్రచారంలో బి టీం అనే విమర్శను పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళుతున్నాయి. మూడు పార్టీలు ఒకరిపై ఒకరు బి టీం అనే ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలలో కూడా ఈ విషయంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. బిఆర్ఎస్‌కి బిజెపికి మధ్య అంతర్గత ఒప్పందం ఉంది. బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపికి బి టీంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లగలిగింది. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో ఆరోపణలుఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కుమార్తె కల్వకుంట్ల కవితను అరెస్టు చేయకపోవడానికి ప్రధాన కారణం రెండు పార్టీల మధ్యఉన్న అవగాహన అని కాంగ్రెస్‌పార్టీ ప్రధానంగా ఆరోపిస్తుంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అవగాహనతో పనిచేస్తున్న బిఆర్ఎస్, ఎంఐఎంల బంధాన్ని కూడా చూపెడుతూ బీహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలో కాంగ్రెస్‌ని ఓడించడానికి ఎంఐఎం భారతీయ జనతాపార్టీకి సహకరించిందనే ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్,ఎంఐఎం పార్టీలు రెండుబిజెపికి బి టీంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు బిఆర్ఎస్, ఎంఐఎంలు బిజెపికి బి టీంగా వ్యవహరిస్తున్నాయి అని బలంగా ప్రచారంచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న బి టీం ఆరోపణలను బిజెపి తిప్పి కొట్టలేకపోతుందనే అభిప్రాయం రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులైన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, వినయ్ నాయర్, సంజయ్ సింగ్‌లను అరెస్టు చేసి కవితను అరెస్టు చేయకపోవడంతో బిజెపిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. అయితే బి టీం ఆరోపణలను తిప్పి కొట్టడానికి గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రాష్ట్రస్థాయిలో పొత్తుపెట్టుకుని ప్రభుత్వాలలో భాగస్వాములైన విషయాలను బయటకు తీస్తూ కాంగ్రెస్ బిఆర్ఎస్, ఎంఐఎం డిఎన్ఏ ఒక్కటే అని బిజెపి విమర్శిస్తుంది.బిఆర్ఎస్‌తో బిజెపి ఎప్పుడు కలిసే అవకాశంలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా పదేపదే ప్రస్తావించాల్సి వస్తుందంటే బిఆర్ఎస్, బిజెపికి బి టీం అనే ఆరోపణ బిజెపిని ఎంత ఉక్కిరిబిక్కిరి చేస్తుందో అర్థంచేసుకోవచ్చు.తెలంగాణ నుండి వచ్చిన డబ్బులతోటే కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలుపులో బిఆర్ఎస్‌సహకరించింది అనే విమర్శలను సాక్షాత్తు ప్రధానమంత్రి చేస్తుండటం విశేషం.బిఆర్ఎస్ బిజెపికి బి టీం అని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు బిఆర్ఎస్ కాంగ్రెస్‌కి బి టీం అని బిజెపి చేస్తున్న ఆరోపణల మధ్య బిఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిపోయింది. కాబట్టే మేము ఎవరికీ బి టీం కాదు. మేము ప్రజలకి ఏటిం అనే సమాధాన్ని చెప్పే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తుంది. తెలంగాణలో మేమే బలమైన పార్టీ కాబట్టి బిజెపితో కానీ కాంగ్రెస్‌తో కానీ అవగాహనకి రావలసిన అసవరం మాకు లేదని బిఆర్ఎస్ వాదిస్తుంది. రెండు పార్టీలకు సమదూరం పాటిస్తున్నాం కాబట్టే అటు ఎన్డీయే కూటమికి ఇటు ఇండియా కూటమికి దూరంగా ఉంటున్నామని చెబుతూ బి టీం ఆరోపణల నుండి బయటపడటానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. రాహుల్ బి టీం ఆరోపణలను తిప్పి కొట్టే క్రమంలో కాంగ్రెస్ పార్టీకి దేశానికి సి టీం అని బిఆర్ఎస్ విమర్శిస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో త్రిముఖ పోరు జరగబోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు బిజెపి,కాంగ్రెస్ మధ్య చేలకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపికి బి టీం అనే బలమైన విమర్శని తన రాజకీయ అస్త్రంగా పదేపదే ఉపయోగిస్తుంది.వరుసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలకుపైగా అధికారంలో ఉన్న పాలక బిఆర్ఎస్‌పై సహజంగా ప్రజలలో కొంత వ్యతిరేకత ఏర్పడుతుంది. ఆ వ్యతిరేక ఓట్లలో చీలిక ఏర్పడితే మళ్లీ అధికార పార్టీకి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. కాబట్టి కాంగ్రెస్ వేస్తున్న ఎత్తుగడలలో బిటీం కీలకమైంది. ఓటు బిఆర్ఎస్‌కి వేసినా బిజెపికి వేసినా ఒకటే.రెండుపార్టీలు కలిసి పని చేస్తున్నాయి అని ప్రజలలోకి తీసుకుపోగలిగితే మెజార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు తన సొంతం చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందుకే బి టీంని ప్రచారాస్త్రంగా వాడుకుంటుంది. అయితే ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే కర్ణాటక ఎన్నికలలో జనతాదళ్ సెక్యూలర్ పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని చీల్చలేకపోయింది. కాబట్టి కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వాలు పనిచేయలేదని ప్రజలు భావించిన పక్షంలో ఎన్ని పార్టీలు పోటీ చేస్తున్నా ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఓడించడానికి ఎవరైతే బలంగా పనిచేస్తారోవాళ్లకు ఓటు వేసినటువంటి ఉదంతాలను చూశాం. ఇదే విధానం అన్నిసార్లు నిజమవుతుందని కూడా చెప్పలేం. గుజరాత్ ఎన్నికలలో ఆమ్‌ఆద్మీ పార్టీ చీల్చిన ఓట్లతో కాంగ్రెస్‌పార్టీ ఘోరమైన పరాజయాన్ని పొందింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండటానికి వేస్తున్న బి టీం ఎత్తుగడ కూడా ఎంత వరకు ఫలిస్తుందో ఎన్నికల ఫలితాలు వరకు వేచి చూడాల్సిందే. ఎవరు ఎవరికి బి టీం అనే గందరగోళ విషయాన్ని ఏపార్టీ ఏ విధంగా ప్రజలను నమ్మిస్తుంది. కానీ బలమైన త్రిముఖ పోరు జరిగి ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకి ఏ రెండు పార్టీలు కలిసి ముందుకు వస్తాయనేది ఆసక్తికరమైన అంశమే.జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిపార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకి కలిసే అవకాశమే లేదు. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటుకు ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనే విషయం కూడా ఆసక్తి రేపుతుంది. బి టీం ఆరోపణలలో కేంద్రంగా మారిన బిఆర్ఎస్ పార్టీ రేపు ప్రభుత్వ ఏర్పాటులో కూడా కీలకంగా మారే అవకాశం లేకపోలేదు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలు పుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సందర్భంలో ఈసారి గెలిచే పార్టీకి రాజకీయంగా అటు రాష్ట్రంలోనూ ఇటు దేశంలోనూ కలిసి వచ్చే అంశమే. ●

# కేరళలో పేలుళ్లు.. ఢిల్లీ, ముంబాయి నగరాలలో హై అలర్ట్

## హైదరాబాద్‌లో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** కేరళలో ఒక వర్గాన్ని టార్గెట్ చేసి ఆదివారం ఉదయం జరిగిన వరుస పేలుళ్ల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఆర్థిక రాజధాని ముంబాయిలో హైఅలర్ట్ ప్రకటించారు. ఇజ్రాయిల్‌పై దాడిచేసిన హమాస్ ఉగ్రవాద సంస్థకు అనుకూలంగా కేరళలో శనివారం నాడు ర్యాలీ జరగడం, ఈ ర్యాలీలో గాజా స్ట్రిప్ నుంచి హమాస్ నేత ఒకరు వర్చువల్‌గా మాట్లాడిన మరుసటి రోజే కేరళలో మూడు వరుస పేలుళ్లు సంభవించడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. హమాస్‌కు అనుకూలంగా కేరళలో ర్యాలీ జరగడంపై బిజెపితో సహా పలు పార్టీలు విమర్శలు చేయగా దీనిపై కేంద్ర హోం శాఖ ఆరాతీస్తున్న తరుణంలోనే ఈ పే లుళ్లు జరిగాయి. కేరళలోని కొచ్చి నగరానికి పది కిలోమీటర్ల దూరంలో గల కలమస్సెరీ పట్టణంలో జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్, ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఒకవర్గంవారు శుక్రవారం నుంచి ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమం ఆదివారంతో ముగియనుండగా చివరి రోజు ప్రార్థనలు ఉదయం తొమ్మిది గంటలకు మొదలు కాగా ఆ సమయంలో రెండువేల మంది వరకు అక్కడ ఉన్నారు. టిఫిన్ బాక్స్‌లో అమర్చిన ఐఈడీబాంబు ఉదయం తొమ్మిది గంటల 40 నిమిషాల సమయంలో పేలింది. ఈ సమయంలో ఈ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు వేల మంది కళ్ళు మూసుకుని ప్రార్థనలు చేస్తున్నారు. ఒకదాని తరువాత ఒకటి వరుసగా మూడు సార్లు పేలుళ్లు సంభవించినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ పేలుళ్లలో మొదటిది తీవ్రంగా ఉండగా మిగతా రెండు స్వల్పంగానే ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఒకరు మరణించగా 36 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి తీవ్రంగా ఉంది. కాగా ఈ పేలుళ్ల తరువాత కేంద్ర హోంశాఖ ఒక్కసారిగా అప్రమత్తమై జాతీయ దర్యాప్తుసంస్థ అధికారులతో పాటు నేషనల్ సెక్యూరిటీ గార్డులను రంగంలో దింపి విచారణకు ఆదేశించింది. ఈ పేలుడు ఇజ్రాయిల్ దేశస్థులకు వ్యతిరేకంగా జరిగినట్లు కేంద్ర హోంశాఖ అనుమానిస్తోంది. దీంతో ఢిల్లీతో పాటు ముంబాయిలో ఇజ్రాయిల్ దేశస్థులు ఉండే ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ రెండు నగరాలలో ఇజ్రాయిల్ వాసులు ఉండే ప్రాంతాలలో భద్రతను పెంచడంతో పాటు ఆదేశానికి చెందిన వారు ఒంటరిగా బయటకు రావద్దని హెచ్చరించారు. గతంలో గణతంత్ర దినోత్సవం సమయంలో ఇజ్రాయిల్ రాయబార కార్యాలయ అధికారుల కారువద్ద పేలుడు జరగడం తెలిసిందే. హై సెక్యూరిటీ జోన్‌గా పిలువబడే ఢిల్లీలోని ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు ఉండే ప్రాంతంలో జరిగిన ఈ పేలుడు అప్పట్లో సంచలనం రేపింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకున్నా భద్రతా వైఫల్యం వెలుగు చూసింది.

### నిందితుడి లొంగుబాటు

కేరళలో వరుస పేలుళ్ల ఘటనలో నిందితుడు డొమినిక్ మార్టిన్ అనే వ్యక్తి పోలీసులకు లొంగి పోయాడు. త్రిశూర్ రూరల్‌లోని కొడకరా పోలీసు స్టేషన్‌లో మార్టిన్ ఆదివారం సాయంత్రం లొంగి పోయినట్లు కేరళ శాంతిభద్రతల అదనపు డిజి అజిత్ కుమార్ మీడియాకు తెలిపారు. మార్టిన్ ఇదే ప్రాంతానికి చెందినవాడుగా ఆయన వెల్లడించారు. పేలుళ్లకు తానే బాధ్యుడినని అతను చెప్పాడని అదనపు డిజిపి తెలిపారు.

# 31న మేరా యువభారత్

## దేశవ్యాప్తంగా ప్రారంభం: మన్‌కిబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా యువత కోసం అక్టోబరు 31న దేశవ్యాప్తంగా మేరా యువభారత్ వేదికను ప్రారంభించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించేందుకు ఇది అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో మాట్లాడారు. గత నెలలో ఢిల్లీలో ఖాదీ దుస్తుల అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయని, ఈ నెల పండుగ సీజన్‌లో కూడా దేశవ్యాప్తంగా ప్రజలు అధికసంఖ్యలో ఖాదీ దుస్తులు, స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేశారని ప్రధాని అన్నారు. రాబోయే పండుగలకు కూడా ఇదే స్ఫూర్తితో స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేయాలని దేశ ప్రజలనుకోరారు. లోకల్ ఫర్ వోకల్ నినాదానికి ఇది ఎంతో బలాన్నిస్తుందని మోడీ అభిప్రాయపడ్డారు. దేశంలోని యువత మై భారత్ జిఒవి.ఇన్‌లో తమ పేర్లను తప్పక రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. అక్టోబరు 31న దేశంలో అతిపెద్దసంస్థను ప్రారంభించబోతున్నాం.దాని పేరే మై యంగ్ ఇండియా. దేశాభివృద్ధి కోసం నిర్వహించే కార్యక్రమాల్లో యువత కీలక పాత్ర పోషించేందుకు మై భారత్ అవకాశాలను కల్పిస్తుంది. అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించేందుకు దేశంలోని యువశక్తిని ఏకీకృతం చేయడానికి ఇదో వినూత్న ప్రయత్నం అని ప్రధాని తెలిపారు. అమృత్ కలశ్ యాత్ర పేరుతో ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమృత్ వాటిక నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలోని వివిధ గ్రామాల నుంచి ప్రారంభమైన అమృత్‌కలశ్ యాత్ర త్వరలో ఢిల్లీకి చేరుకుంటుందన్నారు. అక్టోబరు 31 మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించాలని దేశ ప్రజలను కోరారు. ఇకపై ప్రతి భారతీయుడు దేశంలోని పర్యాటక స్థలాలకు వెళ్లిన ప్రతిసారి స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గాజాలో రెండో దశకు చేరిన యుద్ధం

## ఇజ్రాయెల్ ఉనికికే ఇది పరీక్ష : ప్రధాని బెంజిమన్ నెతన్యాహు





**జెరూసలేం, అక్టోబరు 29:** గాజాలోని హమాస్ ఉగ్రవాదులపై యుద్ధం రెండో దశకు చేరిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు శనివారం సాయంత్రంప్రకటించారు. భూతల పోరాటం విస్తరణతో హమాస్ స్థావరాలను ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రక్షణమంత్రి గాల్లార్ ఆయన వెంట ఉన్నారు. ఈ ఆపరేషన్‌ను ఇజ్రాయెల్ వార్ కేబినెట్, సెక్యూరిటీ కెబినెట్‌ల ఏకాభిప్రాయంతో చేపట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాదు.. బందీలను వెనక్కి తీసుకురావాలన్న తమ లక్ష్యానికి భిన్నంగా భూతల దాడుల ఉండవని చెప్పారు. మా కమాండర్లు, సైనికులు శత్రు భూభాగంలో ఉండి పోరాడుతున్నారు. వారికి దేశం, దేశ నాయకత్వం అండగాఉన్నాయి. మన ఉనికిని కాపాడుకొనేందుకు, ఈ ప్రపంచం నుంచి చెడును తొలగించేందుకు వారు పోరాడుతున్నారు. మానవజాతి కోసం అని కూడా నేను అంటాను. పౌరులను బందీలుగా చేసుకోవడం మానవజాతి పట్ల నేరం. మా సైనికులు యుద్ధ నేరాలకు పాల్పడ్డారనడాన్ని ఆత్మవంచనగా చెబుతాను' అని ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యానించారు. ఇటీవల హమాస్ నాయకులు పిలుపునిచ్చిన ఆల్ ఫర్ ఆల్ డీల్‌పై కూడా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. ఈ డీల్ ప్రకారం ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయాలంటే పాలస్తీనా బందీలను విడుదల చేయాలి. దీనిపై నెతన్యాహు మాట్లాడుతూ‌ ఈ విషయమై మేం చర్చిస్తున్నాం' అని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు. కేబినెట్‌లో చర్చించే ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన అంశాలను ఇక్కడ చెప్పడం భావ్యం కాదన్నారు. అంతేకాదు ఇది ఏ రకంగా ప్రయోజనకరం కాదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ రక్షణమంత్రి గాల్లాంట్ మాట్లాడుతూ తమ ఆపరేషన్ దెబ్బకు గాజాలో భూమి కంపిస్తోందన్నారు. బందీలను వెనక్కి తీసుకురావడానికి ఇజ్రాయెల్ తన ప్రయత్నాలు మొత్తం చేస్తుందన్నారు. అది తమకు తక్కువ ప్రాధాన్యమున్న అంశం కాదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల తీవ్రతకు హమాస్ దిగొచ్చి బందీలను విడుదల చేస్తుందన్నారు. శుక్రవారం రాత్రి భూతలదాడుల్లో భాగంగా ఇజ్రాయెల్ ట్యాంకు, కాంబాట్ ఇంజినీరింగ్ ఫోర్స్, ట్యాంకులు గాజాలోకి ప్రవేశించాయి. శనివారం కూడా అక్కడే ఉన్నాయి. హమాస్ కార్యకలాపాలు జరిపే ప్రాంతాల్లో ఇవి దాడులు చేపట్టాయి.

### గాజాలో ఆకలి కేకలు.. గోదాముల్లో చొరబడుతోన్న వేల మంది నిస్సహాయులు

**గాజా, అక్టోబరు 29:** గాజాను నిర్బంధించిన ఇజ్రాయెల్ దళాలు భూతల దాడులను ఉధృతం చేశాయి. దీంతో దేశం విడిచి బయటకు వెళ్లలేక అక్కడ సురక్షితంగా తలదాచుకోలేక 23 లక్షల మంది గాజా ప్రజలు మూడు వారాలుగా నలిగిపోతున్నారు. ముఖ్యంగా అన్నపానీయాలతోపాటు ఇతర అత్యవసర సామగ్రి లేక అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వీరికి సాయం చేసేందుకు అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు చేసిన గోదాంలలోకి వేల మంది నిస్సహాయులు చొరబడి ఆహార పదార్థాలను తీసుకెళుతున్నారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరు మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న వేల మంది గాజావాసులకు అత్యవసర వస్తువులను పాలస్తీనాలోని ఐక్యరాజ్యసమితికి చెందిన సహాయ, మానవతా విభాగం అందిస్తోంది. దాని ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలను వసతి గృహాలుగా మార్చింది. వీటిల్లో వేల సంఖ్యలో పునరావాసం పొందుతున్నారు. అయితే ఇరువైపుల దాడులతో దిక్కుతోచని స్థితిలో ఉన్న గాజావాసుల కోసం ఈజిప్టు నుంచి పరిమిత స్థాయిలో సాయం అందుతోంది. ఈ క్రమంలో దీనస్థితిని ఎదుర్కొంటున్న వేలాది మంది నిస్సహాయులు గోదాంలలోకి చొరబడి గోధుమలు, పిండి, ఇతర నిత్యావసర వస్తువులు తీసుకెళ్లినట్లు యూఎన్‌ఆర్‌డబ్ల్యుఏ వెల్లడించింది. ఇలా గోదాముల్లోకి చొరబడటం ఆందోళనకర అంశమని, స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందనడానికి ఇది సంకేతమని యూఎన్‌ఆర్‌డబ్ల్యుఏ గాజా డైరెక్టర్ థామస్ వైట్ పేర్కొన్నారు. భయం, ఆందోళన, నిరాశతో ఉన్న గాజావాసుల్లో ఓపిక నశిస్తుందనడానికి ఇది అద్దం పడుతోందన్నారు. ఈజిప్టు నుంచి ట్రక్కుల్లో వస్తోన్న మానవతాసాయం సరిపడ స్థాయిలో లేదని, మార్కెట్లో వీటి నిల్వలు నిండుకుంటున్నాయని అన్నారు. మరోవైపు ప్రత్యేక షెల్టర్లు కిక్కిరిసిపోతున్నాయని, ఒక్కో షెల్టర్లో సాధారణం కంటే 12 రెట్లు ఎక్కువ జనం తలదాచుకుంటున్నారని అన్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య జరుగుతోన్న యుద్ధంలో భారీ స్థాయిలో ప్రాణనష్టం జరుగుతోంది. ఈ రక్తపాతానికి ముగింపు పలకాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ మరోసారి విజ్ఞప్తి చేశారు. గాజాలో పరిస్థితులు గంట గంటకు క్షీణిస్తున్నాయని అంతర్జాతీయ మానవతా సాయం అవసరమైన వేళ ఇజ్రాయెల్ సైనిక దాడులు పెరగడం పట్ల చింతిస్తున్నానని అన్నారు.

# ప్రజలు చనిపోతున్నారు, చర్చలు జరపండి : బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో



**మిన్స్క్, అక్టోబరు 29:** రష్యా ప్రత్యేక సైనిక చర్య పేరిట కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌పై భీకర దాడులు చేస్తోంది. అదే తీరులో ఉక్రెయిన్ కూడా స్పందిస్తోంది. ఈ యుద్ధంతో ఏ దేశానికి విజయం దక్కదని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా మధ్య కొన్ని నెలలుగా జరుగుతున్న ఈ యుద్ధంలో ఫలితం తేలని పరిస్థితి నెలకొందని లుకషెంకో అభిప్రాయపడ్డారు. యుద్ధం కారణంగా ఇరుదేశాలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. కొన్ని నెలలుగా సాగుతున్న ఈ పోరు ఫలితంగా ఎన్నో సమస్యలు తలెత్తాయి. అయినప్పటికీ, రెండుదేశాలు కూడా హోరాహోరీగా తలపడుతూనే ఉన్నాయి. దీని వల్ల ఎంతో మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ యుద్ధ ఫలితంపై ప్రతిష్టంభన నెలకొంది. ఎవరూ పూర్తిస్థాయిలో పుంజుకోలేరు. కాబట్టి, రెండు దేశాలు కూడా చర్చల ద్వారా రాజీ ఒప్పందం కుదుర్చుకోవాలి అంటూ లుకషెంకో పిలుపునిచ్చారు. యుద్ధం ప్రారంభ సమయంలో బెలారస్ మీదుగా కూడా రష్యా దళాలు ఉక్రెయిన్ వైపు వెళ్లాయి. ఆ సమయంలో తమ సరిహద్దుల నుంచి రష్యా బలగాలను వెనక్కి పంపించేయాలని ఉక్రెయిన్ కోరిందని లుకషెంకో వెల్లడించారు. ఈ అంశంపై కూడా చర్చిస్తామని అన్నారు. ఈ చర్చలకు ఎలాంటి ముందస్తు షరతులు అవసరం లేదన్నారు.



# శ్రీనగర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం: ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు

**శ్రీనగర్, అక్టోబరు 29:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ తెగబడ్డారు. శ్రీనగర్‌లోని ఈద్గా సమీపంలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు జరిపారు. కాగా, ఈ కాల్పుల్లో గాయపడిన ఇన్‌స్పెక్టర్ మస్రూర్ అహ్మద్‌వనిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈద్గా మైదానంలో పిల్లలతో కలిసి క్రికెట్ ఆడుతుండగా అహ్మద్ వనిపై టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. సమాచారం తెలిసిన వెంటనే ఘటనాస్థలాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈద్గా పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఉగ్రవాదులు కాల్పులకు ఒక పిస్తోల్ వాడినట్లు తెలుస్తోందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కశ్మీర్ జోన్ పోలీసులు ఒక ట్వీట్‌లో తెలిపారు.

# పశ్చిమాసియాలో తాజా స్థితిగతులపై ప్రధాని మోడీ వాకబు

## ఈజిప్టు అధ్యక్షుడితో చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ఇజ్రాయెల్ హమాస్ ఉద్రిక్తతలపై ఉన్న ఆందోళనలను ఈజిప్టు అధ్యక్షుడితో ప్రధానమంత్రి మోడీ పంచుకున్నారు. వీలైనంత త్వరగా శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించాలని ఇరువురు నేతలు పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలో రోజురోజుకు దిగజారుతున్న పరిస్థితులు మానవతా సంక్షోభంపై ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసితో ఫోన్‌లో చర్చించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉగ్రవాదం, హింస, సామాన్య పౌరుల మరణాలపై ఇరువురు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో వారు ఈ మేరకు శుక్రవారం చర్చలు జరిపారు. పశ్చిమాసియాలో వెంటనే శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించి స్థిరత్వాన్ని సాధించాల్సిన అవసరం ఉందని మోడీ, ఎల్-సిసి పిలుపునిచ్చారు. తాజా ఉద్రిక్తతల వల్ల ప్రభావితమైన బాధితులకు మానవతా సాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. గాజాలో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు ఈజిప్టు అధ్యక్ష కార్యాలయ అధికార ప్రతినిధి తెలిపారు. పరిస్థితులు మరింత దిగజారితే వచ్చే ముప్పుపైనా చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. సామాన్య పౌరుల జీవితాలు, ప్రాంతీయ భద్రతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండనుందో చర్చించినట్లు తెలిపారు. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఆకస్మికంగాదాడి చేసిన విషయం విదితమే. ఈ దాడిలో 1,400మంది మరణించారు. వీరిలో సామాన్యులే అధికమని ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైన్యం కూడా హమాస్ నియంత్రణలో ఉన్న గాజాపై దాడి చేస్తోంది. ఇటీవలి వరకు వైమానిక దాడులు చేసిన ఇజ్రాయెల్ తాజాగా భూతలదాడులనూ ప్రారంభించింది. దీంతో నగర వీధుల్లో ఇరుపక్షాలు ప్రత్యక్షంగా పోరాటం చేస్తున్నాయి. అయితే ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో తమపౌరులు వేలాది మంది మరణించినట్లు హమాస్ చెబుతోంది. మరోవైపు గాజాకు మానవతా సాయంపై ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. తీర్మానంలో హమాస్ దాడిని ఖండిస్తూ ఎలాంటి ప్రస్తావనలేదని అందుకే ఓటింగ్‌కు గైర్హాజరయ్యామని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గాజాలో మరణాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నాయి. ప్రత్యేకించి పిల్లలు, మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశాయి. మానవతా సంక్షోభాన్ని తప్పనిసరిగా పరిష్కరించాలని పిలుపునిచ్చాయి. మానవతా సాయం కోసం,ఘర్షణలను తగ్గించేందుకు అంతర్జాతీయ సమాజం చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశాయి.

# అంతరిక్ష కేంద్రంలో ఎలుక పిండాల అభివృద్ధి!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** అంతరిక్ష అన్వేషణలో భాగంగా శాస్త్రవేత్తలు మరో సరికొత్త విషయాన్ని కను గొన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఎలుక పిండాలను అభివృద్ధి చేసి ఔరా అనిపించారు. అంత రిక్షంలో మానవుల పునరుత్పత్తి సాధ్యపడుతుందా అనే కోణంలో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టామని జపనీస్ శాస్త్రవేత్తల బృందం వెల్లడించింది. 2021 ఆగస్టులో ఓ రాకెట్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి గడ్డకట్టిన స్థితిలో ఉన్న ఎలుక పిండాలను పంపించారు. జపాన్ ఏరోస్పేస్ ఏజెన్సీ బృందం, యమనాశి అడ్వాన్స్‌డ్ బయో టెక్నాలజీ సెంటర్‌కు చెందిన ప్రొఫెసర్ తెరుహికో వకయమా ఆ క్రతువులో పాలు పంచుకున్నారు. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు ప్రత్యేకంగా రూపొందించిన పరికరం సాయంతో ప్రారంభదశలో ఉన్న పిండాలపై మంచును కరిగించి, వాటిని నాలుగు రోజులపాటు అంత రిక్షంలో పెంచారు. మైక్రోగ్రావిటీ పెరిగిన పరి స్థితుల్లోనూ పిండాలు అభివృద్ధి చెందాయి అని శాస్త్ర వేత్తలు తెలిపారు. గురుత్వాకర్షణశక్తి సంతానోత్పత్తిపై గణనీయమైన ప్రభావం చూపబోదని ఈ ప్రయోగం ద్వారా తెలుస్తోందనే అభిప్రాయాన్ని పరిశోధకులు వ్యక్తం చేశారు. వారు విశ్లేషించిన పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌జర్నల్ ఐసైన్సెస్‌లో ప్రచురించారు. అంతరిక్షంలో అభివృద్ధి చెందిన పిండాల డిఎన్ఎ, జన్యువుల పరిస్థితిలో ఎలాంటి గణనీయమైన మార్పులు చోటు చేసుకోలేదని పరిశోధకులు తమ పరిశో ధనా పత్రంలో పేర్కొన్నారు. భూమిపై ఉన్న ప్రయో గశాలలో బ్లాస్టోసిస్ట్‌లను విశ్లేషించిన తరువాత ఈ విషయం నిర్ధారణ అయిందని తెలిపారు. క్షీరదాలు అంతరిక్షంలోనూ అభివృద్ధి చెందగలవని నిరూపించే మొట్టమొదటి అధ్యయనం ఇదేనని యమనాశి యూనివర్సిటీ, నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రికెన్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. అంతరిక్షంలో అభివృద్ధి చెందిన పిండాలను తిరిగి ఎలుకల్లో ప్రవేశపెడితే పుట్టుక సాధ్యమవుతుందా? లేదా అనే విషయాన్ని పరిశీలిస్తామని వెల్లడించాయి. భవిష్య త్తులో చేపట్టబోయే అంతరిక్ష అన్వేషణ యాత్రలకు, కాలనైజేషన్ మిషన్లకు ఈ పరిశోధన ఫలితాలు ఉపయోగపడతాయని తెలిపాయి.

# గాజాకు ఇంటర్నెట్ పునరుద్ధరించవద్దు

## ఎలాన్ మస్క్‌ని హెచ్చరించిన ఇజ్రాయెల్





**జెరూసలెం, అక్టోబర్ 29:** గాజా ఇంటర్నెట్ కనెక్టివిటీ తెగిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. ఇలాంటి సమయంలో ఇజ్రాయెల్ స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కి వార్నింగ్ ఇచ్చింది. గాజాకు స్పేస్‌ఎక్స్ శాటిలైట్‌ల ద్వారా ఇంటర్నెట్ సదుపాయం కల్పించకూడదని లేదంటే స్టార్ లింక్‌తో ఇజ్రాయెల్ ప్రభుత్వం సంబంధాలు తెంచుకుంటుందని హెచ్చరించింది. ఇందుకు సంబంధించిన కామెంట్స్ ఇప్పుడు ఎక్స్‌లో హాట్ టాపిక్ అయ్యాయి. కమ్యూనికేషన్ లింకులను ఉపయోగించుకుని హమాస్ మిలిటెంట్లు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడవచ్చని ఆ దేశ కమ్యూనికేషన్ శాఖ మంత్రి ష్లోమో కర్హి ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ గాజా కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బతీయడంతో దాదాపు 2.3 మిలియన్ల ప్రజలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గాజాలో ఇప్పటికే పరిస్థితి దయనీయంగా మారిందని, పరిస్థితి మరింత దిగజార్చకుండ కమ్యూనికేషన్‌ని పురుద్ధరించాలని అంతర్జాతీయ మానవతా సంస్థలు కోరుతున్నాయి. కమ్యూనికేషన్ కట్ అవడం మెడికల్ ఎమర్జెన్సీ నంబర్ 101 పై ప్రభావం చూపుతుందని అన్నారు. తద్వారా వైమానిక దాడులలో గాయపడిన వారికి సహాయం చేయడానికి అంబులెన్స్‌ల రాక ఆలస్యానికి కారణమయ్యి క్షతగాత్రుల ప్రాణాలు పోయే ఛాన్స్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

అయితే ఇజ్రాయెల్ వార్నింగ్ పై ఎలాన్ మస్క్ స్పందించలేదు. గాజా పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ జరిపిన వైమానిక దాడుల్లో గాజా వ్యాప్తంగా ఉన్న కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్నాళ్లుగా కరెంటులేక నీటికి కటకటలాడుతున్న గాజా వాసులకు ఇప్పుడు ఇంటర్నెట్ సదుపాయం నిలిచిపోయింది. సెల్‌ఫోన్లు, ల్యాండ్‌లైన్ ఫోన్లు మూగబోయాయి. ప్రపంచంతో గాజాకు సమాచార వ్యవస్థ కట్ అయింది. గాజాలో శాటిలైట్ ఫోన్లు తప్ప ఎలాంటి కమ్యూనికేషన్ వ్యవస్థ లేదు. ప్రపంచంతో గాజాకు సమాచార సంబంధాలు కట్ అయ్యాయి అని పాలస్తీనా టెలికాం కంపెనీ జవ్వాల్, వెస్ట్‌ఎండ్, గాజాలో అతిపెద్ద సెల్ ఆపరేటర్ పాల్‌టెల్ పేర్కొన్నట్లు సిఎన్ఎస్ ఓ కథనాన్ని ప్రసారం చేసింది. మరోవైపు గాజాలోని కీలక నగరాలు తుడిచిపెట్టుకుపోయాయని, ఆకాశహర్మ్యాలు నేలకూలాయని, అక్కడక్కడా మొండిగోడలే కనిపిస్తున్నాయని పేర్కొంటూ అమెరికాకు చెందిన మ్యాక్సర్ టెక్నాలజీస్ పలు ఉపగ్రహ చిత్రాలను విడుదల చేసింది. గాజాలో గ్రౌండ్ వార్‌ను సూత్రప్రాయంగా ప్రారంభించిన ఐడిఎఫ్ పూర్తిస్థాయిలో గాజాలోకి చొచ్చుకువెళ్లేందుకు అనుగుణంగా కమ్యూనికేషన్ వ్యవస్థపై దాడి చేసినట్లు స్పష్టమవుతోంది. 250 టార్గెట్లపై దాడి చేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఈ దాడుల్లో హమాస్ ఎయిర్ చీఫ్ ఇసాం అబూ రుక్బే హతమైనట్లు తెలిపింది. హమాస్‌కు చెందిన 150 సొరంగాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి అల్ షిఫాలో హమాస్ కీలక స్థావరం ఉన్నట్లు ఐడిఎఫ్ చెప్పింది. అందుకు సంబంధించిన ఆధారాలను మీడియాకు ఇచ్చింది. ఇజ్రాయెల్‌ను దీటుగా ఎదుర్కొంటామని హమాస్ ప్రకటించింది.తామూ సిద్ధమని అల్ ఖాసమ్ బ్రిగేడ్, పాలస్తీనా రెసిస్టెన్స్ ఫోర్సెస్ ప్రకటించాయి. మరోవైపు హమాస్ కీలకనేత గాజీ అహ్మద్ మాట్లాడుతూ కేవలం ఇజ్రాయెల్ సైన్యాన్ని లక్ష్యంగా చేసుకోవాలనుకున్నామని చెప్పారు. ఇజ్రాయెల్ సైనికులను మాత్రమే కిడ్నాప్ చేయాలనుకున్నట్లు తెలిపారు. ఈ దాడితో తాము పాలస్తీనా అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చామని వ్యాఖ్యానించారు. కాగా ఇజ్రాయెల్ తన చెరలోని ఖైదీలందరినీ వదిలిపెడితే, తమ వద్ద ఉన్న బందీలను విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని హామ్ సాయుధ దళం ప్రకటించింది. హమాస్ ఇలాంటి షరతులు విధించడం ఇదే తొలిసారి కాదు. ఇజ్రాయెల్ జైళ్లలో ప్రస్తుతం 10 వేల మంది పాలస్తీనియన్లు ఉన్నట్లు అంచనా.

# ఇంటి నుంచే ఓటేసిన 102 యేళ్ల బామ్మ



**ఛత్తీస్‌గఢ్, అక్టోబరు 29:** కాంకేర్ జిల్లాలో 102 యేళ్ల బామ్మ బుధియారి కౌడస్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుని ఇంటి నుంచే ఓటేశారు. ఈ జిల్లాలోని కాంకేర్, అంతాగఢ్, భానుప్రతాప్‌పుర్ నియోజకవర్గాల్లో 306 మంది ఓటర్లు 80ఏళ్ల పైబడినవారు, దివ్యాంగులు ఉన్నట్లు పోలింగ్ అధికారి శిఖర్ సోనీ తెలిపారు. వీరిలో బుధియారితోపాటు మరో 57 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. చత్తీస్‌గఢ్‌లో నవంబరు 7,17 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. వృద్ధులు, వికలాంగులు ముందుగా తమ ప్రాంత బూత్ లెవల్ అధికారికి సమాచారమిస్తే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయం కల్పిస్తారు. అధికారులు ఓటరు ఇంటికి వెళ్లి ఫారం 12డీని అందచేస్తారు. ఓటరు దీన్ని పూరించి తిరిగి బిఎల్‌వోకు అందచేస్తారు. బిఎల్‌వో ఈ దరఖాస్తును ఆర్‌వోకు పంపుతారు. దరఖాస్తు ఆధారంగా వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే పోస్టల్ బ్యాలెట్ పంపిస్తారు. ఇలా ఇంటి వద్దనే ఓటు వేయాలని దరఖాస్తు చేసుకునేవారి ఇంటికి ఎన్నికలసిబ్బంది మొబైల్‌వ్యానులో చేరుకుంటారు. ఇందులో ఇద్దరు పోలింగ్ అధికారులు, ఓ వీడియోగ్రాఫర్, మరో రక్షణ అధికారి ఉంటారు. ఓటరుకు పోస్టల్ బ్యాలెట్ అందచేశాక అధికారులు నిర్దేశించిన పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటరు రహస్యంగా ఓటువేసి బ్యాలెట్ బాక్సులో వేస్తారు. ఈ వ్యవహారం మొత్తాన్ని వీడియో తీస్తారు. సాధారణ ఎన్నికలకు ఒకరోజుముందుగానే ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేస్తారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ఘనంగా పుంతల ముసలమ్మ జాతర

### - ప్రారంభించిన కొవ్వలి నాయుడు



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం 7 వార్డు పాలంకివారి వీధిలో వేంచేసియున్న పుంతల ముసలమ్మ అమ్మవారి జాతరను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రభ ఉత్సవాన్ని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెదేపా సీనియర్ నాయకుడు కొవ్వలి యతీరాజ రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఉత్సవంలో బాగంగా ఏర్పాటు చేసిన ఆశాదుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు కోటిపల్లి రాంబాబు, చినమిల్లి త్రిమూర్తులు, గుగ్గిలపు బుజ్జిబాబు లు ఏర్పాట్లును పర్యవేక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ కొమ్ముల ధన్వంతరి నాయుడు, కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ కుమార్, కొవ్వలి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల నీలిమదేవి, మాజీ కౌన్సిలర్లు అరేటి వేణుగోపాల్, సందక సురేష్, సంకు భాస్కరనాయుడు, కోటిపల్లి కన్నబాబు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, నంద్యాల బాబు, మల్లాడి మూర్తి, పొన్నమండ మురళీకృష్ణ, ముత్యం తదితరులు ఉన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ కంచి కామాక్షి దేవి ఊరేగింపు, నిమజ్జనం

పెనుమంట్ర, అక్టోబర్-29, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు కంచి కామాక్షి దేవి దేవాలయంలో 66వ శరన్నవరాత్రి దసరా మహెూత్సవం సందర్భంగ అదివారం కామాక్షి దేవిని భారీగా ఊరేగించారు. కోయ నృత్యాలతో, తీన్ మార్ వాయిద్యాలుతో, బుట్ట బొమ్మలతో, కాంతార డాన్సులు, ఘట్టాలు తో ఘనంగా ఊరేగింపు ఘనంగా సాగింది. గ్రామంలో అన్ని విధులు ఉరేగించి అనంతరం నిమజ్జనం చేసారు. రేపు అన్నసమరాధన జరుగుతుంది అని ,ప్రతి ఒక్కరు అమ్మవారి ప్రసాదం స్వీకరించాలని కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో కామాక్షి కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ కోటి నాగబాబు, సెక్రెటరీ మండా నాని, ఆదిమూర్తి, హరి, చిన్న, అప్పాలాచారి, నరేంద్ర మాస్టర్, వినయ్ కుమార్, త్రినాథ్, గణేష్, పోసిబాబు, భక్తులు పాల్గొన్నారు.





## కోడి పందాలు పేకాటలపై దాడి. 20 మంది వ్యక్తులు అరెస్ట్

ఆగిరిపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఆగిరిపల్లి కొండ కాలనీలో పేకాట ఆడుతున్నశిబిరం పై ఎస్సై చంటిబాబు సిబ్బందితో దాడి చేసి9 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 1670 రూపాయల నగదును స్వాధీన పరుస్తున్నారు. మండల పరిధిలోని శోభనాపురంలో కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోని తీసుకొని వారి వద్ద నుండి 3200 నగదు రెండు కోడికత్తులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలోని అడవినెక్కలంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు వేల నగదు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఓ మహాత్మా.... ఇదేనా న్యాయం

### - కళ్లకు గంతలు కట్టుకుని నిరసన
### - బాబు అరెస్టుపై దేశం శ్రేణుల ప్రదర్శన






నరసాపురం ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ పూర్తిగా ద్రోహపూరితమని కొన్ని వ్యవస్థలను మభ్యపెట్టి ఆయనను 50 రోజులుగా అక్రమంగా జైల్లో ఉంచారని ఓ ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి సంఘటన ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పత్తూరు రామరాజు అన్నారు . గాంధీ బొమ్మ సెంటర్లో ఆదివారం రాత్రి జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కళ్లకు గంతలు కట్టుకుని పార్టీ శ్రేణులు పాల్గొన్నారు నల్లటి రిబ్బన్తో కళ్ళకు గంతులు కట్టుకున్నారు చంద్రబాబు నాయుడు ఏ అవినీతికి పాల్పడ్డారో ఈ రాష్ట్రానికి ఆయన చేసిన అన్యాయం ఏమిటో ఇంతవరకు ఒక్క ఆధారం కూడా చూపలేదని కటకటాల నుంచి మాత్రం బయటకు తేవడం లేదని దీనిని ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారన్నారు. కేవలం ముఖ్యమంత్రి జగన్ నడిపిస్తున్న నాటకం తప్ప చంద్రబాబు చేసిన నేరంగాన్ని అన్యాయంగాని ఏ వ్యవస్థలోనూ లేదన్నారు. దేశం పార్టీ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ కొల్లు పెద్దిరాజు అధికారి అనంతరామారావు డాక్టర్ సిరిగినేడి రాజ్యలక్ష్మి శశిదేవి కె పద్మ తదితరులు పాల్గొన్నారు నిజం గెలవాలని నినాదాలు చేశారు నినాదాలతో కూడిన కార్డులను ప్రదర్శించారు.

## వై. యన్. కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ కు గురు స్పందన పురస్కార్ అవార్డు

నరసాపురం ప్రభాతవార్త : స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్, గుంటూరు వారు ఏలూరు లో అతిధి ఇంటర్నేషనల్ లో "టీచర్స్ రిలేషన్షిప్ ఇన్ ఎడ్యుకేటింగ్ ఫర్ నేషన్ డెవలప్మెంట్ (ట్రెండ్)" నిర్వహించారు. ముఖ్య అతిథులు గా ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్స్ టీచర్ ఎం.ఎల్.సి. షేక్ సాబ్జీ, ఏలూరు డీఈవో, పి.శ్యాంసుందర్, స్పందనఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డా. ఇదాఈడా శామ్యూల్ రెడ్డి, మరియు స్పందనఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నేషనల్ సెక్రటరీ. సాయిరామకృష్ణ, పులుగు కిషోర్ కుమార్, జానకిరామ్, వి.వి.వి. ప్రసాద్ లు పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్, . యన్. కళాశాల డీన్ డా. గంధం రామ కృష్ణ కు "గురు స్పందన పురస్కార్-2023" అవార్డు తో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు సీతారామపురం స్వర్ణాంధ్ర ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎం.బి.ఎ. విభాగం ప్రొఫెసర్ ఎన్.జి.ఎస్. ప్రసాద్ మరియు వై. యన్. కళాశాల తెలుగు విభాగం లెక్చరర్ ఎస్. యకోబ్ ను సత్కరించడం జరిగింది. వీరు నిర్వహించిన ట్రెండ్ కార్యక్రమానికి కృష్ణ, ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్స్ నుండి ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ వై. యన్. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు, పాలకవర్గం సభ్యులు, ప్రిన్సిపాల్ మరియు కళాశాల అధ్యాపకులు,



గురు స్పందన పురస్కార్-2023 అవార్డు గ్రహీతలైన కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ మరియు ఎస్. యకోబ్ లను అభినందించారు.

## స్కేటింగ్ లో రెండు గోల్డ్ మెడల్స్



ప్రభాతవార్త నర్సాపురం: విశాఖపట్నంలో విశాఖపట్నం డిస్ట్రిక్ట్ రోలార్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన విశాఖపట్నం డిస్ట్రిక్ట్ ఇంటర్ క్లబ్ రోలార్ స్కేటింగ్ ఛాంపియన్ షిఫ్ 2023 మెడల్ డిస్ట్రిబ్యూషన్ వేడుకలు రసవత్తరంగా జరిగాయి. స్కేటింగ్ క్లాసిక్ పోటీలో ప్రథమ బహుమతిని, రోలర్ స్కేటింగ్ స్పీడ్ లో ద్వితీయ బహుమతిని నరసాపురం పట్టణానికి చెందిన సమయమంతుల సర్వేశ్వరరావు మనవడు హేవిష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సాధించాడు. హేవీష్ కు జాయింట్ కమిషనర్ వి రవీంద్ర గోల్డ్ మెడల్స్ అందజేసి అభినందించారు.





## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం..


### వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకం లో 3 వేల 500 కి పైగానే వ్యాధులకు ఉచితంగా వైద్యం...

భీమవరం అక్టోబర్ 29 ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులు బొల్లం శ్రీను, గుబ్బల భార్గవి, పెంటకోట రాంబాబు లకు మూడు లక్షల 60 వేలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించారని ,తిరిగి నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతపై అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు .ముఖ్యంగా వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకములో 3 వేల500 కి పైగానే వ్యాధులకు ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం అందించే విధంగా పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య సేవలు మన రాష్ట్రంలో ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రి లతో పాటుగా ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేట్ ఆసుపత్రిల లో కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్య భద్రతకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కరోనా సమయములో కూడా కరోనా వ్యాధికి వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలోకి రాని వ్యాధులకు సైతం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు విడుదల చేసి వైద్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. అయితే వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్న వ్యాధులకు సంబంధించి కార్పొరేట్ ఆసుపత్రులలో పూర్తి వివరాలు తెలుసుకోవాలని, లేదంటే ఒక్కొక్క కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యం ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా వైద్య సేవలు అందించాల్సి ఉన్నప్పటికీ, ఆ సేవలు ఆరోగ్యశ్రీ పథకంలో లేవని డబ్బులు కడితేనే వైద్యం చేస్తామని కూడా మోసం చేసే ఆసుపత్రిలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ విషయంలో ప్రజలు వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కలిగిన కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లినప్పుడు అక్కడున్న ఆరోగ్య మిత్రలను కలుసుకొని ఆరోగ్య శ్రీ పథకంలో ఏ ఏ వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయెూ తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తోట భోగయ్య, కొనితివాడ గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు శ్రీనివాసరాజు, కొట్టి కుటుంబరావు, బుంగ ప్రహధుడు, సమతం ఉమా తదితరులు పాల్గొన్నారు.



## విద్యావంతులకు నిలయం జొన్నవారిగూడెం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ పరిధి జొన్నవారిగూడెం ఎస్సీపేట విద్యావంతులకు నిలయమని టీడీపీ యువ నాయకుడు అనిల్ బొమ్మాజీ అన్నారు. జొన్నవారిగూడెంలో ఐఆర్ఎస్కు ఎంపికైన యాళ్ల సాగర్బాబును ఆదివారం బొమ్మాజీ అనిల్కుమార్, అతని గృహానికి వెళ్ళి అభినందించి, సత్కరించారు. సాగర్బాబు మరెన్నో ఉన్నత చదువులు చదివి ఉన్నత అధికారిగా సేవలందించాలని ఆకాంక్షించారు. టీడీపీ జంగారెడ్డిగూడెం నాయకుడు కొండ్రెడ్డి కిషోర్, నాగేశ్వరరావు, తాడువాయి పంచాయతీ వార్డు మెంబర్ వల్లంకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. నిరుపేద కుటుంబ నుంచి సాగర్బాబు ఐఆర్ఎస్కు ఎంపిక కావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని అనిల్ అభినందించారు.



## శ్రీ పెద్దింటి అమ్మవారికి బొర్రా కుటుంబ సభ్యులు బంగారు గొలుసు వితరణ



కైకలూరు అక్టోబర్ 29 (ప్రభాతవార్త) :క మండలంలోని కొల్లేటి కోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారికి మాజెరు గ్రామానికి చెందిన బొర్రా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు బంగారు గొలుసు కార్యనిర్వాహణాధికారి కె. వి. గోపాలరావు కి ఆదివారం అందజేసారు. ఆనంతరం శ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించుకుని బంగారు చైన్ గ్రా. 08. 268 మిల్లి గ్రాములు కానుకగా అందజేశారు.

## అమృత కలశయాత్ర రైల్ ని ప్రారంభించిన బిజెపి అధ్యక్షురాలు పురంధరేశ్వరి

**ప్రభాతవార్త-ఏలూరు :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు 'నా మట్టి-నా దేశం' అమృత కలశ యాత్రలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు సేకరించిన మట్టి కలశాలతో ఢిల్లీ వెళ్తున్న ప్రత్యేక రైలుకు విజయవాడలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు. అమృత కలశ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శ, బిజెపి ఉత్తరాంధ్ర ఇంచార్జ్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిని స్మరించుకుంటూ భావితరాల వారిలో దేశభక్తి పెంపొందించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని మండలాల నుండి 900 మందికి బిజెపి కార్యకర్తలు సేకరించిన మట్టి కలశలను తీసుకొని వెళ్తున్నారని, ఢిల్లీలోని అమృత వనంలో జరిగే కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారన్నారు. ఏలూరు జిల్లా నుండి 40 మంది బిజెపి కార్యకర్తలు ఢిల్లీ వెళు న్నారని గారపాటి చౌదరి తెలిపారు.



## పేద విద్యార్థినికి మానవతా ఆర్థిక సహాయం




పెనుమంట్ర, అక్టోబర్–29, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం మానవత సంస్థ నెలవారి సమావేశంలో ఆదివారం ఎంసీఏ చదువుతున్న పేద విద్యార్థిని కి మానవ స్వచ్ఛంద సేవా సంస్థ పెనుగొండ, పెనుమంట్ర మండలాల తరపున రూ. 15.00/- వేల రూపాయలు ఆర్థిక సహాయం మానవతా సంస్థ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నెలవారి సమావేశంలో ముఖ్య అతిథులుగా స్థానిక మానవతావాదులు, సమాజ సేవకులు వ్యాపారవేత్త వెలగల ఉదయ భాస్కర్ రెడ్డి మరియు బసంతి దేవి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తమిరి రుద్ర సాంబశివరావు లను వారు చేస్తున్న సమాజ సేవలను గుర్తిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజ సేవకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవతా జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి, కోశాధికారి శ్రీనివాసుల మురళీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కర్రి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పడాల జగన్నాథ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ దొంగ జయ దుర్గారావు, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస్ రెడ్డి, మానవతా కమిటీ సభ్యులు గుత్తుల రేవంత్ సాయి, చిర్ల వంశీ రెడ్డి, పూర్వ ప్రెసిడెంట్ కడలి సుబ్రమణ్యం, సత్తి సుబ్బన్న రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు సత్తి వెంకటరెడ్డి, కోణాల నర్సిరెడ్డి, మార్టేరు ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, అడబాల శ్రీనివాస్, పడాల శ్రీనివాస్ రెడ్డి, కే రామకృష్ణ పాల్గొన్నారు.

## బండి ప్రసాద్ మాస్టారుకు గురుస్పందన అవార్డు



పెనుమంట్ర, అక్టోబర్–29, ప్రభాతవార్త: ఆచంట వేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సహాయకులు బండి ప్రసాద్ మాస్టారు గురుస్పందన అవార్డు అందుకున్నారు. స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ అధినేత సామ్యూల్ రెడ్డి విద్యా సామాజిక సేవా రంగాలలో వినూత్న పద్ధతి లో విశేష కృషి చేస్తున్నందుకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందర్, ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, ఎస్ ఈ ఐ ఎఫ్ ఫౌండేషన్ అధినేత శామ్యూల్ రెడ్డి చేతుల మీదగా ఈ అవార్డును ప్రసాద్ అందుకున్నారు.

## నవంబర్-9వ తేదీన హిందూ ధర్మ పాదయాత్ర



పెనుమంట్ర, అక్టోబర్–29, ప్రభాతవార్త: ధర్మ పరిరక్షణార్థం తొమ్మిది హిందూ ధర్మ పాద యాత్రలు (9 దేవాలయముల సందర్శన) ల్లో భాగంగా నవంబర్–09వ తేదీన రెండవ ఆధ్యాత్మికవేత్త తేతలి సుధీర్ రెడ్డి ఆదివారం శ్రీ కనక దుర్గమ్మ గుడి వద్ద నుండి వయా మీదుగా పంజా వేమవరం శ్రీ షిరిడి సాయిబాబా కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంలో పాల్గొన్న వారికి పంజా వేమవరం మధ్యాహ్నం భోజనం దాత సుధీర్ రెడ్డి ఏర్పాటు భక్తులు నవంబర్–08 తేదీ సాయంత్రం 7- చేయించు కోవాలని కోరారు. మరిన్ని హిందూ ధర్మ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పెనుమంట్ర నౌడూరు పద్దాల వెంకమ్మ ఆలయం ఆలయం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు. ఈ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద చేయనున్నారు. ఈ పాదయాత్రలో పాల్గొనే 00 గం. లోపు మీ పేరు నమోదు వివరములకు కె. మోహన్ రెడ్డి–96668 35555, యస్. రామిరెడ్డి–94935 22228, జె. శ్రీనివాస రాజు–99596 96403 అను నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పోలీస్, ప్రజలు అనుసంధానంగా వుండాలి



భీమవరం అక్టోబర్ 29 ప్రభాతవార్త : పోలీసులకు ప్రజలకు అనుసందంగా ఉండేలా సమాజం ఉండాలని, విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి వాలంటీర్లు సమాజ సేవలో ముందు ఉండాలని భీమవరం ట్రాఫిక్ సిఐ దాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. బిసి హాస్టల్ వార్డెన్ సిహెచ్ రాజు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ సామాజిక కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు పాల్గొంటారని, పోలీసులకు మనం సహకరిస్తే మరింత శాంతి కలుగుతుందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించి మందారం, బంతి, గులాబీ, మామిడి వంటి 12 మొక్కలను నాటమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నాగలక్ష్మి, 30 మంది హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్ళకు గంతలతో తెదేపా నిరసన



కామవరపు కోట, అక్టోబర్ 29, ప్రభాతవార్త. : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేర కామవరపుకోటలో ఆదివారం రాత్రి చింతలపూడి మాజీ ఏఎంసీ చర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చీకటి పాలనుకు నిరసనగా కళ్ళకు గంతలు కట్టి నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట టౌన్ ప్రెసిడెంట్ నూతి రాటాలు కోనేరు బుజ్జి య్య, నెక్కలపు సూర్యనారాయణ, నెక్కలపు గంగాధరరావు, పిల్లలమర్రి వెంకటేశ్వరరావు, కోనేరు జయకృష్ణ, ఒబిళ్ళనేని బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బుకీపై దాడి

వీరవాసరం, ప్రభాతవార్త, అక్టోబర్ 29: క్రికెట్ బుకీ నిర్వహిస్తుండగా దాడులు నిర్వహించి నలుగురుని అదుపులోకి తీసుకోవడం జరిగిందని వీరవాసరం పోలీసులు ఆదివారం తెలిపారు. క్రికెట్ బుకీ నిర్వహిస్తూ సెల్ ఫోన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్నారని సమాచారం మేరకు ఆదివారం సెల్ ఫోన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ప్రాంతంలో దాడులు నిర్వహించడం జరిగింది. క్రికెట్ బుకింగ్ నిర్వహిస్తున్న వీరవాసరం గ్రామానికి చెందిన గమ్మిడి చిట్టిబాబు తో పాటు గా మరో ముగ్గరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుండి టీవీ ,సెల్ ఫోన్ లను ,కొంత నగదును సీజ్ చేయడం జరిగిందని వీరవాసరం పోలీసులు తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి పూర్తి మద్దతు



చాట్రాయి, అక్టోబర్ 29, ప్రభాతవార్త : చాట్రాయి మండలం నరసింహారావు పాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అత్తునూరి సుబ్బారెడ్డి చిన్నం రామకోటయ్య కు పూర్తి పద్ధతులు తెలియజేయగా రామకోటయ్య ఆయననుసన్మానించారు. రామకోటయ్య ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఆయన వెంట నడిచేందుకు నిర్ణయించుకున్నానని సుబ్బారెడ్డి సభ ముఖంగా ప్రజల హర్షధ్వనాల మధ్య తెలియచేశారు. ఈ సందర్భంగా రామకోటయ్య మాట్లాడుతూ తన వెంట నడిచి వచ్చే వారికి అండదండగా ఉంటానని నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఏ ప్రజా ప్రతినిధి వచ్చిన అండగా ఉంటానని నియోజకవర్గ అభివృద్ధికి మీ అందరూ సహాయ సహకారాలు అవసరమని ఆయన కోరారు. ఇప్పటికే చాలామంది తనతో కలిసి నడిచేందుకు ముందుకు వస్తున్నారు అని త్వరలోనే వారందరినీ కలుసుకొని ప్రకటన చేస్తానని చెప్పారు. నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశాలు పూర్తయిన తర్వాత తనతో నడిచి వచ్చే వారి జాబితాన్ని ప్రకటిస్తానని ఆయన వివరించారు.



శ్రీకాకుళం జిల్లా జనసేన – టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ మరియు రాష్ట్ర జనసేన – టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు బొమ్మిడి నాయకర్ గారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు. ప్రభాతవార్త నరసాపురం రూరల్

## శ్రీ బండి ముత్యాల అమ్మావారి ఆలయం భక్తులతో కిటకిట



మొగల్తూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బండిముత్యాలమ్మ ఆవరణలో ఆదివారం భక్తులు తాకిడి నెలకొంది ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు వివిధ జిల్లా లనుండే కాకుండా వివిధ మండల్లాల నుండి భారీ గా తరలివచ్చి ముందుగా అమ్మవారికి పసుపు కుంకుమ పూల్లమాలతో అలంకరించి తమవెంటతీసుకొచ్చిన నైవేద్యం అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తమతమ మొక్కలు తీర్చమని అమ్మవారి దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి ఆసౌకర్యంకలకుండా ఆలయ ఇఒ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కొల్లాటి రామారావు, ఆలయ ఇఒ డి క్రిష్ణంరాజు ఆలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



వీరవాసరం, ప్రభాతవార్త, అక్టోబర్29: వీరవాసరం యునైటెడ్ కాపుసర్వీస్ క్లబ్ మరియు కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు మూడో విడత 50 కుట్టుమిషన్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండా రామకృష్ణ ,కాపు క్లబ్ ఇంటర్నేషనల్ డాక్టర్ ముచ్చర్ల సంజీవ్ మాట్లాడుతూ కాపుల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కావడానికి కొరకు ఈ కుట్టు మిషన్ల పంపిణీ దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు, యునైటెడ్ కాపు క్లబ్ నాయకులు రావూరి అప్పారావు, పోకల రాము, ఉండవల్లి రమేష్ నాయుడు, గాది ఆంజనేయులు, అడ్డాల రాము, యర్రంశెట్టి వెంకటరత్నం, జవ్వాది దాసరది శ్రీనివాస్, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ, వనిత క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి లక్ష్మీ కళ్యాణి, సెక్రటరీ కామిశెట్టి విజయలక్ష్మి, సభ్యులు కుంచె వేణు రాంబాబు, నాగమణి, గొర్రె సులోచన, యాళ్ళబండి అనసూయ, మోటుపల్లి రాజేశ్వరి, గుండా వెంకటరమణ, గోదాసి రాంబాబు, కట్టా ప్రసాదు, నక్కా శివశంకర్, బృందావనం నాగేంద్ర, గ్రంధి రత్న కిషోర్, గునిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పేరుపాలెం బీచ్ లో పర్యాటకులు కళకళ



మొగల్తూరు అక్టోబర్ 29ప్రభాత వార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు బీచ్ ఆవరణలో కళకళలాడారు పర్యాటకులు తూర్పుగోదావరి జిల్లా కృష్ణాజిల్లా పశ్చిమగోదావరి జిల్లాల నుంచి విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారస్తులు సెలవు దినము కావడంతో భారీగా పేరుపాలెం బీచ్ కు తరలివచ్చారు పర్యాటకులు ముందుగా సముద్ర స్నానం చేసి తమకు ఇష్టమైన దేవాలయాలలో అనగా శ్రీ వెంకటేశ్వర స్వామి మేరీ మాత పాండురంగ ఆలయం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం శ్రీ ప్రసన్న ఆంజనేయ ఆలయం మత్స్య నారాయణ స్వామి ఆలయాలను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులుతో కలిసి దర్శించుకున్నారు అనంతరం బీచ్ ఆవరణ లో సరదాగా గడిపారు అనంతరం తమ వెంట తీసుకువచ్చిన తినుబండారాలను కొబ్బరి తోటలను సర్వే తోటలోనూ బంధుమిత్రులు స్నేహితులు కుటుంబ సభ్యులతో కలిసి భుజించారు సముద్రపు కెరటాలలో స్నానం చేస్తూ కేకలు కేరింతల కొడుతూ సముద్ర స్నానం అహ్లాదగా చేశారు పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్థానిక పంచాయతీ వారు రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ వైద్యశాఖ తగు ఏర్పాట్లు చేశారు

## జంగారెడ్డిగూడెంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వారు 2023–24 సీజన్లో రైతులు పండించిన పత్తి పంటకు క్వింటాలు ఒక్కింటికి మీడియం స్టాపిల్‌ను రూ. 6620లకు లాంగ్ స్టాపిల్‌ను రూ. 7020లు చొప్పున కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి రాష్ట్రంలోని అన్ని పత్తి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ళ ప్రారంభిస్తుంది. దీనిలో భాగంగా చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో జంగారెడ్డిగూడెం సబ్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల 30వ తేది నుంచి ప్రారంభించనున్నారు. ఈ మేరకు అదే రోజు నుంచి పత్తి కొనుగోళ్లు జరుగుతాయని చింతలపూడి ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకీరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సీసీఐకు పత్తిని అమ్మకానికి తెచ్చుకొనే ముందుగానే ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ పత్రాలు తీసుకెళ్ళి రైతు భరోసా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకొని టోకెన్స్ పొందిన తర్వాత మాత్రమే రైతులు తమ పత్తి పంటను నాణ్యతా ప్రమాణాలతో తీసుకురావాలని ఆమె సూచించారు. తేమ శాతం 8మాత్రమే ఉండాలన్నారు. ఎనిమిది శాతం కంటే ఎక్కువ ఉంటే ప్రతీ ఒక్క శాతానికి రూ. 55.50లు చొప్పున ధర తగ్గుతుందని, ఇలా 12 శాతం కంటే మించి తేమ ఉన్న పత్తిని సీసీఐ వారు కొనుగోలుకు తీసుకోరని తెలిపారు. జంగారెడ్డిగూడెం సబ్ యార్డుకు పత్తి అమ్మడానికి వచ్చే రైతాంగం సరైన పత్రాలతో వచ్చి పత్తి అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్‌పర్సన్ జానకీరెడ్డి సూచించారు.

## మద్ది దేవస్థానంలో పూజలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో ఉదయం దేవస్థానం సిబ్బంది, అర్చక స్వాములు దేవాలయం పరిసరాలను తిరుమంజన కార్యక్రమం, ఇతర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయాన్ని తెరిచి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## జంగారెడ్డిగూడెం మండల యుటీఎఫ్ నూతన కమిటి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల యుటీఎఫ్ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి ఎంవి. శ్యామ్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడిగా ఎస్‌కే. తడాహికో, ప్రధాన కార్యదర్శిగా టి. రామకృష్ణ, గౌరవాధ్యక్షుడిగా ఎం. మురళీమోహన్, సహాయ అధ్యక్షుడిగా పీవీ. సత్యనారాయణ, ఎన్‌ఎల్. సుజాత, కోశాధికారిగా ఎన్. ఏసురత్నం ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఎ. శ్రీనివాసరావు, కే. సత్యనారాయణ, ఎస్‌కే. మస్తాన్ వలీ, ఎం. రవి, టి. కృషీవరరావు, ఎం. పాపారావు, టి. గంగాముత్యం, కే. జయ, పి. రాణి, అడహక్ కమిటికి సీహెచ్. సుధాకర్‌రెడ్డి, కే. కృష్ణ, జె. సత్యనారాయణ, ఎస్. మధుసూదనరావు, ఎన్. నిర్మల కుమారి, ఎం. డి. షాదిక్, ఎనిమిది మ ంది జిల్లా కౌన్సిలర్లతో పాటు 40 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పడిందని ఎన్నికల అధికారి శ్యామ్‌బాబు తెలిపారు.

## బ్రాహ్మణులకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అన్ని రాజకీయ పార్టీలు బ్రాహ్మణులకు సముచిత స్థాణం కల్పించి, వారి అభివృద్ధికి కృషి చేయాలని ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు చిలుకూరి సాయిబాబు అన్నారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలోని ఆయన నివాసంలో ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ బ్రాహ్మణులు అందరూ పార్టీలకతీతంగా ఐక్యతతో సాగాలని పిలుపునిచ్చారు. కార్తీక వన సమారాధన ఈ ఏడాది ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా డిసెంబరు 3 తేదిన స్థానిక ఏలూరు రోడ్డులోని షిర్డి సాయిబాబా స్తూపం ఎదురుగా ఉన్న పర్వతం తులసీరావు మామిడి తోటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అందరూ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు వెలివెల పెద్దిరాజు, కోశాధికారి ఈరంకి రవి, మహిళా కార్యవర్గ సభ్యురాలు మదనంబెడు, కృష్ణప్రియ, మీడియా అడ్వయిజర్ లంక నాగకుమార్,రెవెన్యూ అడ్వయిజర్ సమయంత్రి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలను పరిశీలించిన డీపీవో



బుట్టాయగూడెం, అక్టోబరు 29, ప్రభాతవార్త : స్వమిత్వ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని డీపీవో శ్రీనివాస విశ్వనాథ్ సిబ్బందికి ఆదేశించారు. ఆదివారం బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం పంచాయతీ కార్యాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ ఈ సందర్భంగా డీపీవో శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో పెదవేగి, పెదపాడు, భీమడోలు, ఏలూరు, ఉంగుటూరు, పోలవరం, చాట్రాయి తదితర మ ండల ప్రగతి స్వమిత్వలో అంతగా బాగోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వమిత్వ సర్వే ద్వారా ప్రజలకు ఎంతో మేలని, ప్రభుత్వ ప్రధాన అజెండా అంశమైన స్వమిత్వ సర్వేని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో గడువు లోపు పూర్తి చేస్తామని డీపీవో శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు.

## అవినీతి పరుడు ఎవరనేది ప్రజలందరికీ తెలుసు...!



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం వేదికగా సీఎం జగన్మోహన్‌రెడ్డిని అవినీతిపరుడని లోకేశ్ వ్యాఖ్యానించాడని, ఇప్పుడు ఎవరు అవినీతిపరుడో ప్రజలందరికీ తెలుసునని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా విమర్శించారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు తాను 300కోట్లు అవినీతి చెయ్యలేదని ఎప్పుడైనా చెప్పాడా ? అని ప్రశ్నించారు. అన్యాయంగా సీఐడీ అరెస్టు చేశారని చెబుతున్నారే తప్ప, తప్పు చేయలేదనడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 99 హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతీ పేదవాడికి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. హామీలన్నీ నెరవేర్చినా కొత్త పథకాలు తీసుకొస్తూనే ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల యుద్ధానికి తాను రెడీ అని సవాల్ చేశారు.

## నూజివీడు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం



మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య (ఆరుగొలను పేట), చాట్రాయి, అక్టోబర్ 29, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగేం దుకు సన్నద్ధం అయినట్లు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య అన్నారు. చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామంలో ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయగా జనార్ధనవరం ఆరుగొలను పేట గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. చిన్నం రామకోటయ్య జిందాబాద్, రామకోటయ్య నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఆరుగొలను పేట గ్రామంలో పునర్నిర్మాణం చేస్తున్న లక్ష్మమ్మ అంకమ్మ ఆలయాల దగ్గరికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అమ్మవారి దర్శనం చేసుకుని ఆలయ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ తాను 2009లో ఎమ్మెల్యేగా విజయం సాధించానని గ్రామాలలో అభివృద్ధికి తన వంతు కృషి చేశానని చెప్పారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగా తాను ప్రతిపక్షంలో ఉన్నానని అయినప్పటికీ సమస్యల పరిష్కార విషయంలో ఎక్కడా వెనుకంజ వేయలేదని చెప్పారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి మహానేత మృతి చెందటం రాష్ట్రానికి ముఖ్యమంత్రులు మారటం గందరగోళ వాతావరణం కలిగిందని చెప్పారు. ఐదేళ్లలో ఎన్నో సమస్యలు పరిష్కారం చేశానని ఈ విషయం మీకు అందరికీ తెలిసిందేనని చెప్పారు. నందు వల్లే తిరిగి 2024 లో నూజివీడు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నానని అయితే రెండు ప్రధాన పార్టీల్లో అభ్యర్థులు పోటీకి ఉన్నందున తనుకు ఏ పార్టీ అయినా అవకాశం ఇస్తే పోటీకి సిద్ధమని లేని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు. తన హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజెప్పాలని ఆలోచనతోనే ఆత్మీయ సమావేశాలను అన్ని మండలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆరుగొలనుపేటకు చెందిన పుచ్చకాయ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ చిన్నం రామకోటయ్య వల్లే ఆరుగొలను పేట అభివృద్ధి చెందిందని నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చిన్నం రామకోటయ్య మరొకసారి ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు. అదే గ్రామానికి చెందిన ఇజ్జి గాని సాంబయ్య మాట్లాడుతూ ఆరుగొలను పేటలో సుమారు 50 లక్షలతో అభివృద్ధి పనులు చేశారని బురదమయంగా ఉన్న ప్రధాన రహదారిని సిమెంట్ రోడ్డు గా మార్చి ఆరుగొలను పేట రూపురేఖలు మార్చిన ఘనత రామకోటయ్యకే దక్కుతుందని ఆయన పోటీ చేస్తే ఆయనకే పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా విజయవంతం చేసిన ఆరుగొలను పేట జనార్ధన వరం గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని మీ అందరికీ రుణపడి ఉంటానని నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రామకోటయ్య చెప్పారు.

## అన్న కాంటీన్ వద్ద 411వ రోజు అన్నదానం

అత్తిలి – అక్టోబర్29( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నకాంటీన్ 411 వ రోజు కు చేరుకుంది. గూనుపూడి నరేష్ దుర్గాభవాని దంపతుల కుమార్తె ఖ్యాతిశ్రీ పుట్టిన రోజు సందర్భంగా అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి, పోలిశెట్టి రంగారావు, బోడపాటి సూర్యచంద్రరావు , దాసరి నాగరాజు , వర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తణుకు లో ఆర్టీసీ కార్మికుల నిరసన



అత్తిలి – అక్టోబర్ 29( ప్రభాత వార్త ): కావలి లో ఆర్టీసీ డ్రైవర్ పై దాడికి నిరసనగా తణుకు ఆర్టీసీ డిపో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైవర్ పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.డి .ఆలీ , ఎన్ ఎం యూ కు చెందిన డిపో కార్యదర్శి బివిఎస్ ఎన్ సుబ్బారావు ఎంప్లాయిస్ యూనియన్ కు చెందిన టి .శ్రీనివాస్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యదర్శి టీవీఎస్ మూర్తి ప్రసాద్ దుర్గారావు ఎల్. ఎన్ రావు రసూల్ సాంబ ఎన్ ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా డిప్లమా ఇంజినీర్ల సంఘం ఎన్నిక




అత్తిలి – అక్టోబర్ 29( ప్రభాత వార్త ): పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లా నూతన కార్యవర్గ సమావేశం తణుకు ఎన్ జి ఓ హోమ్ లో జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా కార్యవర్గం ఎన్నికలో జిల్లా అధ్యక్షులు గా కే.శామ్యూల్ ని, జిల్లా ఉపాధ్యక్షులు గా బి.కృష్ణమోహన్, జనరల్ సెక్రటరీ గా డి.విశ్వనాధరాజు ని, ఫైనాన్స్ సెక్రటరీ గా పి. చక్రధర్ ని, ఆర్గనైసింగ్ సెక్రటరీ గా పి. సూర్యనారాయణ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర ఆర్థిక సెక్రటరీ ఎస్. మురళీకృష్ణ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కె. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సహాయం



అత్తిలి – అక్టోబర్ 29( ప్రభాత వార్త ):మానవత – అత్తిలి మండల యూనిట్ సమావేశం అత్తిలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నందు బోడపాటి సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగింది. తీవ్ర అనారోగ్యం,ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న కొమ్మర గ్రామస్థులు వేగి పెద్దిరాజు, ధనలక్ష్మీ దంపతులకు 10 వేలు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన అత్తిలి పట్టణ శివాలయ అర్చకులు కె.శ్రీనివాసులు కి వైద్య ఖర్చులకు 5 వేలు అందచేశారు. ఈ సమావేశానికి అత్తిలి సోసైటీ అధ్యక్షులు పైబోయిన



సత్యనారాయణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ – అత్తిలి కార్యదర్శి ముక్కు సత్యనారాయణ,అత్తిలి మానవత కార్యదర్శి కొరిపల్లి హరి, కో–ఛైర్మన్లు తోట వెంకట సుబ్బారావు, కంకటాల నాగ వెంకట సత్యనారాయణ , మానవతామూర్తులు కొరిపల్లి విజయకుమార్ ,జి.వై.వి. రమణ, ముదునూరి బాలకృష్ణంరాజు, ఆకుల ఆంజనేయులు, కోడి కృష్ణారావు,అలబాని అప్పారావు అత్తిలి పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన



అత్తిలి – అక్టోబర్ 29( ప్రభాత వార్త ): చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని చంద్రబాబు నాయుడు కి మద్దతుగా నిజం గెలవాలి అని గట్టిగా నినాదాలుఇచ్చారు. .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీకటిపాలనకు కళ్ళు తెరిపిద్దాం

### - తోట సీతారామలక్ష్మి.

భీమవరం అక్టోబర్ 29 ప్రభాతవార్త :టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం పట్టణం తహసిల్దార్ సెంటర్ గాంధీబొమ్మ వద్ద నల్లరిబ్బన్నులు కళ్ళకు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ ప.గో.జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుతో తెలుగు రాష్ట్ర ప్రజలు ఆందోళనలు అనేక నిరసనలు తెలుపుతున్న జగన్ ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తున్నందున చీకటి పాలనకు కళ్ళు తెరిపిద్దాంమని పిలుపునిచ్చారు.టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ కేసులలో జైలులో పెట్టి ఆయన ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తున్న ఈప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతూ జగన్ ను గద్దె దింపడం ఖాయమని తెలిపారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు కోళ్ల నాగేశ్వరరావు వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జగనాసూర చీకటి పాలనకు విముక్తి కలగాలని కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నామని వైసీపీ ప్రభుత్వ పాలనకు జనసేనతో కలిపి చమరగీతం పాడనున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో



భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు నాయకులు ఎద్దు ఏసుపాదం ఎండి నౌషాద్ మైలాబత్తుల ఐజాక్ బాబు గంట త్రిమూర్తులు బొక్క సూరిబాబు జంపన ధనరాజ్ చల్లబోయిన సుబ్బారావు పంతం వెంకటసతీష్ ముద్దుల రాము పడమట సోమేశ్వరరావు చల్లబోయిన కిరణ్ కుమార్ పాల శ్రీరామదాస్ లంకి చిన్ని మద్దుల మావుళ్ళయ్య నేదునూరి గంగాధర్ తిలక్ దొంగ వెంకటేశ్వరరావు చింతపల్లి బాలాజీ పామర్తి వెంకటరామయ్య కటికల పల్లారావు భూపతిరాజు బుజ్జిరాజు ఎస్కే రబ్బాని నల్లం గంగాధర్ యర్రబాబు మాకిరెడ్డి శివ కంభంపాటి బాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో నిమ్మల నిరసన



ప్రభాతవార్త పాలకొల్లు : చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను పాలకొల్లు లో నిరసిస్తూ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిజం గెలవాలి అనే అంశంపై సభ జరిపారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామానాయుడు ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు నిరాధారమైన ఆరోపణలతో చంద్రబాబును అక్రమంగా నిర్బంధించి విడుదల చేయడం లేదని ముఖ్యమంత్రి పూర్తి బాధ్యులని రామానాయుడు విమర్శించారు బొమ్మల సెంటర్లో 47 వా రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.



## నిజం గెలవాలంటూ కైకలూరు టిడిపి నేతలు నిరసన

కైకలూరు అక్టోబర్ 29 (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు కైకలూరు పట్టణ పార్టీ అధ్యక్షులు జానీ ఆధ్వర్యంలో పిజెఎస్ మాల్యాద్రి షాపు వద్ద నిజం గెలవాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకుని నిజం గెలవాలి– సైకో పోవాలి– సైకిల్ రావాలి, వైసీపీ దుర్మార్గ పాలన నశించాలి అని నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర యాదవ సాధికారిక కార్యదర్శి తలారి రాజేష్, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ బాషీద్, చక్కా పూర్ణ, ఇదా వెంకట్ స్వామి, ఆగొల్లు బలే స్వామి, కనిశెట్టి శ్యాము, వార్డు సభ్యుడు మంచికంటి వాసు, అట్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## దువ్వలో 4వ రోజు బాబుతో నేను కార్యక్రమం



అత్తిలి – అక్టోబర్ 29( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు మండలం దువ్వ గ్రామంలో 4వ రోజు ఇంటింటికి వెళ్తూ "బాబుతో నేను" కరపత్రాలను పంచుతూ బాబు పై పెట్టిన కేసుల్లో నిజనిజాలను వివరిస్తూ బాబు కి మద్దతు తెలియచేయాలని కోరారు. ఎటువంటి అవినీతి చేయకుండా ఆధారాలు లేకుండా 51 రోజులుగా జ్యుడీషియల్ రిమాండ్ లో పెట్టి చంద్రబాబు నాయుడు ఆరోగ్య సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకోకుండాఅనేక ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. దువ్వ గ్రామంలో కడియం వారి వీధిలో ఉన్నభూపతి రాజు మంచినీటి చెరువు పరిస్థితి కనీసం మంచినీళ్లు తాగడానికి పనికి రానటువంటివిగా తయారైనా ఎటువంటి చర్య తీసుకోలేదని విమర్శించారు . ఈరోజు పారిశుధ్యం కూడా సక్రమంగా లేదని ఎక్కడకక్కడ పెద్ద ఎత్తున చెత్తంతా పేరుకుపోయి దోమల సమస్య ఎక్కువైపోయిందని అన్నారు. జగనన్న కాలనీలతో పెద్ద ఎత్తున దోపిడీ చేశారని ఇళ్ల స్థలాలు సేకరణలో రైతుల దగ్గర తక్కువ ధర కు కొని ఎక్కువ ధరకు ప్రభుత్వానికి అమ్మకున్నారని, ఇళ్ల స్థలాల పూడిక



పేరుతో జరిగినటువంటి దోపిడీ జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ, తెలుగుదేశం పార్టీ నర్సాపురం పార్లమెంటు అధ్యక్షులు బసవ రామకృష్ణ, కాకి రాముడు,రాష్ట్ర SC సెల్ల సాదే శామ్యూల్ రాజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దిడ్ల రవి, కొడమంచిలి ఆశీర్వాదం, కోటి, తానేటి సుధాకర్ దువ్వ గ్రామ నాయకులుఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనందంకు అండగా ఉంటా

### - జీవితకాలం మందులు ఇస్తానని హామీ ఇచ్చిన రామకోటయ్య

చాట్రాయి, అక్టోబర్ 29, ప్రభాతవార్త : దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నా కొమ్ము ఆనందంకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య హామీ ఇచ్చారు. మందులిచ్చి బతికించండి మహా ప్రభువు అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటా స్పందనలో అర్జీ ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో ప్రభాతవార్త ప్రభుత్వ విధానాన్ని ఎండ కడుతూ వార్త ప్రచురించింది. దీనిపై స్పందించిన రామకోటయ్య ఆనందంలో ఆరుగొలను పేట రావలసిందిగా కబురు పంపారు. అతను ఆరోగ్య పరిస్థితిని గమనించిన రామకోటయ్య తనకు ప్రతినెల మందులకు ఎంత



ఖర్చైనా తానే భరించి పంపిస్తానని హామీ ఇచ్చారు. తనకు మందులకు నెలకు 8000 ఖర్చు అవుతున్నాయని ఆనందం చెప్పగా ఖర్చు ఎంత అయినా వెనుకడే ప్రసక్తే లేదని జీవితకాలం తాను భరించడానికి సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. దీంతో ఆనందం హర్షం వ్యక్తం చేస్తూ జీవితాంతం తనకు రుణపడి ఉంటానని మీ మేలు జన్మలో మర్చిపోనని అలింగనం చేసుకున్నారు. ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వారిని ఆదుకోవడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన చెప్పారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ పేదవాడి జీవితాలు మెరుగుపడలేదని దీనికి కారణం చిత్తశుద్ధి లేని నాయకులేనని స్పష్టం చేశారు.

## అధికార పార్టీని టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా ఎదుర్కోవాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రజాస్వామ్యాన్ని మంట గలిపి, ప్రజానాయకుడు చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసి, తెలుగుదేశం పార్టీని అణగదొక్కాలని చూస్తున్న అధికార పార్టీ వైసీపీని టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా ఎదుర్కోవాలని జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎం.పీ మాగంటి బాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆలపాటి గంగా భవానీ కళ్యాణ మండపంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కోళ్ళ నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీనీ ప్రత్యక్షంగా ఎదుర్కోలేని వైసీపీ దొంగ ఓట్లతో గెలవాలని చూస్తుందని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, నాయకులు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, ఆకుమర్తి రామారావు, బొమ్మాజీ అనిల్, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, గరిమెళ్ళ చలపతిరావు, జగ్గవరపు ముత్తారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, పాతూరి అంబేద్కర్, పగడం సౌభాగ్యవతి, తూటికుంట రాము, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, గరిమెళ్ళ చలపతిరావు, షేక్ ముస్తఫా, పెనుమర్తి రామ్‌కుమార్, నాలుగు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైద్య ఉద్యోగుల అకుంఠితదీక్ష, కృషితో...

### విజయపథంలో జగనన్న ఆరోగ్య సురక్ష!

భీమవరం అక్టోబర్ 29 ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం..వైద్య ఆరోగ్యశాఖ చరిత్రలోనే ఓ సంచలనం... కేవలం 21 రోజుల వ్యవధిలోనే 6.50 కోట్ల మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవల్లో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు దూసుకుపోతూ సరికొత్త రికార్డును సృష్టిస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి.. నాడు కోవిడ్ సేవల్లో కానీ, నేడు ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం కోసం కానీ వైద్య ఉద్యోగులు సైనికుల్లా పనిచేసి అకుంఠిత దీక్షతో తమ సమర్థతను చాటుతూనే వున్నారు. ఇదే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీ.వి.వి.ప్రసాద్ ఆదివారం "వార్త" ప్రతినిధితో మాట్లాడుతూ పలు వివరాలను తెలియజేశారు. సురక్ష కార్యక్రమంలో బాగంగా ప్రజారోగ్య పరిరక్షణ కోసం వైద్య ఉద్యోగులు ప్రజల చెంతకే గడప గడపకూ వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు ఆరా తీస్తున్నారు. బీపీ, షుగర్ తో పాటు ఉచితంగా ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రజలకు ముఖ్యంగా పేదోళ్ల పాలిట వరంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందంటే ఎంతమాత్రం అతిశయోక్తికాదు. గత నెల 30 న రాష్ట్ర వ్యాప్తంగా 10,032 సచివాలయాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 12,457 వైద్య శిబిరాలను నిర్వహించి 54 లక్షల మందికి పైగానే ఉచితంగా వైద్య సేవలు అందించారు. అదేవిదంగా 6 కోట్ల 35 లక్షల 78 వేల 622 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆరంభంలో వైద్య ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి వారికి ఆరోగ్య పరీక్షలు అనారోగ్య సమస్యలున్న వారిని గుర్తించి వారిని సురక్ష శిబిరానికి వచ్చిన స్పెషలిస్ట్ వైద్యులతో ఉచితంగా వైద్యం అందించడం, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. కార్యక్రమం ప్రారంభించిన నెల రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు రికార్డు స్థాయిలో వైద్య సేవలు, సలహాలు అందుకున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో గ్రామ గ్రామానా ప్రతీ పేదోడి ఆరోగ్యానికి భరోసా కల్పించే అద్భుత కార్యక్రమ రూపకర్త, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రతీ ఒక్కరూ కృతజ్ఞతా పూర్వకంగా అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఎంతో ప్రజాదరణ పొందుతూ జరుగుతున్న ఇంతటి మహత్కార్యంలో తమ వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తూ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు అందరి మన్ననలు అందుకుంటున్నారు. ప్రజారోగ్యం కోసం అహర్నిశలూ అకుంఠితదీక్షతో పనిచేస్తున్న వైద్య ఉద్యోగుల కృషిని



ప్రభుత్వం సైతం గుర్తించి వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తే వారు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జి.వి.వి.ప్రసాద్ కోరారు.

## అమరులైన పోలీసులను స్మరించుకోవాల్సిన అవసరం ఉంది : ఏఎస్పి భాస్కర్

ప్రభాతవార్త–ఏలూరు : విధి నిర్వహణలో అమరులైన పోలీసులు స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏలూరు జిల్లా ఏఎస్పీ ఎంజెవి.భాస్కర రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలపై శనివారం ఏలూరు అమీనాపేటలో ఉన్న సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూలు ఆవరణలో గల కళ్యాణ మండపంలో మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ఏఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజాసేవలో ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అధికారులను గుర్తు చేసుకుంటూ ఈ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తాన్ని అందించడం ద్వారా వారికి ప్రాణదానం చేసిన వారవుతారని, ఆపదలో ఉన్న మహిళలు, రోడ్డు ప్రమాదాలలో గురైనటువంటి వారికి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అందించే నిమిత్తం ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానాన్ని అందించి ఎదుటివారికి ప్రాణదానం చేయాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరంలో ఏలూరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, ఆదిత్య కాలేజ్ విద్యార్థులు, ఏలూరు ఆటో యూనియన్ సభ్యులు సుమారు 250 మంది వరకు తమ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, ఏలూరు వన్ టౌన్ ఎస్సై లక్ష్మణ్ బాబు, ఏలూరు రూరల్ ఎస్సై రాజారెడ్డికి విద్యార్థులకు ఆటో యూనియన్ సభ్యులతో శీతల పానీయం, పళ్ళు అందజేసి అభినందించారు. ఈ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తూ పోలీస్ సిబ్బందికీ మరియు కుటుంబాల వారికి మెడికల్ చెక్ అప్ లను నిర్వహించిన ఆశ్రమ హాస్పిటల్ యాజమాన్యం సంబంధించిన డాక్టర్లు పోలీస్ సిబ్బందికి మరియు పోలీస్ కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి దానికి కావాల్సిన మందులు అందజేసి తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్.శేఖర్, ఏలూరు పోలీస్ యూనిట్ డాక్టర్ జి.శ్రావణ్ కుమార్, ఏలూరు రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు అర్ఎస్వికె.వర ప్రసాద్, సర్వజన ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పి పావని, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, పిఆర్ఒ కెవి.రమణ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి బ్లడ్ సెంటర్ వైద్యులు ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ టి.మౌనిష, డాక్టర్ పి.రామయ్య పిజి జనరల్ మెడిసిన్, డాక్టర్ శశిరేఖ, డాక్టర్ శ్యామ్ కుమార్ పీడియాట్రిక్, డాక్టర్ వై.రామయ్య డాక్టర్ లిల్లీ ఓబిజివై,



డాక్టర్ డి.హరికృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.పార్థిక్, ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు ఏఆర్ డిఎస్పీ కృష్ణంరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ బి.అది ప్రసాద్, ఏఆర్ అర్ఐ పవన్ కుమార్, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.రాజ శేఖర్, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ, ఏలూరు వన్ టౌన్ ఎస్ఐ లక్ష్మణ్ బాబు, టూ టౌన్ ఎస్ఐ శుభ శేఖర్, ఏలూరు రూరల్ ఎస్సై రాజ రెడ్డి, పోలీస్ అధికార్లు సంఘం అధ్యక్షుడు నాగేశ్వర రావు, పోలీస్ సిబ్బంది పోలీస్ అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు అన్యాయం

నూజివీడు ప్రభాతవార్త– టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టు కు నిరసనగా ఆదివారం రాత్రి న్యాయం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "న్యాయం గెలవాలి" కార్యక్రమం కొనసాగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సుదీర్ఘముగా ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కి ఎంతగానో కృషి చేశారని, ప్రజల అభివృద్ధి కొరకు పరితపించే వారని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిష్పక్షపాతంగా అమలు చేసిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్నారు. డ్వాక్రా సంఘాలు ద్వారా తెలుగింటి ఆడపడుచులకు ఆర్థిక స్వావలంబన చేకూర్చిన మహనీయుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమే ఈ అక్రమ అరెస్టు చేశారని అన్నారు. అనంతరం మహిళలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన చేశారు. కార్యక్రమం లో ఎంపీటీసీ మరీదు శివనాగామణి , మాజీ ఎంపీటీసీ లావు ప్రసాద్ మరీదు చెన్నకేశవ రావు, వీనిగళ్ళ సాంబశివరావు రాష్ట్ర BC సెల్ సెక్రటరీ బూడిపూడి శ్రీనివాసరావు , కొన్న%శీ%గుంట రమేష్ ,లావు మురళి మోహన్ , వైస్ సర్పంచ్ ముల్లంగి మోషే ,వార్డు సభ్యులు ఓలివేటి శ్రీనివాసరావు , కంబంపాటి ఉషారాణి ,కొణతం సాంబశివరావు , గ్రామ నాయకులు మొవ్వ శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.



# మొటిమలకు కారణం



అద్దంలో చూసుకున్నప్పుడు ఓ మొటిమ కనిపిస్తే చాలు.. విలవిల్లాడిపోతాం. తగ్గించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తాం. అయితే వయసు, హార్మోన్ల ప్రభావంతో పాటు మొటిమలు రావడానికి ఇతరత్రా వివిధ కారణాలు ఉండచ్చంటున్నారు నిపుణులు.

- అదే పనిగా ఫోన్‌ని మనం చెంపలకు ఆనించి మాట్లాడుతున్నప్పుడు ఫోన్ తెరపై ఉండే బ్యాక్టీరియా ముఖ చర్మంలోకి చేరుతుందట. దాంతో కూడా మొటిమలు వచ్చే అవకాశం ఉందట. కాబట్టి తరచూ ఫోన్ తెరను శుభ్రం చేస్తూ ఉండాలి. అలాగే ఎక్కువసార్లు మాట్లాడాల్సి వస్తే.. ఇయర్ ఫోన్లు వాడడం మంచిది.
- విటమిన్‘డి’ లోపం ఉన్నా కూడా మొటిమల సమస్య మొదలు కావచ్చు. అందుకే వైద్యుల సలహా మేరకు తగినన్ని పోషకాలు, సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా ఈ సమస్యని అదుపులో ఉంచుకోవచ్చు.
- కాఫీ.. చర్మంలోని పిహెచ్ సమతుల్యతని దెబ్బతీస్తుంది. అందుకే దీనికి బదులుగా గ్రీన్ టీ, మంచి నీళ్ల ఎక్కువగా తాగడం ఉత్తమం.
- మనం వాడే కొన్ని రకాల క్రీమ్స్ చర్మంలో జిడ్డును ఇంకా పెంచుతాయి. క్రమంగా అది మొటిమలకు దారితీస్తుందని మరవకూడదు.
- బలంగా రుద్దితే చర్మంపై చేరిన మృతకణాలు పోయి.. ముఖం బాగా శుభ్రపడుతుందనుకుంటారు కొందరు. కానీ అది పొరపాటు. చర్మాన్ని ఎప్పుడూ సున్నితంగా రుద్ది, కడగాల్సి ఉంటుంది. ❑

# దేశంలోనే తొలి బధిర మహిళా అడ్వకేట్ !



భారతదేశ తొలి బధిర మహిళా అడ్వకేట్ సారా సన్నీ తాజాగా సుప్రీం కోర్టులో సైన్ లాంగ్వేజ్‌లో వాదన వినిపించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎదుట ఇంటర్‌ప్రెటర్ సహాయంతో ఆమె తన వాదనలు వినిపించి ప్రశంసలు పొందింది. ఇలాంటిది చాలా మునుపే జరగాలి. ఆలస్యం చేశాం అని జస్టిస్ చంద్రచూడ్ సారా సన్నీని ఉద్దేశించి అన్నారు. సారా పరిచయం.

సెప్టెంబర్ 22 సుప్రీం కోర్టు కేసు నంబర్ పిలువగానే నల్లగౌనులో అడ్వకేట్ సారా సన్ని తన ఇంట్రప్రేటర్ సౌరవ్ రాయ్ చౌదరితో కోర్టు హాల్లోకి ప్రవేశించింది. ధర్మాసన్నంలో సాక్షాత్తు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఉన్నారు. దివ్యాంగుల హక్కుల కోసం జావేద్ ఆబిది ఫౌండేషన్ వారు వేసిన ఆ కేసులో ఫౌండేషన్ తరపున సారా వాదనలు మొదలెట్టింది. వెంటనే కోర్టు హాలు సైలెంట్ అయ్యింది. ఎందుకంటే సారా సైన్ లాంగ్వేజ్ ద్వారా తన వాదనలు వినిపిస్తుంటే వాటిని అంతే వేగంగా ఇంట్రప్రేటర్ కోర్టుకు విన్నవిస్తున్నాడు. అలాగే కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్‌ను సైన్ లాంగ్వేజ్ ద్వారా సారాకు తెలియచేసి బదులుగా సారా సమాధానాన్ని కోర్టుకు చెబుతున్నాడు. సుప్రీంకోర్టులో మొదటిసారిగా ఇలా ఒక ఒక బధిర అడ్వకేట్ మౌన వాదన వినిపించింది. దీనిని చూసిన జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికైనా ఇది సాధ్యమైంది.. ఎప్పుడో జరగాల్సింది అన్నారు. కోర్టులో ఉన్న అడ్వకేట్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సారాను, ఇంట్ర ప్రెటర్‌ను మెచ్చుకున్నారు. కేసు తదుపరి విచారణకు వాయిదా పడింది. ఒక గొప్ప అనుభూతితో సారా సన్నికోర్టు బయటకు నడిచింది. ఇలాంటి ఘనతను సాధించిన మొదటి మహిళా బధిర అడ్వకేట్ కదా మరి.

**కేరళ అమ్మాయి ...** సారా సన్ని స్వస్థలం కొట్టాయం. ఆమె తండ్రి సన్ని కురువిల్లా చార్టర్డ్ అకౌంటెంట్. తల్లి బెట్టి గృహిణి. ఈ దంపతులకు పుట్టిన అబ్బాయి ప్రతీక్ బధిరుడు. ఆ తర్వాత ఎనిమిదేళ్లకు కవల ఆడపిల్లలు పుట్టారు. ఇద్దరూ మళ్లీ బధిరులే. వారిలో ఒకరు సారా మరొకరు మారియా, ముగ్గురు సంతానం బధిరులే అయినా తల్లిదండ్రులు ఆ లోటు వారికి తెలియనివ్వకుండా పెంచారు. కొడుకు అమెరికాలో బధిరుల స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా, మారియా చార్టర్డ్ అకౌంటెంట్‌గా స్థిరపడ్డారు. సారా మన దేశంలో మొదటి బధిర అడ్వకేట్ అయ్యింది.

**వాదనలు చేస్తూ....** సారా బాల్యం నుంచి అందరితో తెగ వాదించేది. అమెకు చెవుడు ఉండటం వల్ల మాటలు రాలేదు. కాని సైన్ లాంగ్వేజ్‌తో అందరితో తెగ వాదనలు చేసేది. పెద్దయ్య లాయర్ అవుతుందేమో అని సరదాగా తల్లిదండ్రులు అనుకునేవారు. అన్నట్టుగానే జరిగింది. సారా, మారియా ఇద్దరూ బెంగళూరులో చదువుకున్నారు. అక్కడే బి.కాం. చేసి ఒకరు లా వైపు మరొకరు చార్టెర్డ్ ఇంట్రప్రెటర్‌లకు అనుమతి ఇవ్వలేదు. దానికి కారణం-కోర్టు పరిభాష ఇంట్రప్రెటర్‌లకు తెలియదని కోర్టు భావించడమే. అయితే సారా తన వాదనలను కాగితం మీద రాసి జడ్జికి ఇచ్చేది. ఈ విధానాన్ని జడ్జి ఆశ్చర్యంగా చేసేవారు. మెచ్చుకునేవారు కూడా.

**సుప్రీం కల.....** ఏరోజైనా నేను సుప్రీం కోర్టులో వాదించాలని అనుకున్నాను’ అంటుంది సారా. ఆమె కల ఎట్టకేలకు నెరవేరింది. ప్రతిభావంతంగా వాదనలు చేయగలిగింది. దివ్యాంగులు దేనినీ వెలితిగా భావించకూడదు. సాధించాలి. నేను వారికి స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నాను. బధిరులు అడ్వకేట్‌లుగా రాణించగలరు. కాకపోతే వారి కోసం ఇంట్రప్రెటర్‌ల వ్యవస్థను ప్రభుత్వం తయారు చేయాలి. అంతేకాదు ఇంట్రప్రెటర్‌ల ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తే బాగుంటుంది అని కోరుతోంది సారా. ❑

## చెలి చిట్కా

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❑

# బీట్‌రూట్ పకోడా..



**కావలసినవి :** బీట్‌రూట్ 2 (మీడియం సైజ్, సన్నగా తురుముకోవాలి), అల్లం-వెల్లుల్లి పేస్ట్-1 టీస్పూన్, శనగపిండి-3 టేబుల్‌స్పూన్లు, బియ్యపిండి-1 టేవుల్ స్పూన్, మొక్కజొన్న పిండి- 1 టేబుల్ స్పూన్, కారం - 1 టీ స్పూన్, ఉల్లిపాయలు-2 (చిన్నగా కట్ చేసుకోవాలి), కొత్తిమీర తురుము- కొద్దిగా, ఉప్పు- తగినంత, నూనె- డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో బీట్‌రూట్ తురుము, అల్లం వెల్లుల్లి పేస్ట్, శనగపిండి, బియ్యపిండి, మొక్కజొన్న పిండి, కారం, ఉల్లిపాయ ముక్కలు వేసుకుని ఒకసారి గరిటెతో బాగా కలుపుకోవాలి. దాంట్లో తగినంత ఉప్పు, కొత్తిమీర తురుము వేసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టవ్ ఆన్ చేసుకుని నూనె బాగా కాగిన తర్వాత ఆ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని పకోడాలు వేసుకోవాలి. ❑

# పార్లర్లో హెయిర్ వాష్ జాగ్రత్త

ఈ తరహా సిండ్రోమ్ పార్లర్‌లో హెయిర్ వాష్ చేయించుకునేటప్పుడు మాత్రమే కాదు.. దంత పరీక్షలు చేయించుకునేటప్పుడు, టెన్నిస్ ఆడే క్రమంలో, కొన్ని రకాల యోగాసనాలు చేసేటప్పుడు, మధుమేహం- హైపర్‌టెన్షన్.. వంటి అనారోగ్యాలున్నప్పుడు, వంశపారంపర్యంగా.. ఇలాంటి సందర్భాల్లో కూడా ఈ సమస్య తలెత్తచ్చంటున్నారు నిపుణులు. అందుకే ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం అని చెబుతున్నారు.



అవేంటంటే.. ◆ మెడను ఎక్కువ సమయం వెనక్కి వంచే పనులు, హెయిర్ వాష్‌లు, మసాజ్‌లకు దూరంగా ఉండడం మంచిది. ◆ ఒకవేళ పార్లర్లో హెయిర్ వాష్, ఇతర సౌందర్య చికిత్సలు చేసేటప్పుడు మెడను ఎక్కువసేపు వంచాల్సి వస్తే.. దాన్ని సౌకర్యవంతమైన సపోర్ట్‌ని అందించడం, మధ్యమధ్యలో సాధారణ స్థితికి వచ్చి రిలాక్సవడం.. వంటివి చేయడం తప్పనిసరి. ◆ తలస్నానానికి మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. గోరువెచ్చగా ఉండే నీళ్లను ఉపయోగించాలి. ◆ పైనపేర్కొన్న అనారోగ్యాలున్న వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడడం మంచిది. ❑

# పిల్లలకు చక్కని ‘బొమ్మ’ బ్యాగులు









పిల్లలకు నచ్చిన బొమ్మలు, ఆటవస్తువులు ఉంటే చాలు చుట్టూ ఉన్న వారిని మర్చిపోతారు. వాటిని రోజూ కిందేసి, పైనేసి ఇష్టం వచ్చినట్లు ఆడుకుంటారు. ఆటలయ్యాక ఆ వస్తువులన్నింటినీ దచి పెట్టడానికి, అందమైన ఆకర్షణీయమైన, ప్రత్యేకమైన బొమ్మల బ్యాగులను చూస్తే చిన్నారులే వాళ్ల బొమ్మలన్నింటినీ వీటిలో వేసేస్తారు. మరి ఆ బ్యాగులను మీరూ చూసేయండి.







# మీ పిల్లల హోంవర్క్ మేం చేయిస్తాం..

పిల్లలు పాఠాలు నేర్చు కోవడంలో వెనుకబడతే ప్రత్యేక తరగతుల్లో చేర్పిస్తాం. ఒకవేళ అక్కడా అర్థం కావడం లేదంటే.. ట్యూషన్లు, పెట్టిస్తాం. మరి హోం వర్క్‌లూ, ప్రాజెక్టలూ, అసైన్‌మెంట్‌ల పరిస్థితో అని అడిగితే.. అమ్మో అది మాత్రం మాకు పెద్ద సమస్యే అనే తల్లిదండ్రులే ఎక్కువ. ఇక ఈ ఇబ్బంది మీకు అక్కర్లేదు, మేం అవన్నీ చేయిస్తా అంటున్నారు హోంవర్క్ ట్యూటర్లు. ఒక్కో సబ్జెక్టుకీ ఒక్కో ట్యూటర్ ఉండటం తెలి సిందే.. కానీ ఇలా హోంప్రాజెక్టు వర్కులూ చేయించే ట్యూటర్లు ఎవరో తెలుసుకుందాం.

వెకటి రోజుల్లో పిల్లల చదువులకు సంబంధించి ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా, తల్లిదండ్రుల పాత్ర తక్కువగా ఉండేది. కానీ ఇప్పటి పరిస్థితి వేరు. మార్కులకూ, ర్యాంకులకూ ప్రాధాన్యం పెరగడంతో, ఇప్పుడు అందరూ తమ పిల్లలకు కెజి నుంచే ఐఐటి చదువులకు పునాదులు వేయాలను కుంటూన్నరు. ఎంత కష్టమైనా సరే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. మరో వైపు బడికెళ్లిన పిల్లలు అక్కడ ఏం నేర్చుకుంటున్నారో తెలియదు కానీ.. ఇళ్లకు మాత్రం ప్రాజెక్టులంటూ..



వర్క్‌షీట్లటూ బోలెడు హోం వర్క్‌ను వెంట తెస్తున్నారు. ఇక, స్కూళ్లేమో రోజుకో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. దాంతో ఇపల్లల రైస్‌డే, రోజ్‌డే, మిల్క్‌డే, హ్యాండ్‌లూమ్ డే, గ్రాండ్‌పేరెంట్స్ డే.. అంటూ ప్రత్యేక దినోత్స వాలెన్నో జరిపే సైకుంటు న్నారు. టీచర్లేమో సంబరాలతో సరిపెట్టకుండా ఆయా అంశాల ప్రత్యేకతలూ తెలిపే వివిధ ప్రాజెక్టులను హోం వర్క్‌గా ఇచ్చేస్తున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ.. సాదాసీతా చదువులు చదివిన కొందరు పేరెంట్స్ ఈ అసైన్‌మెంట్లను ఏదోలా పూర్తి చేయించాలనుకున్నా, సామర్థ్యం చాలక తంటాలు పడితే, ఉద్యోగస్తులైన తల్లిదండ్రులేమో ఇవన్నీ చేయించే తీరిక మాకెక్కడిది అని వాపోతున్నారు. పాఠాలైతే ఏదోలా చెప్పి చదివించొచ్చు. కానీ, రోజూ ఇలా చిన్నారులతో హోంవర్క్ చేయించడం మాత్రం కష్టమే. అందులోనూ కాస్త పెద్ద క్లాసు పిల్లలతో చేయంచడం మరింత ఇబ్బంది. ఆ హోంవర్క్‌లూ, ప్రాజెక్టులూ సరిగా చేయకపోతేనేమో మార్కులతో పాటు అవార్డులూ, రివార్డులూ కోల్పోవాల్సి రావొచ్చు. అందుకే తల్లిదండ్రులకు ఈ విషయంలో అంత దిగులు. ఈ ఇబ్బందులను గుర్తించిన బ్యూటర్ సంస్థలు. హోంవర్క్ చేయించేందుకు కూడా ఇప్పుడు ట్యూటర్లను ఇంటికి పంపిస్తు న్నాయి. టీచరాన్, లెర్న్ పిక్, ఆర్బన్‌ప్రొ, సూపర్ ప్రొప్, హోం శిక్ష వంటి సంస్థలన్నీ ఈ తరహా సేవలు అందిస్తునత్నవే. వీటిల్లో కొన్ని హోంవర్క్ చేయంచడంతోపాటు, ప్రాజెక్టులనూ, వర్క్‌షీట్లనూ కూడా సృజనాత్మకంగా నేర్చుకోగలగడంతోపాటు తల్లిదండ్రులకు ఎంతో శ్రమ తప్పుతోంది. అందుకే ఈ ట్యూటర్లకు రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోంది. ❑

# నిత్యాగ్నిహోత్రం

హోమం, **యజ్ఞాలు** ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటంకోసం రాజులు ప్రజల యొక్క మేలుకోరి, రాజ్యం ఎప్పటికి పచ్చగా పాడి పంటలతో కళకళలాడుతూ ఉండాలని కరువుకాట కలు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞ యాగాదులు, హోమాలు నిర్వహించ డం చాలా తక్కువై పోయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినా ల్లోనే చేయడం చూస్తు న్నాము. హోమాలు, యజ్ఞ యాగాదులంటే పెద్ద ఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కిదు తొలగి పోయి ఆయురారోగ్యాలతో , కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంత మంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికీ, చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, అనా ర్థులకు భోజనం కడుపు నిండా పెట్టడం ఆచారం, అన్న దానం చేయడమనేది హోమాలు, యజ్ఞ యాగాదులు చేసినదానితో సగం పుణ్య కార్థం, అందుకే ‘అన్నం పరబ్రహ్మస్వరూ పం’ అంటాము. ప్రతీ మనిషి కూడా ఆకలితో ఎదురుచూడకుండా ఏ పూటకాపూట (రెండు పూటలు) అన్న తిటున్నట్లయితే (దొరికితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతో కొంత సాధించినట్లటే అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్న ప్రసాదానికి ఉంటుంది. హోమాలు, యజ్ఞ యాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూ పోయినట్లయితే ప్రతి ఇళ్లూ ఒక నిత్యాగ్నిహోత్రమే అవుతుంది. ఎందు కంటే ప్రతీ నిత్యం ప్రతి ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు. అననదాని చేయడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్త, పిల్లకు, కుటుంబసభ్యులకు, బంధువులకు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిధులకు, అనార్థులకు, సాధువులకు భజనం వండి పెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞ యాగాదులు, హోమాలు చేసినటువంటి పుణ్యం, వేద మంత్రోచ్చారణ చేసినంత ఫలితం వస్తుంది. వంట చేసేడప్పుడు శూచి, శుభ్రతలు పాటించాల్సి ఉంటుంది. మైల అంటకూడదు. ఇంకా కొన్ని కొన్ని కుటుంబాల్లో మడి కట్టుకుని మరీ మంటలు చేస్తుంటారు. మనిషి తినే ప్రతీది దైవ ప్రసాదమే అలాగే భావించాలి కూడా అలాంట పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్ఠు సమయాల్లో చేయరాదు. చేసినప్ప టికి సాధువుల లాంటివారికి పెట్టకూడదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. అయితే ఇప్పుడూ పరిస్థితుల్లో నూటికి అరవై నుండి డబ్బై శాతం మందికి వంట చేయడం తప్పడంలేదు. ఇప్పటికీ ఉమ్మడి కుటుంబాల్లో పెద్దవారు బహిష్ఠు వచ్చిన స్త్రీలను వంట చేయనివ్వరు. అలా చేయడం కాస్త యిబ్బందిగానే ఉంటుంది. కానీ ఆచారాలు, వ్యవహారాల పేరుతో అలాటును మార్చుకోలేని పరిస్థితి. అగ్ని అనేది పంచభూతాల్లో ఒకటి. అతి పవిత్రమయినదికూడా కాబట్టి అంతాటి మహత్తుగల అగ్నిని అపవిత్రం చేయడం ధర్మంకాదు. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదా యాలను కొన్ని కట్టుబాట్లు బ్రతికించగలవు. భారత దేశంలో హిందూ మతానకి సంబంధించి స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఇలాంటి విషయాల్లో స్త్రీని కించపరచడం లేదా తక్కువ చేయటం కాదుగానీ, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమేనని చెప్పుకోవడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. కాబట్టి ప్రతీ ఇళ్ల, ఇంట్లోని పొయ్యి ఒక నిత్యాగ్నిహోత్రమే అదే విధంగా వంట చేసే ప్రతీ స్త్రీ ఒక వేదమంత్రాలు చదివే ఒక వేదాలు నేరితత్పన మహిళగానే చెప్పుకోవచ్చు. అంతటి గొప్పతనం స్త్రీదే. ❑



ఆధ్యాత్మికం

# ఇది చర్మానికి రక్షణ కవచం..



చర్మంపై మచ్చలు ఉంటే .. టీ ట్రీ ఆయిల్ ట్రై చేస్తే సరి అంటున్నారు నిపుణులు. ఎందుకో తెలుసుకుందాం.. **టీ ట్రీ ఆయిల్** అనే పదాన్ని మనం టీవి యాడ్స్‌లో ఎక్కువగా వింటూ ఉంటాం. ఈ పేరు కాస్త భిన్నగా ఉంటుంది. నిజానికి దీనికీ.. టీ (తేయాకు)కీ సంబంధం లేదు. ఈ ఆయిల్‌ని మెలాల్యుకా అని కూడా అంటారు. ఎందుకంటే.. ఈ తైలాన్ని ఆస్ట్రేలియాలోని మెలాల్యుకా అల్టెర్నోఫోలియా మొక్క నుంచి తీస్తారు. ఈ తైలాన్ని షాంపూలు, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, షేవింగ్ లోషన్లు, వెట్ వైప్స్, సోప్స్, క్రీమ్స్, యాంటీ ఫంగల్ లోషన్లలో వాడతారు. అందుకే ఈ ఆయిల్‌కి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. టీ ట్రీ ఆయిల్ చలవ చేస్తుంది. ఇంట్లో వేడిని తగ్గిస్తుంది. గాయాల్ని మాన్పుతుంది. యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలు పోగొడుతుంది. ఔచంద్రుకు చెక్ పెడుతుంది. గోళ్లకు వచ్చే రకరకాల అనారోగ్యాలు పోగొడుతుంది. ఈ టీ ట్రీ ఆయిల్ అనేది అన్ని రకాల చర్మాలకూ పనిచేస్తుందని నిపుణులు తెలిపారు. కాకపోతే.. వాడే ముందు ఓ సారి కొద్దిగా చర్మంపై రాసుకొని టెస్ట్ చేసుకుంటే మంచిదే అంటు న్నారు. టీ ట్రీ ఆయిల్ మంచిది కదా అని మరీ ఎక్కువగా స్కిన్‌పై రాసుకుంటే.. లేనిపోని దురదలు తెస్తుంది. అందుకే దీన్ని వాడేటప్పుడు.. డాక్టర్లు సూచనల్ని పాటంచాలి. దీనికి ఉన్న అమోఘమైన గుణాల కారణంగా.. డాకటర్ల సలహాలు తీసుకొని మరీదీన్ని వాడేవాళ్లప్రపంచమంతా ఉన్నారు. ❑



# నీకునచ్చిన కారు ఎంచుకో 'బంగారు' తల్లీ

## ఆర్చర్ శీతల్‌దేవికి ఆనంద్ మహీంద్ర ఆఫర్

**ముంబయి:** ప్రతిభను గుర్తించడంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర ముందుంటారు. గతంలో ఆయన పలుసార్లు క్రీడాకారులు, సామాన్యుల్లో ప్రతిభను గుర్తించి బహుమానాలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ముగిసిన పారా ఆసియాక్రీడల్లో తనదైన ప్రతిభతో సత్తాచాటిన ఆర్చర్ శీతల్‌దేవికి సైతం ప్రత్యేక కారును బహూకరిస్తానని మాటిచ్చారు. తమకంపెనీ అందిస్తున్న కార్లలో దేన్నైనా ఎంచుకోమని చెప్పారు.దాన్ని ఆమె ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది అందజేస్తామని హామీ ఇచ్చారు. కాగా శీతల్‌దేవి పారా ఆసియా క్రీడల ఆర్చరీలో పలువిభాగాల్లో భారత్‌కు మూడు పతకాలు (2స్వర్ణం, 1రజతం ) సాధించి పెట్టింది. ఆమె స్ఫూర్తి, ప్రతిభకు మంత్రముగ్ధుడైన ఆనంద్ మహీంద్ర ప్రశంసలు కురిపిస్తూ ..శీతల్ జీవిత కథను చెప్పే ఒక ప్రత్యేక వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆమె ప్రతిభక్కరికే ఓ టీచర్ అని వ్యాఖ్యానించారు. ఇకపై తాను చిన్నచిన్న సమస్యలపై ఫిర్యాదు చేయబోనని.. పరోక్షంగా ఆమెకు ఉన్న అవరోధాల ముందు మనసమస్యలు చాలా చిన్నవని చెప్పకనే చెప్పారు. వాటన్నింటినీ సునాయసంగా అధిగమించి పతకాలు నెగ్గిన తీరుకి ఆయన మంత్ర ముగ్ధులయ్యారు.

ఆట

## ఇంగ్లండ్‌పై ఇండియా

# సూపర్ విక్టరీ



## సెమీస్ బెర్తు ఖాయం!

**లక్నో:** నిన్నటిదాకా ఒక లెక్క, ఇవాళ మరో లెక్క. ప్రపంచకప్ టోర్నీలో టీమిండియా వరుసగా ఐదు విజయాలు సాధించినా ఎక్కడో ఏదో అనుమానం. గెలిచిన ఐదు మ్యాచ్‌లలోనూ ఛేజింగ్‌లే. మరి ఫస్ట్ బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఏంటి పరిస్థితి అని. కానీ ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ల ప్రదర్శనతో అనుమానాలన్నీ పటాపంచలు అయ్యాయి. లక్నో వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సత్తా చాటింది. వంద పరుగుల తేడాతో గెలుపొంది టోర్నీలో వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేసుకుంది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 129 పరుగులకు ఆలౌట్ అయింది. మరోవైపు ఈ విజయంతో టీమిండియా సెమీస్ బెర్తు దాదాపుగా ఖాయంకాగా టోర్నీలో ఐదో ఓటమిని చవిచూసిన ఇంగ్లండ్ సెమీస్ అవకాశాలు దాదాపుగా మూసుకుపోయాయి. ఈ మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో టోర్నమెంట్‌లో తొలిసారి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి229 పరుగులు చేయగలిగింది. బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్ మీద టీమిండియా బ్యాటర్లు తడబడ్డారు. రోహిత్ శర్మ (87), సూర్యకుమార్ యాదవ్ (49) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. శుభ్‌మన్‌గిల్ 9 పరుగులు చేయగా, కోహ్లీ డకౌట్ అయ్యాడు. అయ్యర్ నాలుగు పరుగులకే వెనుదిరిగాడు. ఈ సమయంలో రాహుల్‌తో కలిసి రోహిత్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సెంచరికి కాస్త దూరంలో రోహిత్ శర్మ (87) అవుటైనప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ (49), బుమ్రా (16) పోరాడటంతో టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 229 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో డేవిడ్ విల్లీ 3 వికెట్లు, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

230 పరుగుల స్వల్ప లక్ష్యం, ఎదురుగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ పైగా ఎనిమిదో నంబర్ వరకు బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉన్న జట్టు. దీంతో 2023 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియాకు తొలిదెబ్బ తప్పదా అని ఇండియన్ ఫ్యాన్స్ భయపడిన సమయం అది. భారత అభిమానులు భయపడినట్లుగానే ఇంగ్లండ్‌కు అదిరే ఆరంభం లభించింది. ఇద్దరు ఓపెనర్లు జోరు ప్రదర్శించడంతో 5 ఓవర్లలోపే ఇంగ్లండ్ స్కోరు బోర్డులో 30 పరుగులు వచ్చి చేరాయి. కానీ ఆ తర్వాతే అసలు మజా ప్రారంభమైంది. ఓ చక్కటి డెలివరితో మలన్‌ను (16) బౌల్డ్ చేసిన పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా ఆ తర్వాతి బంతికే జో రూట్‌ను (0) ఎల్బీడబ్ల్యు చేసి ఇంగ్లండ్‌కు డబుల్ షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత భారతల బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్‌కు పరుగులు చేయడం కష్టంగా మారింది. ఇక సీన్లోకి షమీ ఎంటరయ్యాక ఇంగ్లండ్ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఎనిమిదో ఓవర్లో ఓ చక్కటి డెలివరీతో డేంజరస్ బెన్ స్టోక్స్‌ను (0) క్లీన్ బౌల్డ్ చేసిన షమీ ఆ తర్వాతి ఓవర్లో బెయిర్‌స్టోను (14) కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో 39 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. అయితే ఆ తర్వాత ఏడు ఓవర్లపాటు ఇంగ్లండ్ బ్యాటర్లు వికెట్ల పతనాన్ని అడ్డుకోగలిగారు. కానీ ఇన్నింగ్స్ 16 ఓవర్లో కుల్‌దీప్ యాదవ్ వేసిన ఓ సూపర్ డెలివరీకి కెప్టెన్ జోస్ బట్లర్ (10) క్లీన్ బౌల్డ్ కావడంతో 52 పరుగులకే ఇంగ్లండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత లివింగ్ స్టోన్ (27), మెయిన్ అలీ (15) పోరాడినా భారత బౌలర్లు పట్టువిడువలేదు. 23వ ఓవర్లో మరోసారి బౌలింగ్‌కు వచ్చిన షమీ మెయిన్ అలీని అవుట్ చేయడంతో ఇంగ్లండ్ ఓటమి దాదాపుగా ఖాయమైపోయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ బ్యాటర్లు పోరాడినప్పటికీ అది ఓటమి అంతరాన్ని తగ్గించేందుకు ఉపయోగపడింది. 34.5 ఓవర్లలో ఇంగ్లండ్ 129 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో మహ్మద్ షమీ సూపర్ స్పెల్‌తో ఇంగ్లండ్ వెన్ను విరిచాడు. షమీ 22 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా 3, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# ఆ ముగ్గురు బ్యాట్స్‌మెన్ నాకిష్టం

## పరిస్థితులకు అనుగుణంగా రాణిస్తారు: బాబర్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌కు ప్రస్తుత తరం క్రికెటర్లలో ముగ్గురు బ్యాట్స్‌మెన్స్ అంటే ఇష్టమట. వారిలో ఇద్దరు భారతస్టార్లే కావడం గమనార్హం. మరొకరు కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అని బాబర్ అజామ్ వెల్లడించాడు. వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై పోరాడి ఓడినపాక్‌సెమీస్ అవకాశాలను దాదాపు చేజార్చుకుంది. దీంతోబాబర్ అజామ్‌పై విమర్శలు తీవ్రంగా వచ్చాయి. తాజాగా బాబర్ మాట్లాడిన వీడియోను స్టార్‌స్పోర్ట్స్ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు చేసింది. విరాట్,రోహిత్, కేన్ బ్యాటింగ్‌ను ఇష్టపడటానికి కారణం ఉందని బాబర్ తెలిపాడు. "ప్రస్తుతం ప్రంచక క్రికెటర్లలో ముగ్గురు బ్యాటర్లు నాఫేవరేట్. విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మ, కేన్ విలియమ్సన్ , ఎందుకంటే వారి ఆటతీరు ఆస్థాయిలో ఉంటుంది. వీరు టాప్‌ప్లేయర్లు. పరిస్థితులను అంచనా వేసి ఆడటంతో వీరి తర్వాతే ఎవరైనా అనేది నాఅభిప్రాయం. వారి ఆటను ఆరాధిస్తా. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ పరుగులు ఎలా చేయడమనేది వారి ఆటను చూస్తే చాలు. కష్టాల్లో నుంచి జట్టును బయటపడేయగలన్న ధైర్యం వస్తుంది. నేను కూడా ఇలాంటి విషయాలను వారి నుంచి నేర్చుకుంటా "అని బాబర్ వ్యాఖ్యానించారు.

# నేను వందశాతం కివీస్ ఆటగాడినే..



## కానీ భారతీయ వారసత్వం పట్ల గర్వపడుతున్నా

### న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర

**న్యూఢిల్లీ :** భారత మూలాలు కలిగిన న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. తాజాగా వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాపై సెంచరీ సాధించాడు. ఈమ్యాచ్‌లో అసీస్‌చేతిలో కివీస్‌త్రుటిలో ఓడినా ..రచిన్ ఆటతీరు మాత్రం ఆకట్టుకుంది. సచిన్, రాహుల్ ద్రవిడ్ ఆటతీరు లక్షణాలను అందిపుచ్చుకుని మరీ చెలరేగుతున్నాడు. ఈవరల్డ్‌కప్‌లో రెండు సెంచరీలు చేసి జోరుమీదున్నాడు. అసీస్‌తో మ్యాచ్ అనంతరం ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో రచిన్ మాట్లాడాడు. భారత మూలాలు కలిగి కివీస్ తరపున భారీ టోర్నిలో ఆడేటప్పుడు తీవ్ర ఒత్తిడికి గురి కావడం సహజమేనని వ్యాఖ్యానించారు. అయితే,కీలక ఇన్నింగ్స్‌లు ఆడటం మరింత గర్వకారణంగానూ ఉందన్నారు. "భారత్‌లో ఆడేటప్పుడు ఒత్తిడి గురించి ఇప్పటికే చాలాసార్లు నన్ను అడిగారు. నేనుకూడా సమాధానం ఇచ్చా. మరోసారి చెబుతున్నా నేను వందశాతం కివీస్ ఆటగాడినే..అయితే నాభారతీయ వారసత్వం పట్ల గర్వంగానూ ఉంది. నాతల్లిదండ్రులు పుట్టిపెరిగిన దేశం. కుటుంబసభ్యులు సైతం ఉన్న భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచకప్‌లో ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం మరింత ఆనందంగా ఉంది. ఇక ఆటతీరు విషయానికివస్తే ..భారత్‌లో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. గతంలో నేను ఇక్కడ పర్యటించినప్పుడు గొప్ప ప్రదర్శన చేయలేదు. ఎంతో మెరుగుపడేందుకు తీవ్రంగా ప్రయత్నించా. ఇప్పుడది ఈటోర్నిలో సాయపడుతుంది. ధర్మశాలలో అభిమానుల మద్దతు అద్భుతంగా ఉంది. భారత్‌లో ఎక్కడ ఆడినా ఫ్యాన్స్ ఉత్సాహపరుస్తున్న తీరు బాగుంది. మైదానంలో అభిమానుల అరుపులు, సందడి ఎప్పుడూ బాగుంటాయి. క్రికెట్ ఆడేవారికి స్టేడియంలో మనపేరును ఫ్యాన్స్ హోరెత్తిస్తుంటే కలిగే అనుభూతి ఆస్వాధించడం ఒక అద్భుతం "అని రచిన్ రవిచంద్ర వెల్లడించారు.

# ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు..

**ముంబై, అక్టోబరు 29:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధభయాలు ఉన్నా, ఇతర మిడిల్ ఈస్ట్ దేశాల జోక్యం చేసుకోనంత వరకు



మార్కెట్లపై పెద్దగా ప్రభావం ఉండదు. యుద్ధానికి సంబంధించి వేరే దేశాలు నిర్ణయాలు తీసుకున్నా, వాటి విధానాలు మార్చుకున్నా మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇప్పటికే చమురు ధరలు పెరిగాయి. రూపాయితో పోలిస్తే డాలర్ ఇంకా బలపడుతుంది. దాంతో ఆర్‌బిఐ విదేశీ రిజర్వ్‌లను విక్రయించి రూపాయి ఇంకా పడిపోకుండా చేసే వీలుంది. కానీ పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరింత ప్రమాదం పొంచి ఉంటుంది. యుఎస్ ట్రెజరీలు అనిశ్చితిలో ఉన్నాయి. భవిష్యత్తులో మార్కెట్ సంక్షోభానికి సంబంధించి పెట్టుబడిదారులు ఎలా స్పందిస్తారనే అంశాన్ని గమనించాలి.


ఇటీవల ఫెడ్‌చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యల ద్వారా అమెరికాలో రానున్న రోజుల్లో వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందని స్పష్టం అవుతుంది. అమెరికా వడ్డీరేట్లు పెంచడంతో ఇన్వెస్టర్లు తమ సొమ్మును భద్రంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నారు. దాంతో దేశీయ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోయే అవకాశం ఉంది. అయితే కేంద్రం అదిస్తున్న ప్రయోజనాల మూలంగా దేశీయ స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కావడంతో తాత్కాలికంగా కొంత ఒడుదుడుకులు నెలకున్నా దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుంది. గత వారం మార్కెట్లు పతనం తర్వాత ఓవర్‌సోల్డ్ జోన్ లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న జోన్‌లో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంది. కానీ అంతర్జాతీయ అనిశ్చితులను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అది నిత్యం మారుతూ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం గ్లోబల్‌గా ఆర్థిక వ్యవస్థను మరింత తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దాంతో మార్కెట్లు ఒడుదుడుకులకు లోనవుతుంటాయి. పెట్టుబడిదారులు తమ నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఫండమెంటల్స్‌పై దృష్టిపెట్టాలి. మార్కెట్ కదలికలను అంచనా వేయడానికి బదులుగా ప్రాథమికంగా బలమైన కంపెనీలను విశ్లేషించాలి. మంచి ఫండమెంటల్ కంపెనీలను ప్రతి మార్కెట్ డిప్‌లో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుంది.

## ఐపిఒలతో రూ.15వేల కోట్లు సమీకరించే సంస్థలివే..

**ముంబై, అక్టోబరు 29:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నవంబరులో దాదాపు 12 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు రానున్నాయి. వీటి ద్వారా వచ్చే నెల రోజుల్లో దాదాపు రూ.15వేల కోట్ల సమీకరణకు సిద్ధమవుతున్నాయి. ఈ డజన్ కంపెనీల్లో ఇప్పటికే బ్లూ జెట్ హెల్త్ కేర్ ఐపిఒ ప్రారంభం అయింది. సెల్లో వరల్డ్ ఇష్యూతేదీలను ప్రకటించింది. టాటా టెక్నాలజీస్, మామాఎర్త్, ఎఎస్‌కె ఆటోమెటివ్, ప్రోటీన్ ఈగవ్ టెక్, ఫెడ్‌బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇఎస్‌ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్, క్రెడో (బ్రాండ్స్) మార్కెటింగ్ పబ్లిక్ ఆఫర్లు నవంబరులో రానున్నాయి. వీటితో మొత్తం దాదాపు రూ.15వేల కోట్లు సమీకరించే వీలుంది. రూ.19వేల కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తోన్న సెల్లో వరల్డ్ ఐపిఒ అక్టోబరు 30న ప్రారంభమైన నవంబర్ 1 వరకు కొనసాగ నుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.617-648 గా నిర్ణయించింది. మరో వైపు ఇప్పటికే ప్రారంభమైన బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ అక్టోబరు 27 వరకు కొనసాగుతోంది. ఈ కంపెనీ రూ.840 కోట్లు సమీకరించనుంది. చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్న టాటా టెక్నాలజీస్ ఐపిఒ నవంబర్ రెండు లేదా మూడో వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 20యేళ్ల లో టాటా గ్రూప్ నుంచి వస్తున్న తొలి ఐపిఒ ఇది. దీని ఒక్కో షేరు ధరల శ్రేణి రూ.400 నుంచి రూ.500 మధ్య ఉండొచ్చని మార్కెట్ నిపుణుల అంచనా. చివరగా 2004లో టాటా సంస్థల నుంచి టిసిఎస్ ఐపిఒగా వచ్చింది. హోనాస కన్స్యూమర్ (మామాఎర్త్ మాతృసంస్థ) పబ్లిక్ ఇష్యూకు త్వరలో రాబోతోంది. ఈ యేడాది ఇప్పటి వరకు ఐపిఒకు వచ్చిన 36 కంపెనీలు దాదాపు రూ.28,330 కోట్లు సమీకరించాయి. ఫెడరల్ బ్యాంకు ఆధ్వర్యంలోని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపిఒకు రానుంది. రూ.1,200 కోట్ల సమీకరణ లక్ష్యంతో ప్రోటీన్ ఇగవ్ టెక్, 000 కోట్ల రూపాయల సమీకరణ కోసం ఎఎస్‌కె ఆటో మోటావ్ కూడా నవంబర్‌లోనే ఐపిఒకి రానున్నాయి. వచ్చే నెలలోనే 1400 కోట్ల రూపాయల సమీకరణ లక్ష్యంతో ఆ సంస్థ పబ్లిక్ ఇష్యూకి సిద్ధమవుతుంది. రూ.750 కోట్ల విలువ చేసే తాజా షేర్లతో పాటు మరో 70.3 మిలియన్ల షేర్లు ఒఎఫ్‌ఎస్ కొంత జారీ చేయనున్నారు. గతేడాది మొత్తం 40 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. ఫలితంగా రూ.59 వేల కోట్ల నిధులు కూడ గట్టాయి.

## ఈక్విటీలో పెట్టుబడులు సురక్షితమే!

**ముంబై, అక్టోబరు 29:** ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం కారణంగా పెట్టుబడిదారులు అయోమయంలో పడిపోయారు. బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ ఆరు వరుస సెషన్‌ల పతనం తర్వాత 3వేల పాయింట్లకుపైగా క్రాష్ అయింది. పెట్టుబడిదారులు ముఖ్యంగా 2020లో కొవిడ్–పతనం నుంచి మార్కెట్లు కోలుకున్న తర్వాత పెట్టుబడులు పెట్టడం ప్రారంభించిన వారు భయాందోళనలకు గురవుతున్నారు. మార్చి 2023, సెప్టెంబరు 2023 మధ్య ఈక్విటీ మార్కెట్ వేగవంతమైన వృద్ధిని సాధించింది. ప్రధానంగా స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్‌లలో ర్యాలీ కనిపించింది. ద్రవ్యోల్బణం, ఇటీవలి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తల పరిస్థితుల కారణంగా మార్కెట్లో ఒడుదుడుకులు కొనసాగుతున్నాయి. 'ఈ ప్రపంచ స్థూల ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ, ఆదాయాల వృద్ధి స్థితిస్థాపకతను ప్రదర్శిస్తుందని భావిస్తున్నారు. గృహ నిర్మాణ రంగంలో పెరిగిన పెట్టుబడులు, బలమైన కార్పొరేట్, బ్యాంకు బ్యాలెన్స్ షీట్లు, సేవ మరియు తయారీ ఎగుమతులకు కొత్త అవకాశాలు, గ్రామీణఆర్థిక వ్యవస్థ



లో సంభావ్య మెరుగుదల ఉంది' అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. బహుశా ఈ క్లిష్ట వాతావరణం మరో రెండు–మూడు నెలల పాటు కొనసాగవచ్చు. ధర సవరణ చాలాకాలం పాటు ఉంటుందని నేను అనుకోను. అందువల్ల ఈ కాలంలో మీ పెట్టుబడులను అస్థిరపరచండి' అని నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్‌లోని సిఐఒ– ఈక్విటీ, శైలేష్ రాజ్ భాన్ అన్నారు. మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో నిర్ణీత మొత్తాన్ని క్రమ వ్యవధిలో పెట్టుబడి పెట్టగల సిప్‌లు, గత మూడు సంవత్సరాలలో భారతీయ మార్కెట్ల స్థితిస్థాపకతకు కీలకమైన కారణాలలో ఒకటిగా మారాయన్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం, సిప్‌ల ద్వారా పెట్టుబడి సెప్టెంబరు 2023లో మొదటిసారిగా రూ.16వేల కోట్ల మార్కును దాటింది. ప్రస్తుతం మార్కెట్లు సవాళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో ఈక్విటీలో పెట్టుబడులు తగ్గే అవకాశం ఉంది.

## దీపావళికి గంట ముహురత్ ట్రేడింగ్..

**ముంబై, అక్టోబరు 29:** ప్రతి యేడాది మాదిరిగానే దీపావళికి కేవలం గంట పాటు నిర్వహించేందుకు దేశీయ స్టాక్ మార్కెట్లు సిద్ధమవుతున్నాయి. దీనిని ప్రత్యేకంగా ముహురత్ ట్రేడింగ్ అని పిలుస్తారు. ఈ ముహురత్ ట్రేడింగ్ సమయంలో ట్రేడింగ్ పెట్టుబడిదారులకు శ్రేయస్సును తెస్తుందని అనేకమంది నమ్ముతారు. ఈ సీజన్‌లో వ్యాపారం చేయడం వల్ల యేడాది పొడవునా లాభాలు వస్తాయని అనేక మందిట్రేడర్లు నమ్ముతారు. ఈ క్రమంలో నవంబరు 12న దీపావళి సందర్భంగా బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇ స్టాక్‌మార్కెట్‌లో ప్రత్యేకంగా ఒక గంట 'ముహురత్ ట్రేడింగ్' సెషన్‌ను నిర్వహిస్తాయి. కేవలం గంట పాటు నిర్వహించే ముహురత్ ట్రేడింగ్ సెషన్ సాయంత్రం 6 గంటల నుంచి 7.15 గంటల వరకు మాత్రమే జరుగుతుందని స్టాక్ ఎక్ఛేంజీలు అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో 15 నిమిషాల ప్రీ–ట్రేడింగ్ సెషన్ కూడా ఉంటుంది. హిందూ కేలండర్ సంవత్సరం దీపావళి నుంచి ప్రారంభమవుతుంది. దీనిని సంవత్ అని పిలుస్తారు. ఏదైనా కొత్తగా ప్రారంభించేందుకు దీపావళి సరైన సమయమని మార్కెట్‌విశ్లేషకులు చెబుతుంటారు. దీపావళి బలిప్రతిపాదసందర్భంగా నవంబరు 14న స్టాక్‌మార్కెట్లు మూసివేయబడతాయి. గతేడాది ముహూర్తపు ట్రేడింగ్‌లో మార్కెట్ 26 అక్టోబరు 2022న నిర్వహించబడింది. ఈ ప్రత్యేక ట్రేడింగ్‌లో పెరుగుదలతో ముగిసాయి.

# వాణిజ్యం

## ఖరీఫ్‌లో తగ్గిన బియ్యం ఉత్పత్తి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో దేశంలో బియ్యం ఉత్పత్తి గత యేడాది కంటే 3.79 శాతం తగ్గి 106.31 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఇది గత యేడాది ఇదే సీజన్‌లో 110.5 మిలియన్ టన్నులుగా ఉంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా ముందస్తు అంచనాల ప్రకారం, ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న ఉత్పత్తి 22.48 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గతేడాది 23.6 మిలియన్ టన్నులుగా నమోదైంది. పప్పు ధాన్యాలు, తుర్రు ఉత్పత్తి 3.42 మిలియన్ టన్నులకు పెరుగుతుందని, నూనె గింజల ఉత్పత్తి 26.15 మిలియన్ టన్నుల నుంచి 21.53 మిలియన్ టన్నులకు తగ్గుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. వాణిజ్య పంటల విషయానికి వస్తే చెరకు ఉత్పత్తి గత యేడాదితో పోలిస్తే తగ్గనుంది. ఇది 490.53 మిలియన్ టన్నుల నుంచి 434.7 మిలియన్ టన్నులకు తగ్గుతుందని అంచనా. అలాగే పత్తి ఉత్పత్తి 33.6 మిలియన్ బేళ్ల నుంచి 31.65 మిలియన్ బేళ్లకు, జనపనార 9.39 మిలియన్ బేళ్ల నుంచి 9.19 మిలియన్ బేళ్లకు తగ్గుతుందని అంచనా వేశారు. గత యేడాది ఖరీఫ్ సీజన్‌లో ఆహార్ ధాన్యాల మొత్తం ఉత్పత్తి 155.7 మిలియన్ టన్నులు కాగా, ఈ సారి అది 148.56 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.

## బిఒబి 'లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్'

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా బిఒబి లైట్ సేవింగ్స్ అకౌంట్ పేరిట లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌ను తీసుకొచ్చింది. బిఒబి పండుగ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ అకౌంట్‌ను ప్రకటించింది. మినిమమ్ బ్యాలెన్స్ అవసరం లేకుండానే ఈ ఖాతాతో బ్యాంకింగ్ సేవలను ఆనందించొచ్చని బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ అకౌంట్‌తో పాటు కస్టమర్లు లైఫ్‌టైమ్ ఉచిత రూపే ప్లాటినమ్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు. దీనికి త్రైమాసికంలో సగటు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాలి. అలాగే అర్హత ఆధారంగా లైఫ్‌టైమ్ ఫ్రీ క్రెడిట్ కార్డును కూడా జారీచేస్తారు. ఇప్పటికే వివిధ కన్స్యూమర్ బ్రాండ్లతో ఒప్పందం చేసుకున్న బ్యాంకు ఆఫ్ బరోడా ఈ యేడాది డిసెంబరు 31 వరకు వివిధ బ్రాండ్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్, క్రోమా, మేక్ మై ట్రిప్, అమెజాన్, బుక్ మై షో, మింత్రా, స్విగ్గీ, జొమాటోలో కొనుగోళ్లపై స్పెషల్ ఆఫర్లు లభిస్తాయని బ్యాంకు ఆఫ్ బరోడా ఓ ప్రకటనలో తెలిపింది. ఇది లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ అకౌంట్ 10 యేళ్లు పైబడిన వారు మొదలుకొని భారతీయ పౌరులెవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. ఫ్రీ రూపే ప్లాటినమ్ డెబిట్‌కార్డు అందిస్తారు.



## డీఫాల్ట్ సెర్చింజన్‌కు 28 బిలియన్ డాలర్లు ఖర్చు

**ముంబై, అక్టోబరు 29:** సెర్చింజన్ మార్కెట్లో గూగుల్ ఆధిపత్యంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇదే విషయంపై యుఎస్ ప్రభుత్వం, గూగుల్ మధ్య యాంటీట్రస్ట్ కేసు కొనసాగుతోంది. తాజాగా జరిగిన ఈ కేసు విచారణలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఈ సందర్భంగా మొబైల్స్, వెబ్‌బ్రౌజర్లలో గూగుల్‌ను డీఫాల్ట్ సెర్చింజన్‌గా ఉంచేందుకు 2021లో ఆ సంస్థ పలు కంపెనీలకు 26.30 బిలియన్ డాలర్లు చెల్లించినట్లు తెలుస్తోంది. ఒక నివేదిక ప్రకారం, డీఫాల్ట్ సెర్చింజన్ స్టేటస్ కోసం గూగుల్ చెల్లింపులు 2014 నుంచి మూడింతలు పెరిగాయని గూగుల్ సెర్చ్ అండ్ అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా ప్రభాకర్ రాఘవన్ ఇదే విషయాన్ని తెలిపారు. సెర్చ్ యాడ్స్ ద్వారా గూగుల్‌కి 2021లో 146.4 బిలియన్ డాలర్లు రెవెన్యూ వచ్చిందని, అందులో ఎక్కువ మొత్తం డీఫాల్ట్ సెట్టింగ్ కోసమే ఖర్చువుతున్నట్లు చెప్పాలంటూ నివేదించింది. అయితే ఈ విచారణ సందర్భంగా ఆదాయ వాటా, ఒప్పందాలు, చట్టబద్ధమైనవిగా గూగుల్ తెలిపింది. సెర్చింగ్, అడ్వటైజింగ్ విభాగంలో పెరిగిపోతున్న పోటీని తట్టుకునేలా పెట్టుబడి పెట్టినట్లు వాదించింది. ప్రజలు డిఫాల్ట్ సెర్చింజన్ పట్ల అసంతృప్తిగా ఉంటే, వారు మరొక సెర్చ్ ప్రొవైడర్ మార్చుకోవచ్చు అని విజ్ఞప్తిచేసింది. అదే సమయంలో ఇలా చెల్లింపులకు సంబంధించిన వివరాలు బహిర్గతం చేయడం వల్ల భవిష్యత్తులో తాము కుదుర్చుకునే కాంట్రాక్టులపై ప్రభావం చూపుతుందని గూగుల్ అభ్యంతరం వ్యక్తం చేయగా, కోర్టు మాత్రం ఆ వివరాలు వెల్లడించాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆ కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.